APTEL 2009/31957
NEELAGIRI VARTHA TELUGU DAILY
# నీలగిరి వార్త
మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక
neelagirivartha@gmail.com

## నగరంలో బస్ ఛార్జీల పెంపు దారుణం

9న ఛలో బస్ భవన్‌కు బిఆర్ఎస్ పిలుపు

2లో..

## 60కోట్ల మోసం కేసులో విచారణ



### ముంబై పోలీస్ విచారణకు శిల్పాశెట్టి

ముంబై: ఓ వ్యాపారవేత్తను రూ.60 కోట్ల మేర మోసం చేసిన కేసులో నటి శిల్పాశెట్టి దంపతులు ఆరోపణలు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. ఈ కేసులో తాజాగా శిల్పాశెట్టిని ముంబయి పోలీసులు విచారించారు. 4 గంటల పాటు విచారించిన పోలీసులు ఆమె బ్యాంక్ స్టేట్‌మెంట్ వివరాలు, ఇతర ఖర్చుల గురించి ఆరాతీసినట్లు తెలుస్తోంది. కొన్ని కీలకమైన పత్రాలు స్వాధీనం చేసుకున్నట్లు కథనాలు వస్తున్నాయి.ఈ కేసు విషయంలో శిల్పాశెట్టి భర్త రాజ్‌కుంద్రాను కూడా ఇటీవల పోలీసులు విచారించారు. కొన్ని కంపెనీల్లో రూ.60కోట్లు పెట్టుబడులుగా పెట్టినట్లు ఆ సమయంలో ఆయన వెల్లడించారు. దీంతో ఈ నిధుల్ని నిజంగానే సంబంధిత కంపెనీలకు మళ్లించారా లేదా ఇతర వ్యక్తిగత ఖర్చులకు ఉపయోగించారా అనే దానిపైనా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇందులోభాగంగా శిల్పాను విచారించినట్లు తెలుస్తోంది.

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్: | బుధవారం,8 అక్టోబర్ 2025 | సంపుటి : 17 | సంచిక : 39 | పేజీలు 12 | వెల : 5/-



## తెలంగాణ నేతలతో సీఎం చంద్రబాబు సమావేశం

### జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై చర్చ

అమరావతి: ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో తెలంగాణ తెలుగుదేశం నేతలతో పార్టీ అధినేత, ఏపీ సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికలో అనుసరించాల్సిన విధానంపై చర్చించారు. కూటమి తరపున పోటీ చేసే అభ్యర్థి గెలుపుకో సం కృషి చేయాలని నేతలకు దిశా నిర్దేశం చేశా రు. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలపైనా చర్చించినట్లు సమాచారం.



## టీజీఎస్ ఆర్టీసీలో డ్రైవర్, శ్రామిక్ పోస్టులు..

### రేపటి నుంచి దరఖాస్తుల స్వీకరణ

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంంలో డ్రైవర్, శ్రామిక్ పోస్టుల భర్తీకి ఆశావహుల నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ రేపటి నుంచి ప్రారంభం కానుంది. ఈ క్రమంలో ఎస్సీ అభ్యర్థులు వర్గీకరణ (గ్రేడ్ 1,2,3) ప్రకారం కొత్త ఫార్మాట్‌లో కుల ధ్రువీకరణ పత్రాన్ని తప్పనిసరిగా సమర్పించాల్సి ఉంటుందని తెలంగాణ స్టేట్ లెవల్ పోలీస్ రిక్రూట్ మెంట్ బోర్డ్ చైర్మన్ వీవీ శ్రీనివాసరావు మంగళవారం ప్రకటనలో తెలిపారు. కొత్త సర్టిఫికెట్ అందుబాటులో లేకపోతే..తాత్కాలికంగా పాత ధ్రువీకరణ పత్రాన్ని అప్ లోడ్ చేసి.. ధ్రువపత్రాల పరిశీలన సమయంలో మాత్రం తప్పనిసరిగా కొత్త ఫార్మాట్‌లో సమర్పించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఆర్టీసీలో మొత్తం భర్తీ చేయనున్న ఉద్యోగాల సంఖ్య 1,743 కాగా.. ఇందులో డ్రైవర్ కొలువులు 1,000, శ్రామిక్ పోస్టులు 743 ఉన్నాయి. అక్టోబరు 8వ తేదీ నుంచి 28 వరకు అర్హులైన అభ్యర్థుల నుంచి www.tgprb.in వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తుల్ని ఆన్‌లైన్‌లో స్వీకరిస్తారు. గతంలో ఆర్టీసీనే తమ సంస్థలో ఉద్యోగాల్ని భర్తీ చేసేది. ఈ సారి డ్రైవర్, శ్రామిక్ పోస్టుల భర్తీని పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డుకు అప్పగించారు. డ్రైవర్ పోస్టులకు 22 ఏళ్ల నుంచి 35 ఏళ్ల వరకు.. శ్రామిక్ ఉద్యోగాలకు 18 నుంచి 30 సంవత్సరాల వరకు వయోపరిమితి ఉంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ కేటగిరీలకు ఐదేళ్లు.. ఎక్స్ సర్వీస్‌మెన్‌కు మూడేళ్ల వయోపరిమితి సడలింపు ఉంటుంది.

## ఫిల్మ్‌నగర్‌లో భారీ చోరీ..

### 43 తులాల బంగారం అపహరణ

హైదరాబాద్: నగరంలోని ఫిల్మ్‌నగర్ పీఎస్ పరిధిలో భారీ చోరీ జరిగింది. ఓ ఇంట్లో 43 తులాల బంగారం, రూ.లక్ష నగదును దుండగులు ఎత్తుకెళ్లారు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఓయూ కాలనీలో నివసిస్తున్న స్వప్న ఇంట్లో ఈ దొంగతనం జరిగింది. ఇటీవల ఆమె భర్త చనిపోయారు. గత నెల 27న అత్తవారింటికి వెళ్లి ఈనెల 5న తిరిగి వచ్చారు. ఇంటికి వచ్చి చూసేసరికి బంగారం, నగదు చోరీ అయినట్లు గుర్తించి ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## జూబ్లీహిల్స్ కాంగ్రెస్‌కు భారీ షాక్



### కాంగ్రెస్ నేత నవీన్ యాదవ్‌పై క్రిమినల్ కేసు

### ఓటరు కార్డులు పంచడంపై కేసు నమోదు

హైదరాబాద్,ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త: జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. కాంగ్రెస్ నేత నవీన్ యాదవ్‌పై క్రిమినల్ కేసు నమోదు అయ్యింది. మధురా నగర్ పోలీస్ స్టేషన్‌లో జూబ్లీహిల్స్ ఎన్నికల అధికారి రజినీకాంత్ రెడ్డి నవీన్ యాదవ్‌పై ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు నవీన్‌పై క్రిమినల్ కేసు నమోదు చేశారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉండగా నవీన్ యాదవ్ ఓటర్ కార్డులను పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. దీన్ని ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే చర్యగా భావించిన ఎన్నికల సంఘం పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు నవీన్ యాదవ్ మీద బీఎన్ఎస్ 170, 171, 174తో పాటు ప్రజా ప్రాతినిధ్య చట్టం కింద కేసు నమోదు అయ్యింది. ఎన్నికల సంఘం నిబంధనల ఉల్లంఘనల మీద అధికారుల సీరియస్‌గా ఉన్నట్లు తెలుస్తోంది. అయితే.. జూబ్లీహిల్స్ ఉపఎన్నికకు సమయం దగ్గర పడుతున్న నేపథ్యంలో కాంగ్రెస్ నేత నవీన్ యాదవ్‌పై క్రిమినల్ కేసు నమోదు అవ్వడం కాంగ్రెస్‌కు భారీ దెబ్బగా చెప్పుకొవచ్చు. నవీన్ యాదవ్‌ను జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థిగా అనుకున్నట్లు రాజకీయా వర్గాల్లో వార్తలు కూడా వినిపించాయి. ఈ నేపథ్యంలో నవీన్ యాదవ్‌పై కేసు నమోదు అవ్వడం చర్చనీయాంశంగా మారింది. అయితే తాజాగా.. ఎన్నికల సంఘంకు ఎంపీ రఘునందన్ రావు, నవీన్ యాదవ్ జూబ్లీహిల్స్‌లో ఓటర్ కార్డులు అందజేస్తున్నట్లు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు విచారణ జరిపిన ఎన్నికల సంఘం.. నవీన్ యాదవ్‌పై పోలీసులకు ఫిర్యాదు చేసింది.

## తెలుగు రాష్ట్రాల్లో పలుచోట్ల ఐటీ సోదాలు



హైదరాబాద్,నీలగిరివార్త: తెలుగు రాష్ట్రా ల్లో పలుచోట్ల ఐటీ సోదాలు జరుగుతు న్నాయి. ఏపీ, తెలంగాణలోని 25 చోట్ల అధికారులు తనిఖీలు చేపట్టారు. రూ.300కోట్ల దాల్ ట్రేడ్ కేసులో హైదరాబాద్, గుంటూరు, విజయవాడ, కర్నూలు, విశాఖపట్నం ప్రాంతాల్లో సోదాలు కొనసాగుతున్నాయి. ఏపీలో గత ప్రభుత్వ హయాంలో పలు ట్రేడింగ్ కంపెనీలు భారీగా నగదు లావాదేవీలు జరిపినట్లు అధికారులు చెబుతున్నారు. 2024 ఎన్నికల సమయంలోనూ భారీగా నగదు విత్‌డ్రా చేసినట్లు ఐటీ శాఖ గుర్తించింది. పలు ట్రేడింగ్ కంపెనీలు పౌరసరఫరాల శాఖ నుంచి అనుమతులు పొంది పప్పు దినుసులు సరఫరా చేయకపోయినట్లు ఆరోపణలు ఉన్నాయి. గతంలోనూ విశాఖపట్నంలో హిందుస్థాన్ ట్రేడర్స్, కర్నూలుల వీకేర్ గ్రూప్‌లో సోదాలు జరిగాయి.

## తెలంగాణ గ్రూప్-1 నియామకాలపై స్టే ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరణ



హైదరాబాద్,ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త:తెలంగాణ గ్రూప్-1 నియామకాలపై స్టే ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చే తుది ఉత్తర్వులకు అనుగుణంగా నియామకాలు ఉండాలని స్పష్టం చేసింది. గ్రూప్-1 నియామకాలపై ఇటీవల హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులపై పలువురు అభ్యర్థులు సుప్రీం కోర్టును ఆశ్రయించారు. హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులకు అనుగుణంగా.. ఎంపికైన వారికి నియామక పత్రాలు అందించడంపై స్టే ఇవ్వాలని కోరారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయమాల్య బాగ్జిల ధర్మాసనం విచారణ జరిపింది. సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులపై డివిజన్ బెంచ్ మధ్యంతర ఆదేశాలు ఇవ్వడంపైనా అభ్యర్థుల తరపు న్యాయవాది అభ్యంతరం తెలిపారు. వాదనల అనంతరం.. స్టే ఇచ్చేం దుకు ధర్మాసనం నిరాకరించింది. ఈ కేసుకు సంబంధించిన ప్రధాన పిటిషన్లన్నీ హైకోర్టు డివిజన్ బెంచ్‌లో ఈనెల 15న విచారణకు రానున్న నేపథ్యంలో జోక్యం చేసుకోవడానికి నిరాకరిస్తున్నట్లు ధర్మాసనం తెలిపిం ది. ఈలోగా చేపట్టిన నియామకాలన్నీ.. రిట్ అప్పీల్స్‌పై ఇచ్చే ఫలితానికి లోబడి ఉంటాయని, హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను పాటించాలని సుప్రీంకోర్టు సూచించింది. అవకాశం ఉన్నంత త్వరగా పిటిషన్లపై విచారణ ముగించి తగిన ఆదేశాలు ఇవ్వాలని ధర్మాసనం సూచించింది. ఈ కేసుకు ప్రాధాన్యత ఇచ్చి విచారణ పూర్తి చేయాలని సూచిస్తూ.. సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్లపై విచారణను ధర్మాసనం ముగించింది.



## కాంగ్రెస్ నేత ఓటరు కార్డులు పంపిణీ చేయడం ఏంటి? : కేటీఆర్

హైదరాబాద్: జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ నేత ఓటరు కార్డులు పంపిణీ చేయడంపై భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శలు గుప్పించారు. ఉప ఎన్నిక టికెట్ ఆశావహుడు ఓటరు గుర్తింపు కార్డులు పంపిణీ చేస్తున్నారని, పంపిణీ చేయడానికి ఆయనెవరని ప్రశ్నించారు. కేంద్ర ఎన్నికల సంఘం తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి తమ శాఖ బాధ్యతలు అప్పగించిందా అని మండిపడ్డారు. రాహుల్ గాంధీ చెబుతున్న ఓట్ చోరీ కంటే ఇది పెద్ద నేరం కాదా? అని కేటీఆర్ నిలదీశారు.

### బిసి రిజర్వేషన్లపై నేడు హైకోర్టులో విచారణ

## మంత్రులతో సీఎం సమాలోచనలు



హైదరాబాద్,నీలగిరివార్త:రాష్ట్రంలోని స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై బుధవారం హైకోర్టులో విచారణ జరగనుంది. ఈ విచారణను దృష్టిలో పెట్టుకొని హైకోర్టులో వినిపించాల్సిన వాదనలపై పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సహా బీసీ సామాజిక వర్గానికి చెందిన మంత్రులతో సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేకంగా సమావేశమై చర్చించారు. బీసీ రిజర్వేషన్ల అంశంపై బుధవారం హైకోర్టు తీసుకునే నిర్ణయం ఆధారంగా ముందుకు వెళ్లాలని భావిస్తున్న సీఎం.. వాదనలు గట్టిగా వినిపించే అశంపై సమాలోచనలు చేశారు. ఈ అంశంపై కాంగ్రెస్ రాజ్యసభ సభ్యుడు, సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీని ప్రభుత్వం తరఫున, పార్టీ తరఫున హైకోర్టులో వాదనలు వినిపించాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికలకు షెడ్యూల్ వచ్చినందున కోర్టు నిర్ణయం ఆధారంగా ముందుకెళ్లాలని భావిస్తున్నారు. ఒక వేళ ఎన్నికలకు ఎలాంటి ఆటంకం లేకుండా కోర్టు నుంచి నిర్ణయం వస్తే.. ఇప్పటికే జడ్పీటీసీ స్థానాల వారీగా వచ్చిన ఆశావహుల జాబితాల నుంచి ఒక్కొక్కరిని ఎంపిక చేయడంపై పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్, సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, మంత్రులు సమావేశమై కసరత్తు చేయనున్నారు. ఒక వేళ హైకోర్టులో ప్రతికూల ఫలితం వస్తే భవిష్యత్ కార్యాచరణపై చర్చించి ఎలా ముందుకెళ్లాలనే అంశంపై నిర్ణయం తీసుకోనున్నారు.

## ఎన్డీఎస్ఏ నివేదిక మేరకే మేడిగడ్డ మరమ్మతులు

### ఉత్తమ్ కుమార్ రెడ్డి



హైదరాబాద్, నీలగిరివార్త: తుమ్మిడిహట్టి వద్ద ఆనకట్ట నిర్మాణంపై ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. నీటి పారుదల శాఖ ఉన్నతాధికారులు, ఇంజినీ ర్లతో మంత్రి సమీక్ష నిర్వహించారు. అనం తరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తుమ్మిడ హట్టి విషయంలో రెండు ప్రత్యా మ్నాయాలను పరిశీలిస్తున్నట్లు చెప్పారు. కాలువల విషయం లో ఈనెల 22 లోపు నిర్ణయం తీసుకుంటామ న్నారు."మైలారం ద్వారా సుందిళ్లకు ఒక కాలువ ప్రతిపాదన, నేరుగా ఎల్లంపల్లికి నీటి తరలింపు ఇంకో ప్రతిపాదన ఉంది. వ్యయం, హైడ్రాలిక్, ఇంధనం, అన్నీ పరిశీలించి నిర్ణ యం తీసుకుంటాం. రెండు ప్రతిపాదనలపై ఇంజినీర్లు 2 వారాల్లోపు నివేదిక ఇవ్వాలని కోరాం. 2027 డిసెంబర్ నాటికి ఎస్ఎల్‌బీసీ సొరంగం పూర్తిచేయాలన్నది మా లక్ష్యం. వర్షాలు తగ్గిన వెంటనే పనులు ప్రారంభిస్తాం. ఎన్డీఎస్ఏ నివేదిక ప్రకారమే మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల మరమ్మతులు చేపడతాం. డిజైన్లు రూపొందించేందుకు జాతీయ నైపుణ్య సంస్థల కోసం నోటిఫికేషన్ ఇచ్చాం. శాస్త్రీయ పద్ధతిలో పారదర్శకంగా మరమ్మతులు చేపడతాం. డిండి ఎత్తిపోతలపై అధికారులు 3 రోజుల్లోగా నివేదిక అందించాలి" అని ఉత్తమ్ అన్నారు.



## సమ్మక్క-సారలమ్మ విశ్వవిద్యాలయం లోగో ఆవిష్కరించిన కేంద్రమంత్రులు

హైదరాబాద్:ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త:కేంద్రమంత్రులు ధర్మేంద్ర ప్రధాన్, కిషన్‌రెడ్డి దిల్లీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సమ్మక్క, సారలమ్మ కేంద్ర విశ్వవిద్యాల యం లోగోను ఆవిష్కరించారు. ఆసియా లోనే అతిపెద్ద గిరిజన పండుగ సమ్మక్క సారలమ్మ పండుగ జరుపుకోనున్న సంద ర్భంగా... వారి పేరుతో గిరిజన యూనివ ర్సిటీ ఏర్పాటు చేసుకోవడం సంతోషంగా ఉందని కిషన్‌రెడ్డి అన్నారు. విశ్వవిద్యాల యానికి రాష్ట్ర ప్రభుత్వం భూమి కేటాయిం చిందని, భవనాల నిర్మాణం త్వరితగతిన ప్రారంభించాలని కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ని కోరినట్టు చెప్పారు. యూనివర్సిటీ ఏర్పాటుకు సహకరించిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ, ధర్మేంద్ర ప్రధాన్‌కి ధన్యవాదాలు తెలిపారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ మాట్లాడుతూ.. ప్రధాని దూరదృష్టి, కిషన్‌రెడ్డి చొరవతో తెలంగాణలో గిరిజనుల కోసం ప్రత్యేక యూనివర్సిటీ ఉండాలనే కల నిజమైందన్నారు. "వర్సిటీ కోసం కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే రూ.800 కోట్లకు పైగా నిధులు కేటాయించింది. తెలంగాణ సరిహద్దులో ఉన్న మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల వారికి కూడా ఈ యూనివర్సిటీ సేవలందిస్తుంది. స్థానిక ప్రజల సంస్కృతి, సంప్రదాయాలకు అనుగుణంగా కొత్త కోర్సులు తీసుకురావాలి. నూతన పరిశోధనలు, సృజనాత్మకతకు వేదికగా మార్చాలి. ఎంతో విలువైన భారతీయ ఆయుర్వేద విలువలు, గిరిజనుల ఆహారం గురించి కోర్సుల్లో చేర్చేలా చర్యలు తీసుకోవాలి. గిరిజన భాషల్లో కూడా పాఠ్యాంశ బోధన ఉండాల్సిన అవసర ముంది. ములుగు పరిసర ప్రాంతాల్లో యువత క్రీడా నైపుణ్యం ఉంటుంది, వారు క్రీడల్లో రాణించేలా చొరవ తీసుకోవాలి. వర్సిటీ లోగో రూపకల్పనలో సృజనాత్మకత ఇమిడి ఉంది. పలు తెగల భాషలకు సంబంధిం చిన పదాలను లోగోలో వాడటం చాలా అద్భుతమైన నిర్ణయం" అని ధర్మేంద్రప్రధాన్ అన్నారు.

# భౌతిక శాస్త్రంలో ముగ్గురికి నోబెల్

## ప్రకటించిన నోబెల్ కమిటీ



**న్యూఢిల్లీ:** ఈ ఏడాది భౌతిక శాస్త్రంలో ముగ్గురికి నోబెల్ వరించింది. ఎలక్ట్రిక్ సర్క్యూట్‌లో మాక్రోస్కోపిక్ క్వాంటం మెకానికల్ టన్నెలింగ్, ఎనర్జీ క్వాంటైజేషన్ ఆవిష్కరణకు శాస్త్రవేత్తలు జాన్ క్లార్క్, మైఖేల్ డెవోరెట్, జాన్ మార్టినిస్‌లకు 2025 భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతి వచ్చినట్లు మంగళవారం నోబెల్ కమిటి తెలిపింది. జాన్‌క్లార్క్, మిచెల్‌హెచ్.డివోరెట్, జాన్.ఎం మార్టిన్స్‌లు ముగ్గురు ఈ అవార్డును సంయుక్తంగా గెలుచుకున్నారు. నోబెల్ భౌతిక శాస్త్ర బహుమతిని రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ ప్రదానం చేస్తుంది. బహుమతి గెలుచుకున్న ముగ్గురికి మొత్తం 11 మిలియన్ స్వీడిష్ కిరీటాల (శ్రీ1.2 మిలియన్లు) బహుమతి రానుంది. ఈ మొత్తాన్ని వాళ్లు ముగ్గురు పంచుకో నున్నారు. ఇప్పటికే తొలి నోబెల్ బహుమతి వైద్య రంగంలో ముగ్గురు వైద్యులకు సంయుక్తంగా లభించింది. మిగిలిన విభాగాల్లో నోబెల్ బహుమతుల విజేతల పేర్లను అక్టోబర్ 13వ తేదీ వరకు ప్రకటించనున్నారు.ప్రముఖ వ్యాపారవేత్త, శాస్త్రవేత్త ఆల్ఫ్రెడ్ నోబెల్ మరణం తరువాత ఈ నోబెల్ బహుమతులు అందజేస్తున్నారు. ఆల్ఫ్రెడ్ నోబెల్ తన సంపదలో ఎక్కువ భాగాన్ని వివిధ రంగాలలో బహుమతులను అందజేయడానికి వీలునామా రాశారు. 1895 నాటి ఆయన వీలునామా ప్రకారం.. గత ఏడాదిలో, మానవాళికి గొప్ప ప్రయోజనం చేకూర్చిన వారికి బహుమతులు ప్రదానం చేయాలని ఆయన నిర్దేశిరచారు. ప్రతి ఏడాది డిసెంబర్ 10న నోబెల్ దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఆ రోజు ఆల్ఫ్రెడ్ నోబెల్ వర్ధంతి. ఈ రోజున నోబెల్ బహుమతులు గ్రహీతలకు ప్రదానం చేస్తారు. మొదటి నోబెల్ బహుమతులు 1901లో ప్రదానం చేశారు. నాటి నుంచి ఏటా అందజేస్తున్నారు. అప్పటి నుంచి కొన్ని సార్లు నోబెల్ బహుమతులు ఇవ్వని సందర్భాలు కూడా ఉన్నాయి. మొదటి ప్రపంచ యుద్ధం 1914 నుంచి 1918 వరకు కొనసాగింది. రెండవ ప్రపంచ యుద్ధం 1939 నుంచి 1945 వరకు కొనసాగిన సమయంలో నోబెల్ బహుమతులు ఇవ్వలేదు.

# నవీన్ యాదవ్ వైపే మొగ్గు

## అధిష్టానానికి పేరు సిఫార్సు.. పోటీ నుంచి తప్పుకున్న బొంతు



**హైదరాబాద్,అక్టోబరు7:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థిగా నవీన్ యాదవ్‌కి లైన్ క్లియర్ అయినట్లు తెలుస్తోంది. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై పార్టీ శ్రేణులతో మంగళవారం జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో నవీన్ యాదవ్ వైపు సీఎం రేవంత్ రెడ్డి మొగ్గు చూపినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే అభ్యర్థి రేసులో నుంచి తప్పుకున్నట్లు బొంతు రామ్మోహన్ ప్రకటించారు. జూబ్లీహిల్స్ అభ్యర్థిని కాంగ్రెస్ హై కమాండ్ నిర్ణయిస్తుందని బొంతు రామ్మోహన్ తెలిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం తాను పనిచేస్తానని బొంతు రామ్మోహన్ ప్రకటించారు. మరోవైపు.. జూమ్ సమావేశంలో కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, ఏఐసీసీ సెక్రటరీలు, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై చేసిన సర్వే రిపోర్టులు , అభ్యర్థుల సామాజిక అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు. అయితే, రెండు పేర్లతో ఏఐసీసీకి సిఫారసు చేయాలని నేతలు నిర్ణయం తీసుకున్నారు.

# పిసి ఘోష్ కమిషన్‌పై విచారణ

## 12వతేదీకి వాయిదా వేసిన హైకోర్టు

**హైదరాబాద్,ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త:** కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను ఆధారంగా చేసుకొని చర్యలు తీసుకోవద్దని కోరుతూ మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు, మాజీ మంత్రి హరీశ్ రావు దాఖలు చేసిన పిటిషన్లపై విచారణను తెలంగాణ హైకోర్టు వచ్చే నెల 12వ తేదీకి వాయిదా వేసింది. ఈ సందర్భంగా హైకోర్టు ఇప్పటికే ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. కమిషన్ నివేదిక ఆధారంగా ప్రభుత్వం చర్యలు చేపట్టకూడదని కేసీఆర్, హరీశ్ తమ పిటిషన్లలో వాదించారు. ఆ నివేదికను పూర్తిగా రాజకీయ ఉద్దేశ్యాలతో రూపొందించారని, దాని ఆధారంగా చర్యలు తీసుకోవడం చట్టపరంగా సరైంది కాదని వారు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో హైకోర్టు తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు కమిషన్ రిపోర్ట్ ఆధారంగా ఎటువంటి చర్యలు తీసుకోరాదని స్పష్టంగా ఆదేశించింది. కమిషన్ తరఫున లాయర్ నిరంజన్ రెడ్డి ఈ విచారణ సందర్భంగా కౌంటర్ అఫిడవిట్ సమర్పించకపోవడంపై క్షమాపణలు కోరారు. కొన్ని వివరాలు సేకరించడంలో ఆలస్యం జరిగిందని, త్వరలోనే సమగ్రమైన కౌంటర్ సమర్పిస్తామని కోర్టుకు తెలిపారు. హైకోర్టు ఆయన వివరణను అంగీకరించి, తదుపరి విచారణ తేదీని నిర్ణయించింది. ఇక ఇదే కేసులో మాజీ ముఖ్య కార్యదర్శి శైలేంద్ర కుమార్ జోషి, ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్ దాఖలు చేసిన పిటిషన్లపై కూడా హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులను పొడిగించింది. కమిషన్ నివేదికలో తమ పేర్లు ప్రస్తావించబడిన నేపథ్యంలో ప్రభుత్వం తమపై చర్యలు తీసుకోకుండా ఉండాలని వారు కోర్టును ఆశ్రయించారు. తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే పీసీ ఘోష్ కమిషన్ నివేదికను సీబీఐకి పంపిన విషయం తెలిసిందే. అయితే హైకోర్టు, ఆ నివేదిక ఆధారంగా నేరుగా చర్యలు చేపట్టకూడదని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. సీబీఐ తన స్వతంత్ర విచారణను చట్టపరమైన విధానాల ప్రకారం కొనసాగించవచ్చని పేర్కొంది. ఈ కేసుకు సంబంధించిన తదుపరి విచారణ వచ్చే నెల 12న జరగనుంది. అప్పటి వరకు కమిషన్ నివేదిక ఆధారంగా మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు, మాజీ సీఎస్ జోషి, ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్‌లపై ఎటువంటి చర్యలు తీసుకోరాదని హైకోర్టు స్పష్టం చేసింది.

# నగరంలో బస్ ఛార్జీల పెంపు దారుణం

## 9న ఛలో బస్ భవన్‌కు బిఆర్ఎస్ పిలుపు

**హైదరాబాద్,ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త:** ఆర్టీసీ చార్జీల పెంపునకు నిరసనగా ఈ నెల 9వ తేదీన బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఛలో బస్ భవన్కి పిలుపునిచ్చింది. ఛార్జీల పెంపు పేదలపై భారం పడుతందని మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. ఛలో బస్ భవన్ ధర్నాలో మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావుతో సహా.. బీఆర్ఎస్ నేతలు పాల్గొంటారని తెలిపారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో మీడియాతో తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడారు. నందినగర్ నుంచి కేటీఆర్.. మెహిదీపట్నం నుంచి హరీశ్‌రావు బస్సులో ప్రయాణం చేసి బస్ భవన్‌కి చేరుకుంటారని చెప్పుకొచ్చారు తలసాని శ్రీనివాస్ యాదవ్. పెంచిన బస్సు చార్జీలను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. మహిళలకు ఉచిత ప్రయాణం అంటూనే.. వాళ్ల కుటుంబ సభ్యులపై భారం వేయడం అన్యాయమని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధి కోల్పోయిన వారి సంఖ్యనే ఎక్కువని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రియల్ ఎస్టేట్ పడిపోయిందని ఆరోపించారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని కాంగ్రెస్ మేనిఫెస్టోలో కూడా చెప్పిందని గుర్తుచేశారు తలసాని శ్రీనివాస్ యాదవ్. గౌలిగూడ బస్ డిపోను రూ.400కోట్లకు ప్రైవేట్ వాళ్లకి ఇచ్చారని ఆరోపించారు. మియాపూర్, ఉప్పల్‌తో సహా.. వివిధ డిపోలను ప్రైవేటీకరణ చేయబోతున్నారని విమర్శించారు. ఆర్టీసీని ప్రైవేటీకరణ చేసి కార్మికులను ముంచాలని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చూస్తోందని ధ్వజమెత్తారు. ఆర్టీసీలో ఎలక్ట్రిక్ బస్సులను స్వాగతిస్తున్నామని.. కానీ ఆర్టీసీ డ్రైవర్లతోనే ఎలక్ట్రిక్ బస్సులను నడపాలని సూచించారు. ఎలక్ట్రిక్ వాహనాలు నడపడానికి ఆర్టీసీ ఉద్యోగులకు ట్రైనింగ్ ఇవ్వాలని సూచించారు.

# పత్తి రైతులకు అండగా ఉంటాం

## సిసిఐకి మాత్రమే పంటలను అమ్ముకోవాలి.. కేంద్రమంత్రి గిరిరాజ్‌తో కిషన్ రెడ్డి చర్చలు

**ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త:** పత్తి రైతులకు కేంద్ర ప్రభుత్వం అండగా ఉంటుందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి భరోసా కల్పించారు. అన్నదాతలు తక్కువ ధరకు పత్తిని బయట అమ్మవద్దని.. ఆలస్యమైన సీసీఐ పత్తిని కొనుగోలు చేస్తోందని స్పష్టం చేశారు. పత్తి కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకి పంటని అమ్మాలని సూచించారు. 12 శాతం కంటే తక్కువ తేమ ఉన్న కాటన్ కార్పొరేషన్ కొనుగోలు చేస్తోందని స్పష్టం చేశారు. పంటని అమ్మడానికి 122 పత్తి కొనుగోలు కేంద్రాలు ఉంటాయని.. ఎవరైనా రైతులను మోసం చేస్తే వెంటనే అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం తరఫున రైతులకు అండగా ఉంటామని మాటిచ్చారు. పత్తిని చివరి వరకు కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని కిషన్‌రెడ్డి తెలిపారు. మంగళవారం కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌తో కిషన్‌రెడ్డి ఢిల్లీలో సమావేశం అయ్యారు. తెలంగాణ పత్తి రైతుల సమస్యలపై గిరిరాజ్ సింగ్‌తో కిషన్‌రెడ్డి చర్చించారు. తెలంగాణ పత్తి రైతుల సమస్యలపై గిరిరాజ్ సింగ్‌కి విజ్ఞాపనలు అందజేశారు కిషన్‌రెడ్డి. పత్తిలో తేమ 12 శాతం మించకుండా ఉండాలని సూచించారు. కాటన్ కొనుగోలు విషయంలో తెలంగాణ ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. 122 సెంటర్లలో పత్తి కొనుగోలు జరుగుతోందని తెలిపారు. తేమశాతం కొలిచే మిషన్లు కొనుగోలు కేంద్రాల్లో ఉంటాయని వెల్లడించారు. రైతులకు అండగా 122 సెంటర్లలోని కమిటీలు ఉండాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. కేంద్ర జోలి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌ని తాను కలిశానని తెలిపారు. తెలంగాణ పత్తి రైతుల సమస్యలను వివరించానని పేర్కొన్నారు. తెలంగాణలో కేవలం పత్తి కొనుగోలు ద్వారా కేంద్ర ప్రభుత్వం రూ.65 వేల కోట్లు ఖర్చు చేస్తోందని వెల్లడించారు. తెలంగాణలో మౌలిక వసతులు పెంచాలని సూచించారు. కాటన్ ఉత్పత్తి కేంద్రాలు పెంచాలని దిశానిర్దేశర చేశారు. మహారాష్ట్ర కోలలో హై డెన్సిటీ ఎ÷-లాంటేషన్ చేస్తున్నారని, తెలంగాణలో ఎందుకు చేయడం లేదని కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ తనను అడుగుతున్నారని చెప్పుకొచ్చారు. రైతుల్లో అవగాహన తీసుకురావాలని సూచించారు. పత్తిలో తేమశాతం తగ్గించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేయాలని సూచించారు కిషన్‌రెడ్డి.రైతుల్లో రాష్ట్ర ప్రభుత్వం అవగాహన తీసుకురావాలని కోరారు. అందరూ ఒకేసారి పత్తిని జిన్నింగ్ మిల్స్‌కి తీసుకురావడంతో పంట కొనుగోలు చేయడంలో ఇబ్బంది ఏర్పడుతోందని వివరించారు. ఆన్‌లైన్‌లో ముందస్తుగానే పత్తిని ఏరోజు తీసుకువస్తారనేది రిజిస్టర్ చేసుకుంటే సమస్య ఉండదని చెప్పుకొచ్చారు. సీసీఐ నుంచి నేరుగా రైతుల ఖాతాకు డబ్బు వెళ్తుందని స్పష్టం చేశారు. ఇతర దేశాల్లో కాటన్ రేటు తక్కువగా ఉందని తెలిపారు. ఉపాధి హామీ నిధులని పత్తిలో తేమ తగ్గించేందుకు రైతుల కోసం తెలంగాణ ప్రభుత్వం ఖర్చు చేయాలని సూచించారు. మహారాష్ట్ర అకోలాలో హై డెన్సిటీ ఎలాంటేషన్ ద్వారా ఉత్పత్తి పెరిగి రైతుల ఆదాయం పెరుగుతోందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం కూడా ఆ దిశగా చర్యలు తీసుకోవాలని కిషన్‌రెడ్డి సూచించారు.



# పొన్నం,అడ్లూరి మధ్య వ్యవహారం

**పరస్పర విమర్శలతో వేడెక్కిన రాజకీయం**

**సమన్వయంతో కలసి ముందుకు వెళ్లాలన్న పిసిసి చీఫ్**

**కాంగ్రెస్ అగ్రనేతలను కలిసి ఫిర్యాదు చేస్తానన్న అడ్లూరి**





**హైదరాబాద్,అక్టోబర్7:** జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపుతున్నాయి. మంత్రి పొన్నం వ్యాఖ్యలపై తాజాగా, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ స్పందిస్తూ.. ఓ వీడియోను విడుదల చేశారు. ఈ సందర్భంగా జరిగిన పొరపాటును ఒప్పుకొని క్షమాపణ చెబితే పొన్నంకు గౌరవంగా ఉంటుందన్నారు. మాదిగలు అంటే మీకు అంత చిన్న చూపా, అని సీరియస్ అయ్యారు. అన్న మాటను సమర్థించుకుని ఇప్పటి వరకు రియాక్ట్ కాకుండా ఉన్నావంటే ఈ విషయం నీ విజ్ఞతకే వదిలేస్తున్నాను అని మంత్రి అడ్లూరి పేర్కొన్నారు. సహచర మంత్రిని, ఎస్సీ సామాజిక వర్గం నేతను ఆ మాట అంటుంటే చూస్తూ ఉంటావా అని మంత్రి వివేక్ వెంకటస్వామిని మంత్రి లక్ష్మణ్ కుమార్ నిలదీశారు. ఇక, మంత్రి పొన్నం ప్రభాకర్‌– అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఎపిసోడ్ పై పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ రంగ ప్రవేశం చేశారు. ఇద్దరు మంత్రులకు ఫోన్ చేసి ఇరువురు సంయమనం పాటించాలని చెప్పినట్లు సమాచారం. అడ్లూరినీ ఉద్దేశించి పొన్నం కామెంట్స్ చేశారని ప్రచారం.. అడ్లూరిని ఉద్దేశించి మాట్లాడలేదని పొన్నం వివరణ ఇచ్చారు. పొన్నం కామెంట్స్‌ని తప్పు పట్టిన మంత్రి శ్రీధర్ బాబు.. పార్టీకి, ప్రభుత్వానికి ఇది మంచిది కాదంటూ శ్రీధర్ బాబు హితవు పలికారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ మనస్పర్థలపై పీసీసీ చీఫ్ మహేష్‌గౌడ్ స్పందించారు. ఈ మేరకు మీడియం సమావేశం నిర్వహించారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కు మహేష్ గౌడ్ ఫోన్ చేశారు. ఇద్దరు సమన్వయంతో కలిసి పని చేసుకోవాలని మహేష్ గౌడ్ సూచించారు. పొన్నం ప్రభాకర్ లాగా అహంకారంగా మాట్లాడటం తనకురాదని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తెలిపారు. మంత్రి వివేక్ లాగా తన దగ్గర డబ్బులు లేవని స్పష్టం చేశారు. తాను మంత్రి కావడం, ఆ సామాజిక వర్గంలో పుట్టడం తన తప్పా.. అని ఆవేదన వ్యక్తం చేశారు. త్వరలో సోనియా, రాహుల్, ఖర్గే, మీనాక్షిని కలుస్తానని వివరించారు. తాను కుర్చీలో కూర్చుంటే వివేక్ లేచి వెళ్లిపోతున్నారని చెప్పారు. తాను పక్కన ఉంటే వివేక్ ఓర్చుకోవడం లేదని ఆరోపించారు. ప్రస్తుతం తాను ఆదిలాబాద్ పర్యటనలో ఉన్నట్లు తెలిపారు. హైదరాబాద్‌కు వచ్చిన వెంటనే కాంగ్రెస్ నేతలను కలుస్తానని అడ్లూరి లక్ష్మణ్ స్పష్టం చేశారు. తాను మాదిగ సామాజికవర్గానికి చెందిన వ్యక్తిని కాబట్టే మంత్రి పదవి వచ్చిందని అడ్లూరి లక్ష్మణ్ అన్నారు. నేను మంత్రి కావడం.. మా సామాజికవర్గంలో పుట్టడం తప్పా? అని ప్రశ్నించారు. మంత్రి పొన్నం ప్రభాకర్‌తో విభేదాల నేపథ్యంలో ఆయన స్పందించారు. అయితే మంత్రి అడ్లూరి లక్ష్మణ్ వ్యాఖ్యలపై తాను స్పందించనని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. అడ్లూరి లక్ష్మణ్‌తో విభేదాల నేపథ్యంలో ఆయన స్పందించారు. పీసీసీ అధ్యక్షుడు నాతో మాట్లాడారు.. అదే ఫైనల్. రహ్మత్‌నగర్ భేటీలో ఏం జరిగిందో ఆయనకు వివరించా. అడ్లూరి వ్యాఖ్యలపై నేను స్పందించను. పార్టీ పరంగా మాకు మహేశ్ గౌడ్ ఆదేశాలు శిరోధార్యం అని అన్నారు.

# తెలంగాణలో 80% పత్తి కొనుగోళ్లు

**సిసిఐ ద్వారానే నేరుగా కొంటాం**

**122 కొనుగోలు సెంటర్ల ఏర్పాటు**

**కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్**

**న్యూఢిల్లీ,ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త:** తెలంగాణలో 80 శాతం పత్తిని కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ స్పష్టం చేశారు. తెలంగాణలో 20 లక్షల మంది పత్తి రైతులు ,18 లక్షల హెక్టార్లలో పత్తి పంట పండిస్తున్నారని వివరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పత్తి రైతులకు సహకారం ఎందుకు అందించడం లేదని ప్రశ్నించారు. పత్తి రైతుల కోసం కేంద్ర ప్రభుత్వం ఒక అప్లికేషన్ ప్రారంభించిదని... రైతులు అందులో రిజిస్టర్ చేసుకోవాలని సూచించారు. మంగళవారం కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌తో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఢిల్లీలో సమావేశం అయ్యారు. అనంతరం మీడియాతో గిరిరాజ్ సింగ్ మాట్లాడారు. గతంలో పత్తిని ఎంత సేకరించామో.. ఈ ఏడాది కూడా అలానే పత్తిని సేకరిస్తామని స్పష్టం చేశారు. తెలంగాణలో పత్తి కొనుగోళ్ల కోసం గతేడాది 110 సెంటర్లు ఉన్నాయని.. ఇప్పుడు122 సెంటర్లు ఏర్పాటు చేయాల ని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తనను కోరారని చెప్పుకొచ్చారు. గతంలో ఉపాధి హామీ పథకం నిధులు దుర్విని యోగం అయ్యాయని.. ఇప్పుడు కూడా దుర్వినియోగం అవుతున్నా యని కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించడమే కాదని.. రాష్ట్ర రైతాంగానికి మద్దతుగా తెలంగాణ ప్రభుత్వం నిలవాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం తమ బాధ్యత నుంచి ఎందుకు తప్పుకుంటుందని ప్రశ్నించారు. తెలంగాణ నుంచి ఎంత పత్తి ఉత్పత్తి అయితే అంత కొనుగోలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. రైతులకు స్మార్ట్ ఫోన్స్ లేకుండానే నిధులు వెళ్తున్నాయా అని ప్రశ్నించారు గిరిరాజ్ సింగ్. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2013 నుంచి 2014 వరకు రూ.12, 500 కోట్ల పత్తి కొనుగోళ్లు చేస్తే.. ప్రస్తుతం రూ.73,000 కోట్ల పత్తి కొనుగోళ్లు జరిగాయని వెల్లడించారు. రూ. 65 వేల కోట్ల పత్తి కొనుగోళ్లు కేవలం తెలంగాణ నుంచే జరిగాయని వెల్లడించారు. ప్రధానమంత్రిగా నరేంద్రమోదీ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి అన్నదాతల ఆదాయం రెట్టింపు చేసేందుకు చర్యలు చేపట్టామని ఉద్ఘాటించారు. 2014లో క్వింటా పత్తి ధర రూ.3,700లు ఉంటే.. ఇప్పుడు క్వింటా రూ.7,710ల ధర ఉందని నొక్కిచెప్పారు. మరో గ్రేడ్ రకం గతంలో క్వింటా రూ. 4 వేలు ఉంటే.. ప్రస్తుతం క్వింటా రూ. 8,110లుగా ఉందని వివరించా రు. రాష్ట్ర ప్రభుత్వం కూడా రైతులకు మద్దతుగా నిలవాలని సూచించారు. పత్తిలో తేమ శాతాన్ని తగ్గించేందుకు తెలంగాణ ప్రభుత్వం పంచాయతీ స్థాయిలో ఓ ప్లాట్ ఫామ్ ఏర్పాటు చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం పత్తి రైతులకు మద్దతుగా నిలవాలని కోరారు. రాష్ట్రప్రభుత్వం క్వాలిటీ సీడ్స్ ఇవ్వాలని గిరిరాజ్ సింగ్ సూచించారు.

# ఖమ్మం పరిశుభ్రత లక్ష్యం ప్రజలదే..

## ప్రజలకు మంత్రి తుమ్మల సూచన

**ఖమ్మం,అక్టోబర్7:** ఖమ్మం నగరాన్ని అందంగా తీర్చి దిదద్దడంతో పాటు, పరిశుభ్రంగా ఉంచడమే లక్ష్యమని, అందుకు ప్రజలు కూడా సహకరించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. నగరంలో రోడ్లు, డ్రైనేజీలకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఖమ్మం పట్టణం గతంలో చిన్న పంచాయతీగా ఉండేది, కేవలం 4 వేల జనాభా మాత్రమే ఉండేవాళ్లు అన్నారు. ఇక, మీ డివిజన్లను మీరే పరిశుభ్రంగా ఉంచుకోవాలి, డివిజన్ కు కావలసిన మౌలిక సదుపాయాలు కమిషనర్ అభిషేక్ అగస్త్యను సంప్రదించండి అని సూచించారు. మన కార్పొరేషన్ ను చూసి ఇతర ప్రాంతాలు నేర్చుకునేలా ఉండాలి అన్నారు. నగరం ప్రశాంతమైన వాతావరణం ఉండాలి, కక్ష్యలకు, కార్పణ్యాలకు దూరంగా ఉండాలని మంత్రి తుమ్మల కోరారు.

# కొమురం భీమ్ ఆశయసాధనకు కృషి

## ఆదివాసీల అభివృద్ధితోనే ఇది సాధ్యం

## వర్ధంతి సందర్భంగా నివాళి అర్పించిన మంత్రి సీతక్క

**హైదరాబాద్,ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త:** ఆదివాసీల అభివృద్ధితోనే కొమరం భీం ఆశయాలు నెరవేరుతాయని మంత్రి సీతక్క చెప్పుకొచ్చారు. ఆయన ఆశయాల కోసం తమ ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. ఐటీడీఏ ఏర్పాటులోనూ కొమరం భీం స్ఫూర్తి ఉందన్నారు. ఆదివాసీల ఆరాధ్య దైవం కొమరం భీం వర్ధంతి సందర్భంగా ట్యాంక్ బండ్‌పై ఆ మహనీయుడు విగ్రహానికి మంత్రి సీతక్క పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కొమరం భీం వర్ధంతిని అధికారికంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని.. దానికి అనుగుణంగా ప్రత్యేక జీవో ఇచ్చామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆ మహానాయకుడి వర్ధంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. కొమరం భీం పోరాటం.. ఆత్మగౌరవం కోసం చేసిన పోరాటమని చెప్పుకొచ్చారు. మా గుడాల్లో మా రాజ్యం కావాలని మా అడవుల మీద మాకు హక్కు ఉండాలని పోరాటం చేశారని గుర్తు చేశారు. వారి పోరాటాల ఫలితంగానే రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్, తొలి ప్రధాని నెహ్రూ ఆదివాసి గిరిజనులకు రాజ్యాంగంలో ప్రత్యేక రక్షణలు కల్పించారని తెలిపారు. కొమరం భీం స్ఫూర్తితో గిరిజన మంత్రిత్వ శాఖ ఏర్పాటు అయ్యిందని వెల్లడించారు. రాజ్యాంగంలో ఈశాన్య రాష్ట్రాలకు స్వయం ప్రతిపత్తి కల్పించారన్నారు. మైదాన ప్రాంత రాష్ట్రాల్లోని ఆదివాసీల పరిరక్షణ కోసం షెడ్యూల్ 5ను రాజ్యాంగంలో చేర్చారని చెప్పారు.

నీలగిరి వార్త
మన కోసం మన వార్త
బుధవారం
08.10.2025
03

## గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి రావు కి శుభాకాంక్షలు తెలిపిన శ్రీరామ్ నగర్ ఏ ఎల్లమ్మ పోచమ్మ నాగదేవత ఆలయ కమిటీ సభ్యులు

**నీలగిరి వార్త ప్రతినిధి ( టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం 125 డివిజన్ శ్రీరామ్ నగర్ ఏ ఎల్లమ్మ పోచమ్మ నాగదేవత ఆలయ కమిటీ సభ్యులు బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి రావుకి దసరా శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఆలయం, కాలనీ అభివృద్ధి కి మనస్ఫూర్తిగా సహకరిస్తున్న కార్పొరేటర్ కు సభ్యులు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేమురి నరేష్ గౌడ్, నేమురి సతీష్ గౌడ్, బూసిరెడ్డి మల్లారెడ్డి, నేమురి రమేష్ గౌడ్, బద్రి వెంకట రమణయ్య , బ్రహ్మాచారి, ఈశ్వరయ్య, బాలయ్య, గాజుల లక్ష్మి, సిద్ధం సంతోష్, బాల్రాజ్, చింటూ గౌడ్ తదితర సభ్యులు పాల్గొన్నారు



## సీసీ రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్నా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి

**నీలగిరి వార్త ప్రతినిధి ( టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని 125 డివిజన్ గాజులరామారం పరిధిలోని సంస్కృతి ఎంక్లేవ్ మరియు ద్వారక నగర్ ఫేస్ -2 కాలనీ రోడ్డు లో పాదచారులకు ఇబ్బంది పడుతున్నామని గత నేల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని సంప్రదించి విన్నపించగా రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పెషల్ ఫండ్స్ ద్వారా సీసీ రోడ్డు కొరకు రూ.34 లక్షల రూపాయలు మంజూరు చేయించి సీసీ రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు.అనంతరం కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తూ శాల్వాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, సంస్కృతి అవెన్యూస్ అధ్యక్షులు పాశం రమేష్ రెడ్డి నారాయణ రెడ్డి, బాలాజీ, గురువారెడ్డి రాఘవేందర్, ప్రవీణ్ కుమార్ రెడ్డి, రమణ, ద్వారకా నగర్ ఫేస్ -2 కాలనీ అధ్యక్షులు సత్యనారాయణ, ప్రభాకర్, శ్రీధర్ రెడ్డి, ఎస్సై రామచంద్రయ్య, రాము, శ్రీహరి, 125 డివిజన్ అధ్యక్షులు ఎండి లాయక్, మాజీ వార్డ్ మెంబర్ శ్రీనివాస్, బేకరీ గడ్డ అధ్యక్షులు, గఫ్ఫార్, హైమద్ భాయ్ మహేష్, జమీర్, అజయ్, రహీమ్, ఖలీమ్, ఖాజా, రవి, చారి, దేవేందర్ రెడ్డి, కిష్టారెడ్డి, అఫ్జల్ బాయ్, సత్యం, సుబ్బారెడ్డి వైద్ బై మరియు భారీ సంఖ్యలో కాలిని వాసులు పాల్గొన్నారు.



## స్త్రీ కి ఎంత ఓపిక

**- కాలి మెట్టే తాళిబొట్టు నుదుట బొట్టు**

**నీలగిరి వార్త అక్టోబర్ 07 వనపర్తి జిల్లా ప్రతినిధి**



ఈ మూడిటి కోసం ముళ్ళ బంధాన్ని వేసుకొని కన్నవాళ్ళను కాదనుకొని పరిచయం లేని వ్యక్తితో ప్రయాణాన్ని మొదలు పెడుతుంది.ఆ స్త్రీకి దూరం ఎంత ఉందో తెలియదు.తీరం ఎక్కడ చేరాలో తెలియదు.నడి మధ్యన నావా / పడవ లాంటిది ఆమె ప్రయాణం ఉరిశిక్ష పడ్డ ఖైదీల ఊరు దాటాలంటే పర్మిషన్ ఉండాల్సిందే ఒకవేళ వెళ్ళిన బెయిల్ మీద వెళ్లినట్టు వెళ్లి మళ్లీ జైలుకు వచ్చినట్లు టైం కు రావాల్సిందే లక్షలు పోసి శిక్షలు అనుభవించిన ఏకైక వ్యక్తి ఒక స్త్రీ మాత్రమే అనుకుంటా అందుకే ప్రతి ఒక్క స్త్రీనీ మన ఇంటి ఆడపడుచుల గౌరవిద్దాం పూజిద్దాం...

## ఉత్తమ ర్యాంక్ సాధించిన విద్యార్థి

**- ఘనంగా సన్మానించిన ఎమ్మెల్యే**

**తాండూరు, అక్టోబర్ 7 :**





ప్రభుత్వ గురుకులాల్లో చదివి ఈ మధ్యే జరిగిన నీట్ లో ఉత్తమ ర్యాంక్ సాధించి కామినేని మెడికల్ కళాశాలలో ఫ్రీ ఎంబీబీఎస్ సీటు సాధించిన విద్యార్థిని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఘనంగా సన్మానించారు. యాలల మండలం బందమీది పల్లి గ్రామానికి చెందిన బషీరాబాద్ సాక్షి విలేకరి నర్సిములు, పద్మ దంపతుల కొడుకు ఆదిత్య వర్ధన్ ను తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి శాలువ పూల మాలతో ఘనంగా సన్మానించారు. మంగళవారం తాండూరు పట్టణంలోని విద్యార్థి నివాసానికి ఎమ్మెల్యేతో పాటు కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ సంపత్, దారాసింగ్, మురళి కృష్ణ, మాధవ రెడ్డి, బాల్ రెడ్డి , నర్సిములు, చందర్, ఉదయ్ భాస్కర్ గారితో కలిసి వెళ్లారు. ఈ సందర్భంగా ఆదిత్యతో ముచ్చటించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ గురుకులాల్లో నాణ్యమైన విద్య లభిస్తుందని చెప్పడానికి ఆదిత్య సాధించిన ఎంబీబీఎస్ సీటు నిదర్శనం అన్నారు. ఈ సందర్భంగా ఆదిత్య తల్లిదండ్రులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# పల్లెటూరి నేతల్లో అంతర్మథనం?

## పంచాయతా?మండల పరిషతా?

**(చెన్నూరి అన్వేషి) (ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త)**




తెలంగాణలో పంచాయతీ, పరిషత్ ఎన్నికలు ఏక కాలంలో జరగడంతో గ్రామీణ ప్రాంత నాయకులు సందిగ్ధంలో పడ్డారు. ఏకకాలంలో జరిగే ఎన్నికలతో రాజకీయ సమీకరణాలు మారుతాయి. దీని ప్రభావం విజయావకాశాలపై పడుతుంది. దీంతో గ్రామీణ ప్రాంత నాయకులు అంతర్మథనం చెందుతున్నారు. ఒకే నెలలో ఈ రెండు ఎన్నికలకు రాష్ట్ర ఎన్నిక సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. రాష్ట్రంలో 31 జిల్లాల్లోని 565 మండలాల్లో 5,719 ఎంపీటీసీ, 565 జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహిస్తున్నారు. రాష్ట్రంలో 12,733 పంచాయతీలు, 112,288 వార్డుల్లో ఎన్నికలు జరుగుతాయి. పరిషత్ ఎన్నికలు రెండు విడతల్లో, సర్పంచ్ ఎన్నికలు మూడు విడతల్లో నిర్వహణకు ఎన్నికల సంఘం నిర్ణయించింది. ఈ నెలలోనే నామినేషన్ల దాఖలు గడువు కూడా నిర్ణయించారు. స్థానిక ఎన్నికల్లో అన్ని పార్టీలు నిమగ్నమయ్యాయి. మండల పరిషత్ ఎన్నికలు పార్టీ పరంగా, పంచాయతీ ఎన్నికలు పార్టీలకతీతంగా జరుగుతాయి. ఏకకాలంలో ఎన్నికలు జరుగుతుండడంతో కొందరి విజయావకాశాలు తారుమారయ్యే అవకాశాలు లేకపోలేదు. అలాగే ఏకగ్రీవమయ్యే పంచాయతీ సంఖ్య కూడా తగ్గే అవకాశం ఉంటుందని పలువురు పరిశీలకులు భావిస్తున్నారు. అలాగే మండల పరిషత్‌కు పోటీ చేసిన అభ్యర్థులకు పంచాయతీల్లో పోటీ చేసే అవకాశం కూడా కోల్పోతున్నారు. దీంతో ఇటు పరిషత్‌కు పోటీ చేయాలా? అటు పంచాయతీకి పోటీ చేయాలా? అనే సందిగ్ధత కొంత మంది నాయకుల్లో ఉంది.మారనున్నసమీకరణాలు ఎంపీటీసీ అభ్యర్థిగా పోటీ చేసే నేతకు, సర్పంచ్ పదవికి పోటీ చేసే నేతకు మధ్య రాజకీయ సమీకరణాలు వ్యత్యాసం ఉంటుంది. అయితే ఏక కాలంలో పంచాయతీ, పరిషత్ ఎన్నికలు జరగడంతో ఈ సమీకరణాలు మారుతుంటాయి. అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలకు స్థానికసంస్థలకు జరిగే ఎన్నికలకు చాలా తేడా ఉంటుంది. దేశ, రాష్ట్ర రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా ప్రజలు ఓట్లు వేస్తారు.పంచాయతీ, పరిషత్ ఎన్నికల మధ్య చాలా వ్యత్యాసం కూడా ఉంటుంది. పంచాయతీ పూర్తిగా వ్యక్తిగతం, గ్రామంలో నాయకుడి బలాబలాలపై విజయావకాశాలు ఆధారపడి ఉంటాయి. పరిషత్ ఎన్నికలు గ్రామంలో నాయకుడి బలాబలాలతోపాటు పార్టీ మద్దతు కూడా అవసరం ఉంటుంది. అయితే పరిషత్‌కు పోటీ చేస్తే పార్టీ టికెట్ ఇస్తుందా? ఒకవేళ ఇవ్వకపోతే పరిస్థితి ఏమిటి? అనేది కూడా నాయకుల్లో ఉంది. అలాగే మన పార్టీ కి క్షేత్రస్థాయిలో బలం ఎంత ఉంది ? అనేది కూడా అంచనాలు వేసుకుంటున్నారు.ప్రధానంగా వివిధ పార్టీ నాయకులు అనేక మంది గ్రామీణ ప్రాంతాల నుంచి పుట్టుకొచ్చిన వారే! వారంతా తమ గ్రామాల్లో బలం నిరూపించుకోవడం కోసం స్థానిక సంస్థల ఎన్నికలను వేదికగా చేసుకుంటారు. అలాంటప్పుడు ఎవరి సమీకరణాలు వారు చేసుకుంటారు. సర్పంచ్ ఎన్నికల్లో గ్రామ పరిస్థితులను బట్టి ఒక పార్టీ నేతకు వేరొక పార్టీ నేత కూడా మద్దతు ఇచ్చే అవకాశం ఉంటుంది.ఏక కాలంలో పంచాయతీ పరిషత్ జరగడం వల్ల సర్పంచ్ పదవి కోసం గ్రామీణ ప్రాంతాల్లో జరిగే సమీకరణాలు మారిపోతాయి.దీని ప్రభావం ప్రాదేశిక నియోజకవర్గంలో పార్టీలపై ప్రభావం చూపుతుంది. ఈ రెండు ఎన్నికలు ఒకేసారి జరగడంతో ఒకే పార్టీ నుంచి పోటీ చేసిన ఎంపీటీసీ అభ్యర్థి, పంచాయతీ సర్పంచ్ ఎవరి విజయానికి వారు






ప్రయత్నం చేస్తారు. అలాంటప్పుడు వారి మధ్య సమీకరణాలు మారే అవకాశం కూడా లేకపోలేదు. ఇదే విజయావకాశాలను తారుమారు చేస్తోంది.ఏక కాలం ఎన్నికలే ఏకగ్రీవాలకు అడ్డుసాధారణంగా పంచాయతీ సర్పంచ్ పదవి కోసం జరిగే ఎన్నికల్లో ఏకగ్రీవాలు ఎక్కువగా జరుగుతాయి. గతంలో పరిషత్ ఎన్నికలకు, పంచాయతీ ఎన్నికలకు మధ్య కొన్ని నెలలు గ్యాప్ ఉండేది. ఈ సారి రెండు ఎన్నికలు ఏక కాలంగా జరగడంతో ఏకగ్రీవాలకు అడ్డుగా ఉంటుందని పలువురు పరిశీలకులు భావిస్తున్నారు. సాధారణంగా పార్టీలకు అతీతంగా గ్రామంలో ఏకగీవ్రాలు జరుగుతుంటాయి. గ్రామంలో మంచి నాయకుడు, మోతుబరి నాయకుడు, డబ్బులు ఉన్ననాయకుడు ఇలా చాలా మంది సర్పంచ్ పదవులకు పోటీ పడుతుంటారు.అయితే అక్కడ ఎవరికి బలం ఎక్కువగా ఉంటే వారు ఏకగ్రీవం చేసుకోవడం ఆనవాయితీ. ఇలాంటి సందర్భాల్లో ప్రత్యర్థి పార్టీ వారు కూడా వ్యతిరేకించరు. అలాంటప్పుడు ఏకగ్రీవ పంచాయతీలు ఎక్కువగా ఉంటాయి. ఏక కాలంలో ఎన్నికలు జరిగినప్పుడు సమీకరణాలు మారిపోతాయి. ఎంపీటీసీ అభ్యర్థికి మద్దతు ఇస్తే సర్పంచ్ పదవి ఏకగ్రీవం చేస్తామన్న మెలిక పెడితే ఎవరు పార్టీని వారు కాపాడుకుంటారు. ఇదే ఏకగ్రీవాలకు అడ్డు కలుగుతుంది.

# దళిత నాయకుల గౌరవం దెబ్బతీసే వ్యాఖ్యలు అసహ్యం ఎమ్మార్పీఎస్ హెచ్చరిక

- మాదిగ వర్గాన్ని అవమానించిన పొన్నం ప్రభాకర్ వెంటనే క్షమాపణ చెప్పాలి
- మంత్రిగా మారిన తర్వాత అహంకారం మొదలైందని విమర్శ
- ప్రజలే సమాధానం చెబుతారని హెచ్చరిక
- అడ్లూరి లక్ష్మణ్‌పై వ్యాఖ్యలు దళితుల గౌరవానికి మచ్చ ఎమ్మార్పీఎస్ ఆగ్రహం
- ఎమ్మార్పీఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు గద్దల సుకుమార్

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి సెప్టెంబర్ 07**



మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కు మాదిగ సామాజిక వర్గానికి తక్షణమే క్షమాపణ చెప్పాలి ఎమ్మార్పీఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు గద్దెల సుకుమార్ మాదిగ మంగళవారం రోజున ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర బీసీ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ తన సహచర మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌పై దున్నపోతు అంటూ చేసిన వ్యాఖ్యలు తీవ్ర ఆవేదన కలిగించాయని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ను అంటే యావత్ మాదిగ సామాజిక వర్గాన్ని అవమానించినట్టేనని గద్దల సుకుమార్ తీవ్రంగా విమర్శించారు హుస్నాబాద్ నియోజకవర్గంలో బహుజనులంతా ఏకమై పొన్నం ప్రభాకర్‌ను బీసీ బిడ్డ అంటూ గెలిపించారని మంత్రి అయ్యాక ఆయనలో దొరల పొకడలు మొదలయ్యాయని మండిపడ్డారు ఒక దళిత మాదిగ సామాజిక వర్గానికి చెందిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ను దూషించడం అవమానకరమైన పదజాలంతో మాట్లాడడం మాదిగ వర్గం గౌరవానికి భంగం కలిగించే చర్యగా ఆయన పేర్కొన్నారు ఎల్కతుర్తి జంక్షన్‌లో సెంట్రల్ లైట్స్ ను ప్రారంభోత్సవానికి వచ్చినప్పుడు అక్కడ ఉన్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల కూడా వేయకుండా వెళ్లిపోవడం పొన్నం ప్రభాకర్ అసలు స్వరూపాన్ని బహిర్గతం చేసిందని సుకుమార్ విమర్శించారు అధికారంలోకి వచ్చిన వెంటనే అహంకారం మొదలైందా? దళిత నాయకులను అవమానించడం ద్వారా ఏ సందేశం ఇవ్వాలనుకుంటున్నారు? అని ప్రశ్నించారు మంత్రి పొన్నం ప్రభాకర్ వెంటనే అడ్లూరి లక్ష్మణ్‌కి యావత్ మాదిగ సామాజిక వర్గానికి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు లేనిపక్షంలో ఎమ్మార్పీఎస్ మరియు మాదిగ సంఘాలు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతాయని హెచ్చరించారు సమాజంలో ఐక్యతను దెబ్బతీసే వ్యాఖ్యలు మంత్రికి తగవని ప్రజల ఆశయాలను అవమానించే విధంగా ప్రవర్తిస్తే భవిష్యత్తులో హుస్నాబాద్ నియోజకవర్గం లో ఉండే దళిత బిడ్డలు ప్రజలే సమాధానం చెబుతారని గద్దల సుకుమార్ తీవ్ర హెచ్చరిక జారీ చేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ అడ్డురి అనిల్ మాదిగ కో కన్వీనర్ బొంకూరి కార్తీక్ మాదిగ చింతలపల్లి ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు అడ్డూరి శ్రీకాంత్ మాదిగ ఉపాధ్యక్షులు శనగరపు వంశీ క్రిష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మారపాక చోక్కయ్య మాదిగ భవన నిర్మాణాల కార్మిక శాఖ మండల అధ్యక్షులు దళితరత్న రేణి కుంట్ల సాంబయ్య మాదిగ చిలుముల రమేష్ మాదిగ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# డబుల్ బెడ్‌రూమ్ లబ్ధిదారులపై ఆర్‌డబ్ల్యూఏ భారం: ప్రభుత్వం స్పందించకుంటే తీవ్ర పోరాటం - జేఏసీ హెచ్చరిక

**మల్కాజ్గిరి, నీలగిరి వార్త అక్టోబర్ 7, 2025:**

అహ్మద్‌గూడ డబుల్ బెడ్‌రూమ్ (బిబిఆర్) లబ్ధిదారులు రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (ఆర్‌డబ్ల్యూఏ) నిర్వహణ భారంతో అసంతృప్తి వ్యక్తం చేస్తూ, ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకోకపోతే తీవ్ర ఆందోళనలకు దిగుతామని డబుల్ బెడ్‌రూమ్ జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) హెచ్చరించింది.ఇటీవల జిల్లా కలెక్టర్ డబుల్ బెడ్‌రూమ్ కాలనీని సందర్శించి, 18 సమస్యలను గుర్తించి, వాటిని త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అయితే, లబ్ధిదారుల ఆశలు నీరుగారాయి. ఆర్‌డబ్ల్యూఏ ఎన్నికల్లో సుమారు 10 లక్షల రూపాయల ప్రజాధనం దుర్వినియోగమైనట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. ప్రస్తుతం సెంట్రల్ కమిటీ ఎన్నికల పేరుతో ఆర్‌డబ్ల్యూఏ రెండు పత్రాలను విడుదల చేసింది. ఇందులో భూగర్భ డ్రైనేజీ, మంచినీటి పైప్‌లైన్ మరమ్మతులు, స్ట్రీట్ లైట్ల కరెంట్ బిల్లులు, పార్క్ నిర్వహణ, ఎస్‌టిపి మెయింటెనెన్స్, ఏఎంసి వంటి ఖర్చులు ఉన్నాయి. ఈ ఖర్చులను లబ్ధిదారులపై విధిస్తే, ప్రతి కుటుంబానికి నెలకు రూ.3,000 నుంచి రూ.5,000 వరకు ఆర్థిక భారం పడనుంది.ఈ అన్యాయానికి వ్యతిరేకంగా జేఏసీ నాయకులు బేగంపేట్‌లోని సీఎం క్యాంపు కార్యాలయం వద్ద ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. హౌసింగ్ మరియు సిడిఎంఏ అధికారులు లబ్ధిదారుల ఫిర్యాదులను పరిశీలించి, సమాధానం ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 23 బ్లాక్ నుంచి పెంటయ్య, 19 బ్లాక్ నుంచి నర్సింగరావు, 2 బ్లాక్ నుంచి సందీప్, తదితర బ్లాక్ ప్రెసిడెంట్లు పాల్గొన్నారు."ఆర్‌డబ్ల్యూఏ విధానాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోకపోతే, మేడ్చల్ జిల్లాలోని అన్ని డబుల్ బెడ్‌రూమ్ లబ్ధిదారులతో కలిసి తీవ్ర పోరాటం చేస్తాము. ప్రజల హక్కులను కాపాడేందుకు ఐక్యంగా నిలబడతాము" అని జేఏసీ నాయకులు పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి, లబ్ధిదారుల సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.



# దేవరకొండ పురపాలక లో ఆదికవి వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పురపాలక సంఘం నందు ఆదికవి వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా వాల్మీకి చిత్రపటానికి మునిసిపల్ కమీషనర్ వై. సుదర్శన్ పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో మునిసిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ రాజు, మేనేజర్ రాకేష్, సెక్షన్ అధికారులు, వార్డు ఆఫీసర్స్, సిబ్బంది పాల్గొన్నారు.




# జడ్పిటిసి టికెట్ ఇవ్వాలని మండల పార్టీ అధ్యక్షులు జయపాల్ రెడ్డి ని కోరిన జిల్లేపల్లి వెంకటేశ్వర్లు

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: అక్టోబర్ 7**

మునగాల:మండలపరిధిలో తాడువాయిగ్రామానికి చెందిన జిల్లేపల్లి వెంకటేశ్వర్లు మునగాల రిజర్వుడు ఎస్సి జడ్పిటిసి గా అభ్యర్థిస్తున్నానని వారు తెలిపారు. మునగాల మండల కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శిగా గత 14 సంవత్సరాలు బాధ్యతలు నిర్వహిస్తూ ప్రతి గ్రామంలో గ్రామ శాఖను ఏర్పాటు చేసి పార్టీ కొరకు పనిచేస్తున్న నాకు మునగాల మండల కేంద్రమైన జెడ్పిటిసి అవకాశం కల్పించాలని మునగాల మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి గారికి దరఖాస్తు చేయడం జరిగింది. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో పార్టీ కార్యక్రమాలను ఫోన్లో ద్వారా పార్టీ కార్యక్రమాల గురించి వివరిస్తూ సోషల్ మీడియా ద్వారా తెలియజేస్తూ నిరంతరం పార్టీ కోసం శ్రమిస్తున్న నాకు జడ్పిటిసి అవకాశం కల్పించాలని కోరారు.నిబద్ధతతో పార్టీకి కట్టుబడి ఉండి జర్నలిస్టుగా మండల ప్రజలకు అందరికి అందుబాటులో ఉంటూ రాష్ట్రమంత్రివర్యులు కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఆదే అనుసారం కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డి లక్ష్యానికి అనుగుణంగా మండలంలోని ప్రతి గ్రామంలో పార్టీ ఎదుగుదలకు కృషి చేసినటువంటి నాకు జడ్పిటిసి అవకాశం కల్పించాలని కోరారు.

ఈకార్యక్రమంలో కోదాడ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు, లక్ష్మీనారాయణ, చిన్న కోట ప్రవీణ్, వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.



# ఎన్ఆర్ఐ లలో మోడీ పట్ల వ్యతిరేకత కాంగ్రెస్ కు అండగా నిలుస్తున్న ఎన్ఆర్ఐ లు: మధుయాష్కిగౌడ్

- న్యూ జెర్సీలో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి ఉత్సవాలు..
- ముఖ్య అతిథి గా హాజరైన మధుయాష్కిగౌడ్
- మధుయాష్కిగౌడ్ సమక్షంలో ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ లో పలువురు ఎన్ఆర్ఐ ల చేరిక..

**హైదరాబాద్ నీలగిరి వార్త (అక్టోబర్7):**

అమెరికాలోని న్యూ జెర్సీ చాప్టర్ ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రదీప్ కొటారి, ఇన్చార్జి హార్వేష్ ఠాకూర్ గార్ల ఆధ్వర్యంలో నిర్వహించిన మహాత్మా గాంధీ జయంతి ఉత్సవాలకు టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సదరు వేడుకలకు మధుయాష్కి కి.. ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ ప్రతినిధులు ఘనంగా స్వాగతం పలికారు. తాను అమెరికాలో నివాసం ఉన్నప్పటి స్నేహితులు, శ్రేయోభిలాషులు అందరూ పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. మధుయాష్కి తో తమకున్న అనుబంధాన్ని, ఆత్మీయతను పంచుకున్నారు. న్యూ జెర్సీ చాప్టర్ ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ ఆవిర్భావం సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో.. ఐఓసీ లో పలువురు ఎన్ఆర్ఐ లు చేరారు. ముఖ్యంగా గుజరాత్ రాష్ట్ర చెందిన పలువురు ఎన్నారైలు ఐఓసీలో చేరారు. వారికి మధుయాష్కి కండువాలు కప్పి ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ లోకి సాదరంగా ఆహ్వానించారు. అంతేకాకుండా ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ లో కార్యవర్గ ప్రతినిధులకు ఈ సందర్భంగా నియామక పత్రాలను అందజేశారు.

ఈ సందర్భంగా మధుయాష్కి మాట్లాడుతూ.. ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ లో చేరేందుకు చాలా మంది ఎన్నారైలు ఎంతో ఆసక్తి చూపుతున్నారన్నారు. మోడీ ప్రభుత్వం పై ఎన్నారై ల నుంచి వ్యతిరేకత ఏర్పడిందన్నారు. మహాత్మా గాంధీ, సర్దార్ వల్లభాయ్ పటేల్ పుట్టిన గడ్డ అయిన గుజరాత్ రాష్ట్రానికి చెందిన ఎన్నారైలు.. మోడీ – బిజెపి ప్రభుత్వ నిజ స్వరూపం తెలుసుకుని కాంగ్రెస్ వైపు ఆకర్షితులైతున్నారన్నారు. విదేశాంగ విధానంలోనూ మోడీ ప్రభుత్వం విఫలమైందని, పబ్లిసిటీ స్టంట్ తప్ప మోడీ అమెరికాతో వాణిజ్య విధానాల లో




వైఫల్యం చెందారన్నారు. అడ్డగోలు టారిఫ్ లతో భారత వ్యాపార రంగం పై ప్రభావం పడుతున్నప్పటికీ.. ట్రంప్ తన మిత్రుడే నన్న మోడీ మాత్రం నోరు మెదపటం లేదన్నారు. భిన్నత్వంలో ఏకత్వం, లౌకిక, ప్రజాస్వామ్య దేశంగా మహాత్మా గాంధీ, పటేల్ గార్లు కోరుకున్న తీరుకు విరుద్ధంగా మోడీ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. భారత్ జోడోయాత్ర, ఓటర్ అధికార్ యాత్ర తదితర కార్యక్రమాలతో మోడీ ప్రభుత్వం చేపడుతున్న రాజ్యాంగ విలువల ధ్వంసం పై.. రాహుల్ గాంధీ గారు పోరాడుతున్న తీరు మీ అందరికీ తెలిసిందేనన్నారు. దేశంలో ప్రజాస్వామ్య, రాజ్యాంగ రక్షణ కోసం రాహుల్ గాంధీ గారి నాయకత్వంలో చేపడుతున్న పోరాటంలో ఎన్నారైల మద్దతు కాంగ్రెస్ కు ఎంతో అవసరమన్నారు. ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ బలోపేతానికి శ్యామ్ పిట్రోడ గారు, ప్రదీప్ కొఠారి గార్ల చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఐఓసీ తెలంగాణ చాప్టర్ ప్రెసిడెంట్ రాజేశ్వర్ గంగసాని, ఐఓసీ యూఎస్ఏ వైస్ ప్రెసిడెంట్ బాల్దేవ్ రంధ్వ గారు, రామ్ గడుల, ఐఓసీ తెలంగాణ జనరల్ సెక్రటరీ సుధీర్ బండిగారి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రం వానాకాలం సీజన్‌లో చరిత్రాత్మక రికార్డు సృష్టించబోతోంది

- వానాకాలం ధాన్యం కొనుగోలుపై ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష
- ఈ కారు సాగు ఆధారంగా రాష్ట్రానికి 148 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి
- ఇది భారతదేశ చరిత్రలోనే ఒక సరికొత్త రికార్డు అవుతుంది

**(ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త)**

వానాకాలం ధాన్యం కొనుగోలు ఏర్పాట్లపై నీటిపారుదల శాఖామంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం పౌర సరఫరాల కమీషనర్ స్టీఫెన్ రవీంద్ర, డైరెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా సాగు పరిస్థితులు, దిగుబడి అంచనాలు, కొనుగోలు కేంద్రాల ఏర్పాట్లు, రైతులకు చెల్లింపుల సమయపాలన వంటి అంశాలపై సమగ్ర చర్చ జరిగింది. సమావేశంలో ఉత్తమ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వానాకాలం సీజన్‌లో చరిత్రాత్మక రికార్డు సృష్టించబోతోందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ సీజన్‌లో 67.57 లక్షల ఎకరాల్లో ధాన్యం సాగు జరిగిందని అన్నారు. అందులో 40.75 లక్షల ఎకరాల్లో సన్నాలు, 26.82 లక్షల ఎకరాల్లో దొడ్డు వడ్ల సాగు నమోదైందని వివరించారు. ఈ సాగు ఆధారంగా రాష్ట్రానికి 148 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి రానుందని అంచనా వేశారు. ఇది భారతదేశ చరిత్రలోనే ఒక సరికొత్త రికార్డు అవుతుందని ఆయన స్పష్టం చేశారు.

ఈ నేపథ్యంలో ప్రభుత్వం 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు సిద్ధమవుతోందని, ఇప్పటికే సంబంధిత పౌర సరఫరాల శాఖ, మార్కెటింగ్ శాఖ, సహకార సంఘాలు, ఇతర సంస్థలను ఏర్పాటు చేసినట్టు మంత్రి తెలిపారు.తెలంగాణ రైతాంగం ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ ఇంత పెద్ద ఎత్తున ఉత్పత్తి సాధించడం గర్వకారణమని ఆయన ప్రశంసించారు. ధాన్యం రకానుసారం సన్నాలు 90.46 లక్షల మెట్రిక్ టన్నులు, దొడ్డు వడ్లు 57.84 లక్షల మెట్రిక్ టన్నులు లభించనున్నాయని చెప్పారు. ఈ సంఖ్యలు తెలంగాణ ఆవిర్భావం తరువాత అత్యధిక ఉత్పత్తిగా నమోదవుతాయని, రైతులు కష్టపడి సాధించిన ఈ విజయానికి రాష్ట్ర ప్రభుత్వం గర్వపడుతోందని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.ధాన్యం కొనుగోలుకు సంబంధించిన వ్యయంపై మంత్రి వివరించారు. కనిష్ట మద్దతు ధర కింద రైతులకు చెల్లించడానికి సుమారు రు 21,112 కోట్లు అవసరమవుతాయని, ఈ మొత్తంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం చెల్లించాల్సిన రు 6,500 కోట్లు తక్షణమే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రైతులకు చెల్లింపుల్లో జాప్యం జరగకుండా ఉండటానికి రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర ప్రణాళిక రూపొందించినట్టు ఆయన తెలిపారు.అంతేకాకుండా,



వానాకాలం సన్నాలు పండించిన రైతులకు ప్రతి క్వింటాల్‌పై రు 500 బోనస్ అందజేయనున్నట్టు మంత్రి ప్రకటించారు. అలాగే యాసంగి పంటలకు బోనస్ చెల్లింపుల కోసం సుమారు రు 3,159 కోట్లు అవసరమవుతాయని వివరించారు. ఈ బోనస్ పథకం ద్వారా రైతులు మరింత ఉత్సాహంగా పంట ఉత్పత్తి పెంచుతారని ఆయన అభిప్రాయపడ్డారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కలిసోచ్చే శక్తులతో పనిచేస్తాం

## మల్లు నాగార్జున రెడ్డి సిపిఐ ఎం పార్టీ జిల్లాకార్యదర్శి

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: అక్టోబర్ 07**

మునగాల:స్థానికసంస్థలఎన్నికల్లో కలిసోచ్చే శక్తులతో పనిచేస్తామని పనిచేస్తామని సిపిఐఎం జిల్లాకార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి అన్నారు, మంగళవారం సిపిఐఎం మండల కమిటీ సమావేశం సిపిఐఎం పార్టీ సీనియర్ నాయకులు చందా చంద్రయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి పాల్గొని మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నీతినిజాయితీగాపనిచేసే వాళ్లను స్థానిక సంస్థల ఎన్నికల్లో బలపర్చి గెలిపించాలనిఅన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే యోచనను సిపిఐఎం స్వాగతిస్తుందన్నారు.ప్రజాస్వామ్య హక్కులను రాజ్యాంగ హక్కులను బిజెపి హరిస్తోందని ఈస్థానిక సంస్థల ఎన్నికలో బిజెపిని ఓడించాలని కోరారు.

ఈకార్యక్రమంలో సిపిఎం పార్టీ రాష్ట్రకమిటీసభ్యులు నెమ్మది వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు, సిపిఎం పార్టీమండలకార్యదర్శి బుర్రి శ్రీరాములు,పార్టీజిల్లాకమిటీ సభ్యులు జె విజయలక్ష్మి, షేక్ సైదా,బచ్చలకూర స్వరాజ్యం, మండలకమిటీసభ్యులు వీ వెంకన్న, డి స్టాలిన్ రెడ్డి, ఎస్ పిచ్చయ్య, బి ఉపేందర్, జె కొండారెడ్డి,డి జ్యోతి,వెంకట కోటమ్మ, బ్రహ్మం, ఎం గోపయ్య, ఎస్ నరసయ్య, మల్లారెడ్డి, లింగయ్య,తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ భూమిలోపాగా ప్రభుత్వ భూమిలో అడ్డగోలుగా క్రమనిర్మాణాలు... పట్టించుకోని రెవెన్యూ అధికారులు

- రెవెన్యూ అధికారుల కనుసన్నల్లోనే అక్రమ నిర్మాణాలంటూ విమర్శల వెల్లువ

**నీలగిరి వార్త ప్రతినిధి ( టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మండల పరిధిలోని సర్వే నంబర్ 120/1 ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి,సర్వే నంబర్ 120/1 ప్రభుత్వ భూమిలో ఎటువంటి నిర్మాణాలు చేపట్టరాదు,కోర్ట్ ఆర్డర్ పేరుతో కబ్జాదారులు జోరుగా అక్రమనిర్మాణాలు సాగిస్తున్న రెవెన్యూ అధికారులు సంబంధం లేనట్లుగా వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తుంది, అక్రమ సంపాదనకు అలవాటు పడ్డ రెవెన్యూ అధికారులు కబ్జాదారులకు సహకరిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి, సామాన్యుడు 60 గజాల స్థలంలో ఉండడానికి ఇల్లు నిర్మిస్తే హడావిడి చేస్తూ కూల్చివేస్తున్న రెవెన్యూ అధికారులు 5 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమించి 50 రూములకు పైగా నిర్మించిన అధికారులు సంబంధం లేనట్లుగా వ్యవహరించడం పలు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.



# విజయదశమి శుభాకాంక్షలతో మల్లా రెడ్డి గారిని ఘనంగా సన్మానించిన పుప్పాల భాస్కర్

**నీలగిరి వార్త ప్రతినిధి ( టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**



విజయదశమి పర్వదినం సందర్భంగా మాజీ మంత్రి, మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యే చామకూర మల్లా రెడ్డి ని మరియు మేడ్చల్ పార్టీ ఇంచార్జి మహేందర్ రెడ్డి ని జిహెచ్ఎంసి డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ మర్యాదపూర్వకంగా కలిసి, శాలువా కప్పి ఘనంగా సన్మానించి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పుప్పాల భాస్కర్ మాట్లాడుతూ, చెడుపై మంచి గెలిచిన దసరా పర్వదినం ప్రతి ఒక్కరి జీవితాల్లో విజయాన్ని, ఆనందాన్ని, సంతోషాన్ని నింపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రవి కాంత్ గారు పందిరి యాదగిరి గారు శౌరి గారు జనార్దన్ గారు స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ ని కలిసిన కుత్బుల్లాపూర్ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ

**నీలగిరి వార్త ప్రతినిధి ( టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ పుట్టినరోజు పర్వదిన సందర్భంగా మరియు విదేశీ పర్యటన ముగించుకుని హైదరాబాద్ నందినగర్ నివాసం చేరుకున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేటిఆర్ శాలువాతో సత్కరించి శు భాకాంక్షలు తెలియజేశారు.

## శ్రీ మహర్షి వాల్మీకి జయంతిని పురస్కరించుకుని వికారాబాద్ జిల్లా పోలీసు కార్యాలయంలో ఘన నివాళులు జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి, ఐపీఎస్

**నీల గిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

శ్రీ మహర్షి వాల్మీకి జయంతిని పురస్కరించుకొని, ఈ రోజు వికారాబాద్ జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసు ఎస్పీ కె.నారాయణ రెడ్డి, ఐపీఎస్ ముఖ్య అతిథిగా పాల్గొని, మహర్షి వాల్మీకి గారి చిత్రపటానికి పూలమాల వేసి ప్రత్యేక నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, శ్రీ మహర్షి వాల్మీకి కేవలం ఒక కవి మాత్రమే కాదని, ఆయన ఒక యుగ పురుషుడని కొనియాడారు. "ఆది కవిగా ప్రసిద్ధి చెందిన మహర్షి వాల్మీకి రచించిన 'రామాయణం' కేవలం ఒక ఇతిహాసం కాదు, అది సత్యం, నీతి, ధర్మం, కర్తవ్యం వంటి మానవ విలువలకు అద్దం పడుతుంది. ఈ పవిత్ర గ్రంథం అనాదిగా సమాజంలో సత్యం, న్యాయం, సమానత్వం స్థాపనకు ప్రేరణగా నిలుస్తుంది," అని తెలిపినారు.ప్రజలకు సేవ చేస్తూ బాధ్యతాయుతమైన జీవనం గడపడానికి, నిస్వార్థ సేవకు వాల్మీకి మహర్షి ఆశయాలే మనకు మార్గదర్శకమని ఎస్పీ తెలిపినారు. "ఈ నివాళి కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ బి.రాములు నాయక్ , ఏ వో ఖాజ ఖాయిమోద్దీన్ , స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ డి.వి.పి. రాజు , ఆర్ఐ లు డేవిడ్, అంజాత్ పాషా తో పాటు పలువురు ఎస్సైలు, పోలీసు సిబ్బంది మరియు కార్యాలయ అధికారులు, తదితరులు పాల్గొని నివాళులర్పించారు.



## "అన్న నగర్" నిలబెట్టింది గోపన్ననే సునితమ్మ గెలుపుతో జూబ్లీహిల్స్ లో మళ్లీ గులాబీ జెండా ఎగురాలి

### - బోరబండ డివిజన్ ఇంచార్జ్, బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీతా గోపీనాథ్

**నీలగిరి వార్త ప్రతినిధి ( టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

జూబ్లీహిల్స్ నియోజకవర్గం బోరబండ డివిజన్లో అన్నా నగర్ లో బిఆర్ఎస్ ఎల్పీ విప్,కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ , బిఆర్ఎస్ జూబ్లీహిల్స్ అభ్యర్థి మాగంటి సునీతా గోపీనాథ్ తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని ప్రజల సంక్షేమం, అభివృద్ధికి గోపీనాథ్ గారు చేసిన సేవలను ప్రజలు స్మరించుకున్నారు. అదేవిధంగా మరోమారు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ప్రజలను నయవంచన చేసేందుకు ప్రచారం పేరుతో తిరుగుతున్న కాంగ్రెస్ నాయకులకు "బాకీ కార్డు" చూపించి ఆరు గ్యారంటీల అమలుపై నిలదీయాలన్నారు.అనంతరం వారు మాట్లాడుతూ..."అన్నా నగర్" బస్తీని నిలబెట్టింది గోపన్ననే..... సునితమ్మ గెలుపుతో జూబ్లీహిల్స్ లో మళ్లీ గులాబీ జెండా ఎగురాలన్నారు. 2023 శాసనసభ ఎన్నికల్లో అబద్ధపు హామీలతో తెలంగాణ ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ, మరో మారు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో అభివృద్ధి జపం పటిస్తూ మరో మారు ప్రజలను నయవంచనకు గురి చేస్తుందని, కాంగ్రెస్ నాయకుల దొంగ మాటలను ప్రజలు నమ్మవద్దని జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రజలు అప్రమత్తంగా ఉండి సునితమ్మ గెలిపించుకున్నప్పుడే నియోజకవర్గం లోని ప్రతి పేదవారికి సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు.ఈ ప్రచార కార్యక్రమంలో మాగంటి గోపీనాథ్ కుమారుడు మాగంటి వాత్సల్యనాథ్, బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు క్రిష్ణ మోహన్, స్థానిక బిఆర్ఎస్ నాయకులు విజయ్ కుమార్, వసంత రావు, మహిళా నాయకురాల్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## త్రిపుర ల్యాండ్ మార్క్ || లో బి టి రోడ్డు ప్రారంభోత్సవం లో పాల్గొన్న మాజీ టిపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి

**నీలగిరి వార్త ప్రతినిధి ( టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

ఈరోజు దుండిగల్ మున్సిపాలిటీ, బౌరంపేట్ విలేజ్, త్రిపుర ల్యాండ్ మార్క్ %శ్రీశ్రీ% లో ఎన్నో సంవత్సరాలుగా కాలనీవాసులు ఇబ్బంది పడుతున్న ప్రధాన సమస్య వర్షాకాలంలో వరద నీటితో అక్కడ చాలా నివాస గృహాలు నీటమునగడం జరుగుతుంది. ఈ సమస్యని స్థానిక కాలనీవాసులు మాజీ టిపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి దృష్టికి తీసుకురాగా వారు వెంటనే అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించి దానికి పరిష్కార మార్గంగా కాలనీ నుంచి బయటకు నాలా పైప్లైన్ ద్వారా వరద నీటిని మళ్లించాలని అధికారులకు తెలపగా దీనికి పరిష్కార మార్గంగా మంగళవారం కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హనుమంత్ రెడ్డి తో కలిసి పనులను పమాజీ టిపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, కాలనీ ప్రెసిడెంట్ బాల్ రెడ్డి, బౌరంపేట్ మాజీ సర్పంచ్ మిద్దెల యాదిరెడ్డి, దుండిగల్ మాజీ సర్పంచ్ కావలి గణేష్, బహుదూర్ పల్లి మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, సీనియర్ నాయకులు ముత్యం రెడ్డి, జక్కుల మల్లేష్, ఆర్కల విజయ్ గౌడ్, రాష్ట్ర ఒబిసి జాయింట్ కోఆర్డినేటర్ గడ్డమీద భరత్ గౌడ్, దుండిగల్ మున్సిపాలిటీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు సురేష్, మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీలోకి పెద్ద ఎత్తున చేరికలు

**తాండూరు, అక్టోబర్ 7 నీలగిరి వార్త :**

కాంగ్రెస్ పార్టీలోకి పెద్ద ఎత్తున బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు చేరారు. మంగళవారం తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సమక్షంలో తాండూరు మండలం చెన్గేష్ పూర్, కోనాపూర్ గ్రామాల నుండి బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి దాదాపు 200 మంది నాయకులు, కార్యకర్తలు చేరారు. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.



## నియోజకవర్గం అభివృద్ధి, ప్రజల సంక్షేమమే నా లక్ష్యం కూన శ్రీశైలం గౌడ్

**నీలగిరి వార్త ప్రతినిధి ( టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లిమాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద పలు సమస్యలతో వచ్చిన నియోజకవర్గం ప్రజలను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు..అనంతరం పలు ఆహ్వానాలను స్వీకరించి సానుకూలంగా స్పందించారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అభివృద్ధి, ప్రజల సంక్షేమం, ఉపాధి కల్పన వంటి వాటిపై ఇంచార్జి మంత్రివర్యులు శ్రీ దుద్దిళ్ళ శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లిన వెంటనే సానుకూలంగా స్పందించారాని తెలిపారు..ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ఈ ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని.. తెలంగాణ రాష్ట్ర ప్రజల శ్రేయస్సే రాష్ట్రా ముఖ్యమంత్రి గారి దృఢ సంకల్పం అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ప్రజలు, పార్టీ శ్రేణులు, మహిళలు, యువకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.



## జస్టిస్ కొండా మాధవ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొత్తగా ఐదు స్వచ్ఛ ట్రక్ లు ప్రారంభం

### చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి జెండా ఊపిరి ప్రారంభించారు

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

చేవెళ్ల ఎం.పి. కొండా విశ్వేశ్వర్ రెడ్డి జెండా ఊపి వికారాబాద్ పట్టణంలో కొత్తగా ఐదు స్వచ్ఛ ట్రక్కులు ప్రారంభించినారు. జస్టిస్ కొండా మాధవరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంలో ప్రస్తుతం 11 మండలాలలో ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న మరుగుదొడ్లను శుభ్రంగా ఉంచడానికి 11 స్వచ్ఛ ట్రక్కులు పనిచేస్తున్నాయి, అదనంగా కొత్తగా 5 స్వచ్ఛ ట్రక్కులు ప్రారంభించడంతో మొత్తం కలిపి 16 స్వరచ ట్రక్కులు 16 మండలాలలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలలో మరుగుదొడ్లను శుభ్రంగా ఉంచనున్నాయి. పేద విద్యార్థులు చదువుకునే ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్లు శుభ్రంగా ఉండడానికి గత పది సంవత్సరాల నుండి స్వచ్ఛ ట్రక్కులు పనిచేస్తున్నాయని, చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో ఉన్న అన్ని మండలాలలో అన్ని పాఠశాలల్లో ఉన్న మరుగుదొడ్లను శుభ్రంగా ఉంచడమే తమ లక్ష్యమని ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఈ సందర్భంగా చెప్పారు. స్వచ్ఛ ట్రక్కులు ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న మరుగుదొడ్లను శుభ్రంగా ఉంచడమే కాకుండా స్థానిక యువతకు ఉద్యోగ అవకాశం కూడా కల్పిస్తున్నట్టు చెప్పారు. ఒక్కొక్క స్వచ్ఛ ట్రక్కు 30 స్కూళ్లు, మొత్తంగా ఈ 16 స్వచ్ఛ ట్రక్కులు 330 ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్లను శుభ్రంగా ఉంచనున్నాయి.




## వాల్మీకి జయంతి వేడుకలు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించారు

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

మంగళవారం మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా జిల్లా కలెక్టరెట్ కార్యాలయంలో వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్.. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ "మహర్షి వాల్మీకి మన దేశానికి ఆదర్శప్రాయమైన కవి, ఆధ్యాత్మిక గురువుగా నిలిచారు. ఆయన రామాయణాన్ని రచించి సత్యం, ధర్మం, న్యాయం, నిష్కామ సేవ వంటి విలువలను సమాజానికి చాటిచెప్పారు.ఆయన చూపిన మార్గంలో నడిచి ప్రతి ఒక్కరూ నిజాయితీ, నిబద్ధతతో ఉండాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ హార్స్ చౌదరి, డి ఆర్ ఓ మంగీ లాల్, బి సి వెల్ఫేర్ అధికారి మాధవ రెడ్డి, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## దత్తాత్రేయ స్వామి కరుణా కటాక్షాలతో సర్వం సుభిక్షంగా ఉండాలి

### - మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వర్త్య విఠల్ నాయక్

**తాండూరు, అక్టోబర్ 7 :**

శ్రీదత్తాత్రేయు ని కరుణా కటాక్షాలతో సర్వం సుభిక్షంగా ఉండాలని తాండూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వర్త్య విఠల్ నాయక్ పేర్కొన్నారు. మంగళవారం గురుపౌర్ణమి సందర్భంగా ఘాన్ గాపూర్ లో వెలిసిన శ్రీ దత్తాత్రేయ స్వామి ఆలయంలో మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ,మాజీ ఎమ్మెల్యే హనుమంతరావు తోకలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించు కున్నారు. ఆలయ ప్రధానార్చకులు వేదమంత్రోచ్చారణల తో ఆశీర్వదించి మరేన్నో ఉత్తమ పదవులు చేపట్టాలని మనసారా ఆశీర్వదించి తీర్థ ప్రసాదా లను అందజేస్తూ ఘనంగా సన్మానించారు.

పౌర్ణమి సందర్భంగా ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్నసమర్పణ నిర్వహించారు .ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వర్త్య విఠల్ నాయక్ మాట్లాడుతూ పౌర్ణమి పురష్కరించుకొని అన్నసమర్పణ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. అన్ని దానాలకన్నా అన్నసమర్పణ గొప్పదన్నారు. అన్నం పరబ్రహ్మ స్వరూపమన్నారు.ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని అలవర్చు కోవాలని సూచించారు. ప్రతి నెల పౌర్ణమి రోజు శ్రీ దత్తాత్రేయ స్వామిని దర్శించుకో వడం జరుగుతుందని వెల్లడించారు.ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో ఆలయ పూజారులు భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



## డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులను ఇబ్బంది పెడుతున్న యంత్రాంగం

### ప్రభుత్వం ఆర్డబ్ల్యూఏ వెనక్కి తీసుకోకపోతే పోరాటం సాగిస్తాము: డబుల్ బెడ్ రూమ్ జేఏసీ

**మల్కాజ్గిరి నీలగిరి వార్త అక్టోబర్ 7, 2025:**

గత కొన్ని రోజుల క్రితం అహ్మద్‌గూడ డబుల్ బెడ్ రూమ్ (బి బి ఆర్) లను సందర్శించిన జిల్లా కలెక్టర్‌గారు 18 సమస్యలను గుర్తించి, వాటిని త్వరగా పరిష్కరిస్తానని వాగ్దానం చేశారు. కానీ, ప్రజలు ఆశించిన ఆశలకు వీరికి మిగిలింది కన్నీరే. ఆర్డబ్ల్యూఏ (రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్) ఎలక్షన్లు నిర్వహించి సుమారు 10 లక్షల ప్రజాధనం దుర్వినియోగమైంది. ఇప్పుడు సెంట్రల్ కమిటీ ఎలక్షన్లు అంటూ ఆర్డబ్ల్యూఏ సంబంధించి రెండు పేపర్లు రిలీజ్ చేశారు. వాటిలో భూగర్భ డ్రైనేజ్ సిస్టమ్, మంచినీటి పైపుల మరమ్మత్తు–నిర్వహణ, స్ట్రీట్ లైట్స్ కరెంట్ బిల్లు, పార్క్ మెయింటెనెన్స్, ఎస్ టి పి మెయింటెనెన్స్ మరియు ఏఎంసి లు ఉన్నాయి. ఇవి ప్రజలపై విధించితే, ప్రతి లబ్ధిదారునికి నెలకు 3,000 నుంచి 5,000 రూపాయల వరకు భారం పడుతుంది.

ఈ అన్యాయానికి వ్యతిరేకంగా డబుల్ బెడ్ రూమ్ జేఏసీ (జాయింట్ యాక్షన్ కమిటీ) ఈ రోజు బేగంపేట్ సీఎం క్యాంపు ఆఫీస్ కార్యాలయం వద్ద ప్రజాదర్బార్ కారిక్రమానికి వెళ్లారు. అక్కడున్న హౌసింగ్ అధికారులు మరియు సిడిఎంఏ అధికారులు వీటిని వివరించారు. వారు పత్రాలను పరిశీలించి పునర్విచారించి సమాధానం ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి 23 బ్లాక్ నుంచి పెంటయ్యా, 19 బ్లాక్ నుంచి నర్సింగరావు, 2 బ్లాక్ నుంచి సందీప్, మరియు ఇతర బ్లాక్ ప్రెసిడెంట్లు పాల్గొన్నారు."ప్రభుత్వం ఆర్డబ్ల్యూఏ ను వెనక్కి తీసుకోకపోతే, మేడ్చల్ జిల్లాలోని అన్ని డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులతో కలిసి తీవ్ర పోరాటం సాగిస్తాము" అని జేఏసీ నాయకులు తెలిపారు. లబ్ధిదారుల అధికారాలను కాపాడుకోవడానికి అందరూ ఐక్యంగా నిలబడాలని, ప్రభుత్వం తమ వాక్పట్టుకు తగిన చర్యలు తీసుకోవాలని జేఏసీ డిమాండ్ చేసింది.



## సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి పై దాడిని ఖండించండి

### - సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్

**నీలగిరి వార్త ప్రతినిధి ( టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

దేశ అత్యున్నత మైన న్యాయస్థానం సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి పై దాడి చెయ్యడానికి సిద్దపడటం సారి కాదని దాన్ని సనాతనం తో ముడిపెట్టడం దివాలు కోరుకుంటూ రాజకీయమని వెంటనే అతనిని నాన్ బెయిలబుల్ సెక్షన్ కింద అరెస్ట్ చెయ్యాలని కోరుతూ నేడు సిపిఐ మండల పార్టీ ఆధ్వర్యంలో షాపూర్ నగర్ హమాలీ అడ్డా వద్ద నిరసన కార్యక్రమం చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సనాతన దర్మం పేరిట హింసను ప్రోత్సహస్తే సనాతన దర్మం కూడా ఒప్పుకోదని, సనాతన దర్మం పేరిట దాడులు, చంపడాలు,బెదిరింపులు బీజేపీ అధికారంలోకి వచ్చాక పెరిగాయాని వారు ఆరోపించారు. సనాతన దర్మం పేరుతో రాజకీయాలు చేస్తే ప్రజలు ఒప్పుకుంటారని భావిస్తే అది తప్పుడు ఉద్దేశ్యమని కావున సనాతన ధర్మం పేరిట దాడులు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.హిందూ మతానికి తప్పుడు అర్ధం ఇచ్చిన చిన్నజీయర్ ను ఏమనలేదని ఎందుకంటె అయిన బ్రాహ్మణుడని,అదే బ్రాహ్మణుడు పై ఇలాంటి దాడులు చేస్తారా అని ప్రశ్నించారు.మరోసారి ఇలాంటి దాడులు జరగకుండా ప్రభుత్వం కఠినమైనా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఇది న్యాయమూర్తి పై జరిగిన దాడి కాదని రాజ్యాంగం పై,బావ వ్యక్తికరణ పై జరిగిన దాడని అన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి స్వామి,సహాయ కార్యదర్శి హరినాథ్,కార్యవర్గ సభ్యులు నర్సింహారెడ్డి,సిపిఐ నాయకులు శ్రీనివాస్,దేవేందర్, ప్రవీణ్,బాలయ్య, కిష్టయ్య, నాగేశ్వర్,శ్రీనివాసులు,జంబూ తదితరులు పాల్గొన్నారు.



# 60 లక్షల విలువైన 1 క్వింటా 20 కేజీల గంజాయి సీజ్ చేసిన కోదాడ పట్టణ, సిసిఎస్ పోలీసులు

- ముగ్గురు అంతరాష్ట్ర నింధితుల అరెస్ట్.
- గంజాయి రవాణా, సరఫరా, అమ్మకం, వినియోగం నేరం.
- ఎన్ డిపిఎస్ చట్టాల ప్రకారం కఠిన చర్యలు తప్పవు.
.... ఎస్పి నరసింహ ఐపిఎస్, సూర్యాపేట జిల్లా.

జిల్లా పోలీసు కార్యలయం నందు నిర్వహించిన మీడియా సమావేశం నందు కేసు వివరాలు, అరెస్ట్ వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్.





**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

జిల్లాలో గంజాయి రవాణా సరఫరా వినియోగము అమ్మకాలపై జిల్లా పోలీస్ శాఖ పటిష్టమైన నిగా ఉంచి దీని నిర్మూలన కోసం నిరంతరం కృషి చేస్తున్నామని, జిల్లాలో విస్తృతమైన పోలీసు తనిఖీలు నిర్వహిస్తున్నామని జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ తెలిపారు. గత నెల 23వ తేదీన కోదాడ పట్టణ పరిధి జాతీయ రహదారి వెంబడి సుమారు 110 కేజీల గంజాయిని గుర్తు తెలియని వ్యక్తులు వదిలేసి వెళ్లారు దీనిని గుర్తించిన కోదాడ పట్టణ పోలీసులు స్వాధీనపరుచుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగినది. ఈ దర్యాప్తులో భాగంగా నిందితులను గుర్తించడం కోసం 3 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగినది, సాంకేతిక ఆధారాలు, సిసి ఫుటేజీ, నమ్మదగిన సమాచారం మేరకు సోమవారం రోజున కోదాడ పట్టణ పోలీసులు పట్టణ పరిధి జాతీయ రహదారిపై కట్టకొమ్ముగూడెం ఎక్స్ రోడ్డు వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా పోలీసును గమనించి అనుమానాస్పదంగా పారిపోతున్న కారును వెంబడించి పట్టుబడి చేయడం జరిగినది. ఇందులో ఎ 1 కణం రమేష్ ఉండగా అతని వద్ద 10 కేజీల గంజాయిని స్వాధీనపర్చుకోవడం జరిగినది, ఇతని ఒప్పుకోలు ప్రకారం ఎ2 నిందితుడు చాపల అశోక్, ఎ3 చాపల ఎరకమ్మ లను అదుపులోకి తీసుకుని కేసు దర్యాప్తు చేయగా గత నెలలో కోదాడ పట్టణ పరిధిలో 110 కిలో ల గంజాయిని వదిలేసి వెళ్లినట్లు ఒప్పుకున్నారు. జిల్లా పోలీసులు విస్తృత తనిఖీలు చేస్తున్నందున దొరుకుతామనే భయంతో పడివేసి పారిపోయినట్లు ఒప్పుకున్నారు.

**కేసు సారాంశం:-**

హైద్రాబాద్ కు చెందిన నేరస్తుడు కణం రమేష్ నిత్య అన్నదానములు కలిగిన ఆశ్రమాలకు బియ్యం సప్లై చేసుకుంటూ వ్యాపారం చేసేవాడు, సరైన ఆదాయం పొందలేక మిల్లర్లకు డబ్బు చెల్లించలేదు, వ్యాపారం బాగాలేదు మానసిక ప్రశాంతత కొరకు కుటుంబం నుండి దూరంగా ఉండి ఓంశాంతి బ్రహ్మ కుమారి ఆశ్రమంలో తిరుగుతుండగా తనకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయనగరం జిల్లాకు చెందిన ఎరకమ్మ అనే ఆవిడ పరిచయం అయి ఇద్దరు కలిసి గత రెండు సం,,ల నుండి కలిసి విజయవాడలో ఉంటూ మరల బియ్యం వ్యాపారం చేయగా వ్యాపారంలో మళ్ళీ నష్టం రావడంతో, ఎలాగైనా అధిక డబ్బులు సంపాదించాలంటే గంజాయి వ్యాపారం చేస్తే తన అప్పులు తీరుతాయని ఎరకమ్మ కు చెప్పగా తను సరే అని ఇరువురు కలిసి అధిక డబ్బులు సంపాదించవచ్చని పథకం వేసుకొని అశోక్ ను విజయవాడ కు పిలిపించి ఎరుకమ్మ ద్వార గంజాయిని ఒడిశా నుండి విజయవాడకు తెప్పించి హైదరాబాద్ లో కావలిసిన వారికి అమ్ముదాము అనే ఉద్దేశ్యంతో 110 కిలోల ల గంజాయిని కొనుగోలు చేసి బస్తాలలో ప్యాక్ చేసుకొని 23.09.2025 రోజు తెల్లవారుజామున విజయవాడ నుండి హైదారాబాద్ కు వెళుతుండగా మార్గమధ్యలో కోదాడ పట్టణ శివారులో రోడ్డు పై పోలీస్ వారు వాహనాలు తనిఖి చేస్తుండగా మరల విజయవాడ వైపుకు కొద్ది దూరం వచ్చి అక్కడ ఒక స్థలం చూసుకొని హైదరాబాద్ వైపు కు సర్విస్ రోడ్ ప్రక్కనే భారత్ పెట్రోల్ బంక్ ప్రక్కనే ఉన్న ఒక షెడ్ లోపలికి వెళ్ళి వద్ద ఉన్న 110 కిలోల గంజాయిని పడవేసి ఎరకమ్మకు ఫోన్ ద్వారా చెప్పగా అక్కడ నుండి పారిపోయి రమ్మనగా విజయవాడకు వచ్చినాడు. వారి పథకం విఫలం కావటంతో కొన్ని రోజులు వేచి చూసి తేదీ 05.10.2025 రోజు రాత్రి మరల 10 కిలోల గంజాయి ఒడిశా నుండి తీసుకు రాగా అట్టి గంజాయిని తన కారులో వేసుకొని అమ్ముటకు విజయవాడ నుండి హైదరాబాద్ కు వెళ తుండగా మార్గ మధ్యలో కోదాడ పట్టణ శివారు లోని కట్టకొమ్ముగూడెం %ౕ% రోడ్ దగ్గర పోలీస్ వారు వాహనాలు తనిఖీలు చేస్తుండగా పోలీసు వారిని చూసి కారును వేగంగా నడపగా పోలీసు వారు వెంబడించి పట్టుబడి చేసి అతని వద్ద ఉన్న 10 కేజీలు గంజాయిని మరియు 6 సెల్ ఫోన్లు ఒక కారు,స్వాధీనపరుచుకొని,%ౕ%-1 యొక్క ఒప్పుకోలు తర్వాత విజయవాడలో ఎ2,ఎ3 లను పట్టబడి చేసి వారి వద్ద రెండు ఫోన్లు స్వాధీనం చేసుకొని విచారించగా సదరు నిందితులను న్యాయస్థానంనందు పరుస్తాము. ఇట్టి కేసు త్వరితగతంగా ఛేదించడంలో ప్రతిభ కనపరిచిన కోదాడ టౌన్ ఇన్‌స్పెక్టర్ శివ శంకర్, సిసిఎస్ హరిక్రిష్ణ, కోదాడపట్టణ ఎస్ ఐ హనుమనాయక్, హెడ్ కానిస్టేబుల్ బాల్లు శ్రీనివాస్, కానిస్టేబుల్ యన్.యల్లారెడ్డి, జి.సతీష్, యం.వెంకటేశ్వర్లు, కె.రాంబాబు, ఎసికే. ఫరీద్ సిబ్బంది మరియు ఐటి కోర్ స్టాఫ్ ను సూర్యాపేట జిల్లా ఎస్పి నర్సింహా ఐపిఎస్ రివార్డ్ తో అభినందించారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ఆధ్వర్యంలో మానసిక ఆరోగ్యం శ్రేయస్సుపై అవగాహన

- 4, వ రోజు విద్యార్థులకు అవగాహన

**దేవరకొండ నీలగిరి వార్త**

లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ జీకే సింగ్ ఆదేశాల మేరకు లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ఆధ్వర్యంలో మానసిక ఆరోగ్యం శ్రేయస్సు అనే అంశంపై 4,వ రోజు దేవరకొండ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల లోని విద్యార్థులకు పని మరియు జీవిత సమతౌల్యం అనే అంశంపై లయన్ ప్రెసిడెంట్ నల్లమాద నారాయణరెడ్డి జిల్లా పరిషత్ బాలిక ఉన్నత పాఠశాల ప్రాథమిక ఉన్నత పాఠశాల 450 మంది విద్యార్థులకు అవగాహన చేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భావి భారత పౌరులైన విద్యార్థులు ఈ ప్రధానమైనటువంటి అంశాల పట్ల శ్రద్ధ వహించి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని తెలిపారు .ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ నల్లమాద నారాయణరెడ్డి, సెక్రెటరీ లకుమారపు మల్లయ్య,, లయన్ పి జె శ్యామ్సన్ ,దినేష్, బలరాం యాదవ్ ప్రధానోపాధ్యాయురాలు రెబక ఉపాధ్యాయినిలు తదితరులు పాల్గొన్నారు.



# పాల్వాయి పరశురాములు అభ్యర్థిత్వాన్ని ఆమోదించాలి

**మద్దిరాల నీలగిరి వార్త అక్టోబర్ 8**

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది మద్దిరాల మండల పరిధిలోని గోరంట్ల గ్రామంలో మంగళవారం పాల్వాయి పరశురాములు ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను గత 20 సంవత్సరాల నుండి ఉమ్మడి నూతనకల్ మండలంలో మరియు మద్దిరాల మండలంలో అనేక సామాజిక కార్యక్రమాలు చేస్తూ ప్రజలందరికీ దగ్గరగా ఉన్న ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో స్టేట్ జనరల్ సెక్రెటరీగా వి బి కే ల సంగం రాష్ట్ర జనరల్ సెక్రెటరీగా నా ప్రస్థానాన్ని కొనసాగిస్తూ వస్తున్నాను అదేవిధంగా దళిత పీడిత అణగారిన వర్గాలపై జరుగుతున్నటువంటి అన్యాయాల కు వ్యతిరేకంగా పోరాటం చేస్తూ వస్తున్నాను సామాజిక అంశాలు భూ పంపిణీ నిరుపేదలకు ఇండ్లు లేకుంటే ప్రజా ఉద్యమాల ద్వారా పోరాటం చేయడంలో నేను ముందున్నానని మీకు తెలియపరుస్తున్నాను నేను స్థానికులను అదేవిధంగా మా పూర్వీకుల నుండి నేను కాంగ్రెస్ పార్టీకి విధేయుడనై ఇప్పటివరకు ఇదే పార్టీలో ఉంటూ ఒక నికార్సైన కార్యకర్తగా పనిచేస్తున్నాను అధిష్ఠానం జెడ్పీటిసి గా నా అభ్యర్థిత్వాన్ని ఆమోదించాలని మనవి చేసుకుంటున్నాను సామాజిక సేవా కార్యకర్తగా ఎమ్మార్పీఎస్ ఉద్యమ ప్రస్థానం ద్వారా మరియు వివిబికె సంఘం ద్వారా చేస్తున్నటువంటి కార్యక్రమాల ద్వారా నేను మండలంలో నియోజకవర్గంలో ప్రజలందరికీ సుపరిచితుడను గెలుపు అవకాశాలు ఉన్న వ్యక్తిని ఎస్సీ సామాజిక వర్గంలో అత్యధిక జనాభా ఉన్నటువంటి మాదిగ జాతి బిడ్డను గత ఐదారు పర్యాయాల నుండి తుంగతుర్తి నియోజకవర్గంలో పార్టీ బలపడేతానికై కృషి చేసిన వ్యక్తిని శాసనసభ్యులు మందుల సామేలు మరియు జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ మండల అధ్యక్షులు ముక్కాల అవిలమల్లు నా అభ్యర్థిత్వాన్ని ఆమోదించవలసినదిగా పత్రికా ముఖంగా మనవి చేస్తున్నాను హైకోర్టు తీర్పు తర్వాత పార్టీ నిర్ణయం తర్వాత నా తదుపరి కార్యచరణను ప్రకటిస్తానని మనవి చేస్తున్నాను



# గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించిన దేవరకొండ ‘ఆయుష్ కరాటే అకాడమీ ఆఫ్ ఇండియా’ విద్యార్థులకు ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఘన అభినందనలు

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ, నల్గొండ జిల్లా దేవరకొండ పట్టణానికి మరో చారిత్రాత్మక గర్వకారణం జతయింది. దేవరకొండలోని ఆయుష్ కరాటే అకాడమీ ఆఫ్ ఇండియా విద్యార్థులు ప్రపంచ స్థాయి ప్రతిభను ప్రదర్శించి గిన్నిస్ వరల్డ్ రికార్డు బద్దలు కొట్టారు. ఈ విజయానికి గుర్తుగా దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ విద్యార్థులను, వారి తల్లిదండ్రులను అకాడమీ వ్యవస్థాపకుడు మాస్టర్ టీ. చైతన్య ని స్వయంగా అభినందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవరకొండ ప్రాంతం నుండి ప్రపంచ రికార్డు స్థాయిలో విజయాలు సాధించడం మనందరికీ గర్వకారణం. ఇలాంటి ప్రతిభావంతులైన విద్యార్థులు, అంకితభావంతో శిక్షణ ఇచ్చిన చైతన్య మాస్టర్ మన పట్టణానికి ఎంతో గౌరవాన్ని తీసుకువచ్చారు” అని పేర్కొన్నారు.మెడల్స్ ఆవిష్కరణ (బ్రోచర్ విడుదల అదే వేడుకలో, 9 నవంబర్ 2025 తేదీన దేవరకొండ పట్టణంలోని వైష్ణవి ఫంక్షన్ హాల్, డిండి రోడ్ లో జరగబోయే ఫస్ట్ నేషనల్ ఆల్ స్టైల్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్‌షిప్ కోసం ప్రత్యేకంగా రూపొందించిన మెడల్స్ ఆవిష్కరణ మరియు బ్రోచర్ విడుదల కార్యక్రమాన్ని కూడా ఎమ్మెల్యే బాలు నాయక్ ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ “మన పట్టణంలో ఇంత పెద్ద స్థాయిలో జాతీయ ఛాంపియన్‌షిప్ జరుగుతం గొప్ప విషయం. ప్రతి రాష్ట్రం నుంచి ఆల్ స్టైల్ మాస్టర్స్ మరియు క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ ఛాంపియన్‌షిప్ విజయవంతం చేయాలని కోరుతున్నాను. ప్రభుత్వం తరఫున నా వంతు సహకారం తప్పక అందిస్తాను” అని హామీ ఇచ్చారు .గిన్నిస్ రికార్డు సాధించిన ఘనత ఈ గిన్నిస్ ప్రోగ్రామ్ వరల్డ్ కరాటే మాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, మాస్టర్ బాల మురుగన్ సమన్వయంతో చెన్నైలోని ఎస్ ఐ వి ఈ టి కాలేజీలో జరిగింది.ఈ కార్యక్రమానికి గిన్నిస్ అధికార ప్రతినిధి శ్రీ రిషి నాథ్ ముఖ్య అతిథిగా హాజరై, ఆయుష్ అకాడమీ వ్యవస్థాపకుడు మరియు డైరెక్టర్ మాస్టర్ టీ. చైతన్య కి గిన్నిస్ మెడల్ మరియు అధికారిక సర్టిఫికేట్ అందజేశారు.ఈ వేడుకలో ఏ కే ఎస్ వినోద్ సర్కార్ (డిస్ట్రిక్ట్ గవర్నర్ 2025%-%2026) మరియు ఎస్.ఎస్. సరవణన్ (ఇమిడియేట్ పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్) ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొని విద్యార్థులను అభినందించారు.ప్రపంచ రికార్డు సాధించిన విద్యార్థులుమాస్టర్ టీ. చైతన్య శిక్షణలో ఈ కింది విద్యార్థులు తమ అద్భుతమైన క్రమశిక్షణ, అంకితభావం శ్రమతో గిన్నిస్ రికార్డు సాధించారు:పున్న శ్రీజన్ మాకం అఖిల్ తుటిక జయ సాయి కార్తిక్ వారి తల్లిదండ్రులు పున్న కిరణ్ కుమార్ పున్న నాగ భవాని,తుటిక కుమార్ %ౕ% తుటిక సిరి,మాకం రాజు %ౕ% మాకం జ్యోతితమ పిల్లల ప్రపంచ రికార్డు సాధించినందుకు గర్వం వ్యక్తం చేస్తూ, మాస్టర్ చైతన్య కి తమ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. దేశవ్యాప్తంగా గౌరవం తెచ్చిన ఆయుష్ అకాడమీ ఈ అద్భుత విజయంతో ఆయుష్ కరాటే అకాడమీ ఆఫ్ ఇండియా కేవలం తెలంగాణలోనే కాకుండా దేశవ్యాప్తంగా గౌరవనీయ స్థానం సంపాదించింది. మాస్టర్ టీ. చైతన్య కృషి, విద్యార్థుల అంకితభావం మరియు తల్లిదండ్రుల సహకారమే ఈ మహత్తర విజయానికి పునాది అయిందని అందరూ ప్రశంసిస్తున్నారు.ఆయుష్ అకాడమీకి అభినందనలుఈ చారిత్రాత్మక గిన్నిస్ వరల్డ్ రికార్డు దేవరకొండ పట్టణాన్ని అంతర్జాతీయ స్థాయిలో ప్రాచుర్యంలోకి తెచ్చింది.మాస్టర్ టీ. చైతన్య ఆయన బృందం, మరియు ప్రపంచ రికార్డు సాధించిన విద్యార్థులందరికీ హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ “దేవరకొండ గర్వించదగ్గ క్షణం ఇది!” అని స్థానిక ప్రజలు తెలిపారు.



## పాలిటెక్నిక్ కళాశాలలో గ్రాడ్యుయేషన్ డే 2022-2025 విద్యార్థులకు డిగ్రీ పట్టాల ప్రధానం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం అగ్రహారంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మంగళవారం గ్రాడ్యుయేషన్ దే ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 2022-2025 విద్యా సంవత్సరములో ఉత్తీర్ణులైన విద్యార్థిని విద్యార్థులకు డిగ్రీలను ప్రదానము చేశారు. ఇట్టి కార్యక్రమానికి ప్రిన్సిపాల్ పి ప్రభాకర చారి అధ్యక్షత వహించగా ముఖ్య అతిధులుగా సెస్ డీఈ ఎం రామసుబ్బారెడ్డి సెస్ ఏడీఈ ఎస్ రమేష్ హాజరయ్యారు వారు మాట్లాడుతూ విద్యార్థులు ఇప్పుడే చదివిత ఉన్నత స్థితిలో రాణిస్తారని ర్యాంకుల పట్ల దృష్టిపెడుతూ విషయ పరిజ్ఞానాన్ని సంపాదించి భవిష్యత్తులో ఉన్నత స్థితిలోకి రావాలని తెలిపారు. అనంతరంవిశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ బి రాజగోపాల్ ఉత్తీర్ణులైన విద్యార్థిని విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు. తన తండ్రి రిటైర్డ్ ఎంఈఓ భాగ్యనగర్ ప్రభాకర్ పెద్దపల్లి జ్ఞాపకార్థం కళాశాలలో “భాగ్యనగర్ ప్రభాకర్ స్మారక ప్రతిభ అవార్డు” ను ప్రారంభిస్తున్నట్లు తెలియజేశారు ఎలక్ట్రికల్ ఎలక్ట్రానిక్స్ విభాగములో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినికి 10,000 రూపాయలు బహుమతి ప్రదానం చేయనున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమములో శాఖాధిపతులు మాణిక్యం రవీందర్ శంకరయ్య విష్ణుకుమార్, శరణ్య, అస్మబుస్రా, కార్యాలయ పర్యవేక్షణ అధికారి మంజుల, ఉపన్యాసకులు, కళాశాల సిబ్బంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



# అరుదైన వ్యాధులకు యశోద ఆసుపత్రిలో చికిత్సలు

## - డాక్టర్ రంజిత్ కుమార్ కన్సల్టెంట్ ఎండో వాస్క్యులర్స్ సర్జన్!!

**దేవరకొండ నీలగిరి వార్త**

అరుదైన వ్యాధులకు అతి తక్కువ ఖర్చులతో హైదరాబాద్ మలక్ పేట్ యశోద సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో పూర్తిస్థాయిలో అందుబాటులో ఉన్న అధునాతనమైన ట్రామా వాస్కులర్ ఆర్థోపెడిక్ ప్లాస్టిక్ సర్జరీ సేవలు, క్రిటికల్ కేర్ సమగ్ర పునరవ వైద్య సేవలను వినియోగించుకోవాలని డాక్టర్ రంజిత్ కుమార్ అన్నారు. మంగళవారం దేవరకొండలో యాదవ సంఘం భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ నగరంలో ఎక్కడలేని విధంగా యశోద సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో అనేక రకములైన చికిత్సలకు అదు నాతనమైన పరికరాలతో అతి తక్కువ ధరలకే సర్జరీలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ మధ్యకాలంలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాల్లో తీవ్రంగా గాయపడ్డ వాళ్లకు చేతులు కాళ్లకు ప్రధాన రక్తనాళాలు అనుబంధ రక్తనాళాలు తెగిపోతే చాలా ప్రమాదకరమైన పరిస్థితి ఏర్పడుతుంది! రక్తప్రసన్న ఆగిపోవడం వల్ల అవయవాల్లో కండరాలు నరాలు మాంసం తీవ్రంగా దెబ్బతింటాయి.
ప్రమాదము జరిగిన ఆరు గంటల్లోపు రోగిని వీలైనంత త్వరగా ఆసుపత్రికి తీసుకు రాగలిగితే శాశ్వతంగా వైకల్యాన్ని, ప్రాణాలను కాపాడవచ్చని ఆయన తెలిపారు.అలాంటి సమయంలో నిపుణులైన మలక్ పేట్ యశోద వైద్య బృందం ఆగ మేఘాల మీద స్పందించి సమస్యను గుర్తించి వీలైనంత త్వరగా ఆపరేషన్ చేసి రోగి ప్రాణాలను కాపాడ కలుగుతారని ఆయన తెలిపారు.ఇటీవల జూన్ మాసంలో రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన నల్లొండ జిల్లా పెద్ద పీఏ పల్లి మండలం చింతల్ తండా కు చెందిన రామవత్ రమేష్ పదహారేళ్ల యువకుడు రోడ్డు ప్రమాదానికి గురై తన ఎడమచేతి బోను విరిగి రక్తనాళాలు తెగిపోయాయి. అతని 6 గంటల తర్వాత అత్యంగా హైదరాబాదులోని మలక్ పేట యశోద ఆసుపత్రికి తీసుకువచ్చారు, ప్రమాదం జరిగిన తర్వాత మొదటి ఆరు గంటల్లో చాలా కీలకమైన కాలమని ఆయన తెలిపారు.ఈ లోగా రోగిని ఆసుపత్రికి తీసుకురాగలిగితే నష్టాన్ని వీలైనంత నివారించవచ్చని కానీ ఈ కేసులో ఆ కాలం దాటిపోయినది రోగి ఎడమ చేయికి రక్త ప్రసన్న పూర్తిగా ఆగిపోయింది అతని చేతిలో ప్రధాన రక్తనాళంతో పాటు దానికి అనుసంధానమైన ఉన్న మరో రెండు ముఖ్యమైన నాళాలు కూడా తెగిపోయి ఇబ్బంది పడుతున్న రమేష్ ను డాక్టర్ల బృందం సిటీ పెరిఫెరల్ ఎంజియోగ్రామ్ ద్వారా దానిని వైద్యులు గుర్తించి శాస్త్ర చికిత్స ద్వారా రోగి చేతికి రక్తప్రసరణ రక్త ప్రసరణ జరిగే విధంగా రక్తనాళాలను అతికించి మాంసం పార స్థాఫ్ భాగం కోలిపోయే విధంగా దాని మీద అమర్చిన చర్మం గ్రాఫ్ కూడా చక్కగా అతుక్కునే విధంగా శాస్త్ర చికిత్స నయం చేశారు.తర్వాత చేతిని కాపాడేందుకు బయట నుండి అమర్చిన ఇనుప పరికరాన్ని కూడా తొలగించి ఈ కేసులో నిపుణులైన యశోద మలక్పేట వైద్య బృందం రోగి చేతిని ప్రాణాన్ని కాపాడగలమని ఆయన తెలిపారు.
ఇలాంటి కేసులలో రోగిని కాపాడినప్పుడే డాక్టర్లకు తృప్తినిస్తాయని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్లాస్టిక్ సర్జన్ డాక్టర్ ఎం ఐవి చంద్రమౌళి, ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ ప్రఫుల్ కిలార్, జనరల్ ఫిజిషన్ గుప్తా శశిధర్ రెడ్డి, జనరల్ మేనేజర్ శ్రీనివాస్ సిదుర, సీనియర్ మేనేజర్ ఏ వాసు కిరణ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు,



# రైతులకు డిజిటల్ సాంకేతికత ఆధారిత చీడపీడల యాజమాన్యం పై శిక్షణ

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రముఖ అంతర్జాతీయ స్వచ్ఛంద సంస్థ సెంటర్ ఫర్ అగ్రికల్చర్ బయో సైన్స్ ఇంటర్నేషనల్ (%జూదీ×%) సహకారంతో, రైతులకు ఉచితంగా వివిధ పంటల్లో సోకే చీడపీడలు, వాటి వల్ల కలిగే నష్టాలను ముందుగానే గుర్తించడం, గుర్తించిన సమస్యలకు సరైన సమయంలో సరైన మోతాదులో సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టే విధానాలపై డిజిటల్ సాంకేతికత ఆధారంగా శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమం ద్వారా పర్యావరణానికి, రైతు ఆరోగ్యానికి, అలాగే వినియోగదారుల ఆరోగ్యానికి అనుకూలంగా జీవ సంబంధ పురుగు మరియు తెగుళ్ల నివారణ పద్ధతులు, సమగ్ర చీడపీడల యాజమాన్య సాంకేతికతలు వీడియోలు, వెబ్‌సైట్‌లు, మొబైల్ యాప్‌లు, ఆన్‌లైన్ డిజిటల్ కోర్సుల రూపంలో అందుబాటులో ఉంచబడ్డాయి.రైతులు తమ మొబైల్ ఫోన్ల ద్వారానే నూతన వ్యవసాయ సాంకేతిక సమాచారాన్ని పొందేలా ఈ డిజిటల్ వేదికలు రూపుదిద్దుకున్నాయి. ఈ సేవలను క్షేత్రస్థాయిలో మరింత విస్తృతంగా రైతులకు చేరవేయాలనే ఉద్దేశంతో, వ్యవసాయ శాఖ డైరెక్టర్ శ్రీ గోపి గారు ఆదేశాల మేరకు, కృషి విజ్ఞాన కేంద్రం, మామునూరు (వరంగల్) లో ఈరోజు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది.ఈ శిక్షణలో మధ్య తెలంగాణ ప్రాంతంలోని 11 జిల్లాల మండల వ్యవసాయ అధికారులు, సాంకేతిక అధికారులు, వ్యవసాయ సహాయ సంచాలకులు పాల్గొన్నారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వ్యవసాయ కమిషనర్ కార్యాలయం సంయుక్త సహాయ సంచాలకులు గీతా రెడ్డి , ప్రత్యేక అతిథులుగా జిల్లా వ్యవసాయ అధికారి శ్రీమతి అనురాధ , శ్రీమతి అరుణ జ్యోతి (కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్), క్యాబి ప్రతినిధి మధు మంజరి, జాతీయ మొక్కల ఆరోగ్య నిర్వహణ సంస్థ




ప్రతినిధి డాక్టర్ అనీఫా, వర్ధన్నపేట సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీ నరసింగం పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీమతి గీతా రెడ్డి మాట్లాడుతూ రైతుల వద్దకు ప్రతి సాంకేతిక సమాచారాన్ని సమయానుసారంగా చేరవేయడం అత్యంత కీలకం. మండల వ్యవసాయ అధికారులు, విస్తీర్ణాధికారులు ఈ డిజిటల్ యాప్‌ల వినియోగంపై పూర్తి అవగాహన పెంచుకొని, రైతులకు పురుగుమందుల వినియోగాన్ని తగ్గించే, పెట్టుబడులను తగ్గించే, అధిక దిగుబడులు సాధించే దిశగా మార్గనిర్దేశం చేయాలి” అని సూచించారు.అదేవిధంగా వీడియో కాన్ఫరెన్స్ విధానం ద్వారా 66 రైతు వేదికల నుండి రైతులు, వ్యవసాయ విస్తీర్ణాధికారులు ఈ సాంకేతిక యాప్‌లపై ప్రత్యక్షంగా అవగాహన పొందారు.ఈ కార్యక్రమం ద్వారా రైతులకు ఆధునిక డిజిటల్ వ్యవసాయ సాంకేతికతపై విస్తృత అవగాహన ఏర్పడింది.

## ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఇటీవల అనారోగ్యంతో మరణించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తల్లి కీ,,శే,,దొంతి కాంతమ్మ మరణించగా హనుమకొండ లోని ఎమ్మెల్యే సగృహానికి చేరుకొని కీ,,శే,,దొంతి కాంతమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన హనుమకొండ మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్.



## మంత్రి వాకిటి శ్రీహరి అధికారిక నివాసంలో ప్రారంభం అయిన తెలంగాణ కాంగ్రెస్ బీసీ నేతల సమావేశం

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

మంగళవారం మంత్రి వాకటి శ్రీహరి అధికార నివాసంలో సమావేశంలో పాల్గొన్న పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, ప్రభుత్వ సలహాదారులు కె. కేశవ రావు, ఎంపీలు సురేష్ షెట్కర్, అనిల్ కుమార్ యాదవ్, మాజీ ఎంపీ వి హనుమంతరావు, ఎమ్మెల్యేలు వీర్లపల్లి శంకరయ్య, రాజ్ ఠాకూర్, హైదరాబాద్ గద్వాల విజయలక్ష్మి, కార్పొరేషన్ చైర్మన్లు,ఇతర బీసీ నేతలు రేపు హైకోర్టులో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశంపై హైకోర్టులో వేసిన పిటిషన్ పై వాదనలు ఉండడంతో ప్రభుత్వం నుండి హైకోర్టులో బలమైన వాదనలు వినిపించేలా సమావేశం.



## భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన రివ్యూ మీటింగ్‌లో పాల్గొన్న ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్

నీలగిరి వార్త ఎల్లారెడ్డి

డా. బి.ఆర్. అంబేడ్కర్ తెలంగాణ రాష్ట్ర సెక్రటేరియట్‌లో రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన రివ్యూ మీటింగ్‌లో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే శ్రీ మదన్ మోహన్ పాల్గొన్నారు.ఈ సమావేశంలో కాళేశ్వరం 22వ ప్యాకేజీ పనుల పురోగతి, ఇటీవల భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న పోచారం ప్రాజెక్ట్ బలోపేతం, సిల్ట్ తొలగింపు చర్యలు, అలాగే ప్రాజెక్ట్ ప్రవాహం క్రింద ఉన్న అడవి లాగా మరీనా చెట్ల తొలగింపువంటి అంశాలపై సమగ్రంగా చర్చ జరిగింది.ఎమ్మెల్యే మదన్ మోహన్ ఈ సందర్భంలో మాట్లాడుతూ ౦ గత ప్రభుత్వ పాలనలో నిర్లక్ష్యం కారణంగా ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు దెబ్బతిన్నాయని, వెంటనే మరమ్మతులు చేపట్టి అభివృద్ధి కార్యక్రమాలకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని మంత్రి గారిని కోరారు.ఈ మేరకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు సానుకూలంగా స్పందించి, ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని మైనర్ ఇరిగేషన్ అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నీటి పారుదల శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ, ఈ%ఆ%సి, చీఫ్ ఇంజినీర్లు, సంబంధిత అధికారులు జుక్కల్ శాసనసభ్యులు లక్ష్మీకాంత రావు గారు పాల్గొన్నారు.




## పెసర పంటను మార్కుఫెడే కొనాలి

### ఆమ్‌ఆద్మీపార్టీ జిల్లా అధ్యక్షులు స్వర్ణ సుబ్బారావు

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి అక్టోబర్ 7:




పెసరపంటను మార్క్ ఫెడ్ ద్వారా కొనే ఏర్పాటు చేయాలని ఆమ్‌ఆద్మీపార్టీ జిల్లా అధ్యక్షుడు స్వర్ణ సుబ్బారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పసుమర్తి శ్రీనివాస్ అద్యక్షతన మంగళవారం జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వర్షాలవలన 70శాతం పెసలు బూజు పట్టి నేలపాలైనాయని.మిగతా 30శాతం పెసర పంట రైతుల చేతికి వచ్చినా కొనుగోలు చేసేవారు లేక పురుగు పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అతివృష్టి వలన నష్టపోయినపెసర రైతులకు నష్టపరిహారం ఇవ్వకపోవడంతో రైతులు ఆవేదన చెందుతున్నారు. పంటపండించిన రైతులపంట కొనుగోలు చేసే పరిస్థితి లేక ఆవేదన చెందుతున్నారని అన్నారు.జిల్లానుండి వ్యవసాయ మంత్రి ఉన్నా ఆయన పామాయిల్ మంత్రిగానే ఉన్నారు తప్ప,ఇతరపంటలరైతుల గురించి మాట్లాడడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.మార్కెట్లో దళారి దొపిడి పెరిగిందని,పెసరపంటకు కనీస మద్దతు ధర లేక రైతాంగం తీవ్ర నష్టానికి గురవుతుందన్నారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మార్క్ ఫెడ్ ద్వారా పెసలు కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని కోరారు.స్థానిక సంస్థలు ఎన్నికల్లో ప్రజాసమస్యలపై పనిచేసే అభ్యర్థుల ను ఆమ్‌ఆద్మీపార్టీ బరిలో నిలుపుతుందని అన్నారు. రుణమాఫీకాని రైతులకు వడ్డీ మాఫీ చేసి వన్ టైమ్ సెంటిమెంట్ కు అవకాశం కల్పించాలని కోరారు.యూరియా కొరత లేకుండా చూడాలని కోరారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై దాడికి యత్నించిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికలపై ఆమ్‌ఆద్మీపార్టీ చర్చించి దశ దిశ నిర్దేశించిందని అన్నారు

## కుమార్తె వివాహ మహోత్సవం కు రావాలంటూప్రముఖులకు ఆహ్వానం అందజేసిన కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి

నీలగిరి వార్త ప్రతినిధి ( టి. రమేష్ )కుత్బుల్లాపూర్:

130-సుభాష్ నగర్ డివిజన్ కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి కుమార్తె వివాహ మహోత్సవానికి రావాలంటూ ప్రముఖులకు ఆహ్వాన పత్రికను అందజేశారు.ఈ మేరకు మేడ్చల్ ఎమ్మెల్యే మల్లరెడ్డి ని,కూకట్పల్లి ఎమ్మెల్యే కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణ రావు ని మర్యాదపూర్వకంగా ఆహ్వానం అందజేశారు. ఈ కార్యక్రమం లో జిహెచ్ఎంసి కుత్బుల్లాపూర్ కార్పొరేటర్స్ మంత్రి సత్యనారాయణ గారు, కొలుకుల జగన్ గారు పాల్గొన్నారు.



## క్రీడల్లో ప్రతిభ చూపిన తురిమెళ్ళ కళాశాల విద్యార్థి

మార్కాపురం అక్టోబరు 7,

నీలగిరివార్త: ప్రతినిధి





స్కూల్ గేమ్ ఫెడరేషన్ (ఎస్ జి ఎఫ్) అండర్-19 విభాగంలో అక్టోబర్ 7, 2025న సింగరాయకొండలో జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ క్రీడా పోటీలలో తురిమెళ్ళ ప్రభుత్వ జూనియర్ కళాశాల సీనియర్ హెచ్ ఈ సి విద్యార్థి టి. మహేష్ అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించాడని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. సోనీ ఒక ప్రకటన లో తెలిపారు.డిస్కస్ త్రో పోటీలో ద్వితీయ బహుమతిని, 800 మీటర్ల పరుగు పందెంలో తృతీయ బహుమతిని సాధించి కళాశాల కీర్తిని పెంచాడని కొనియాడారు.టి. మహేష్‌ను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. సోనీ , అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది హర్షాతిరేకాలతో అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ జి. సోనీ మాట్లాడుతూ, “కళాశాలలో ఫిజికల్ డైరెక్టర్ లేని పరిస్థితుల్లో కూడా మా అధ్యాపకులు, సిబ్బంది క్రీడాపట్ల విద్యార్థుల్లో ఆసక్తిని పెంపొందిస్తున్న తీరుకు అభినందనలు తెలియజేసారు.టి. మహేష్ రాష్ట్ర స్థాయిలో కూడా మెరిసి, మన కళాశాల గౌరవాన్ని మరింత పెంచాలని ఆకాంక్షిస్తున్నాం,” అన్నారు

## కాజీపేటలో ఓటు చోరీ ర్యాలీలో పాల్గొన్న వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



గత ఎన్నికల్లో జరిగిన ఓటు చోరికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఓటు చోరీ ర్యాలీలో స్థానిక శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి గారితో కలసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థలను బీజేపీ నాశనం చేస్తోందని అన్నారు. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడటమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం అన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు అనేది ప్రతి పౌరుడి పవిత్ర హక్కు అని, ఆ హక్కును చోరీ చేయడం ప్రజాస్వామ్యానికి ముప్పు అని తీవ్రంగా విమర్శించారు. ప్రజల ఓటు హక్కు రక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు. బీజేపీ ఓటు దొంగలపై కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర ఎన్నికల కమిషన్‌కి విజ్ఞప్తి చేస్తాం అని ఎంపీ తెలిపారు.ర్యాలీ అనంతరం ఓటు చోరీకు వ్యతిరేకంగా సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ఎంపీ డాక్టర్ కడియం కావ్య ప్రారంభించారు. ప్రజలు పెద్ద సంఖ్యలో ముందుకు వచ్చి తమ సంతకాల ద్వారా నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నేతలు, యువత, మహిళా కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఓటు చోరీ ర్యాలీలో పాల్గొన్న వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య ఎమ్మెల్యే కె .ఆర్ నాగరాజు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.




వర్ధన్నపేటలో అంబేద్కర్ సర్కిల్ వరకు నిర్వహించిన ఓటు చోరీ వ్యతిరేక ర్యాలీలో స్థానిక శాసనసభ్యులు కేఆర్ నాగరాజు తో కలిసి లో వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య పాల్గొని సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ర్యాలీ అనంతరం ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ, ఎన్నికల్లో నెగ్గేందుకు బీజేపీ ఓట్ల చోరీకి పాల్పడిందని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థను బలహీనపర్చే ఈ చర్యలకు వ్యతిరేకంగా మనమందరం స్వరం ఎత్తాలి అని పిలుపునిచ్చారు. ప్రతి పౌరుడి ప్రాథమిక ఓటు హక్కును బీజేపీ కాలరాస్తోంది. ప్రజల నమ్మకాన్ని ద్రోహం చేస్తున్న బీజేపీ చేస్తున్న కుట్రల పట్ల ప్రతి ఒక్కరూ మేల్కొని ప్రతిఘటించాలి అన్నారు. ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగానికి నిజమైన రక్షణ కేవలం కాంగ్రెస్ పార్టీ వలననే సాధ్యం అని ఎంపీ స్పష్టం చేశారు.ర్యాలీ అంబేద్కర్ సర్కిల్ వరకు భారీగా కొనసాగగా, స్థానిక ప్రజలు, విద్యార్థులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పేదలకు సంక్షేమ పథకాలు అందివ్వడంమే కూటమి లక్ష్యం

### - జీసీసీ, ఆర్టీసీ చైర్మన్లు శ్రావణ్ కుమార్, దొన్నుదొర

డుంబ్రిగుడ: నీలగిరి వార్త ప్రతినిధి



రాష్ట్రంలో పేదరిక నిర్మూలనయే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం జీఎస్టీ సంస్కరణలు తీసుకొచ్చిందని రాష్ట్ర జీసీసీ చైర్మన్ శ్రావణ్ కుమార్ అన్నారు. మండల కేంద్రం డుంబ్రిగుడలో ఆర్టీసీ రీజియన్ చైర్మన్, అరకు నియోజకవర్గ ఇన్చార్జి దొన్నుదొరతో కలిసి దుకాణాల చెంత కరపత్రాలను పంచుతూ సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ కార్యక్రమంతో కూటమి శ్రేణులతో విస్త్రత ప్రచారాన్ని నిర్వహించారు. దేశ వ్యాప్తంగా జీఎస్టీ తగ్గింపు శుభ పరిమాణమన్నారు. పేద మధ్య తరగతి ప్రజలకు ఎన్డీఏ ప్రభుత్వం సూపర్ బహుమతిని ఇచ్చిందన్నారు. సబ్బులు, ఉప్పు, నూనె వంటి సరకుల వరకు జీఎస్టీ తగ్గడంతో పేద ప్రజలు సంతోషిస్తున్నారన్నారు. ప్రతిపక్ష పార్టీ మాయ మాటలు నమ్మొద్దన్నారు. ఆర్టీసీ రీజియన్ ఛైర్మన్ దొన్నుదొర మాట్లాడుతూ జీఎస్టీ సంస్కరణలతో వ్యవసాయ రైతులకు మేలు చేకూరిందన్నారు. జీఎస్టీ సంస్కరణలతో ప్రతి కుటుంబానికి రూ. 15 వేలు ఆదా అయ్యిందన్నారు. సూపర్ సిక్స్ పథకాలతో ముందడగు వేసిన కూటమి ప్రభుత్వం, ఆటో డ్రైవర్ల సేవలో వారికి ఆర్థికంగా ఆదుకుందన్నారు. ప్రతి గిరిజన కుటుంబాల చెంతకు సంక్షేమం, అభివృద్ధిని తీసుకెళ్లడమే లక్ష్యంగా పెట్టుకున్నామని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ సుబ్బారావు, ఎస్టీ కమిషన్ సభ్యుడు సాయిరాం, ఎంపీటీసీ సభ్యురాలు గీత, తెదేపా మండల అధ్యక్షుడు ఆనందరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు సుబ్బారావు, మాజీ ఎంపీపీ దన్నెరావు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

## లక్ష్మీపురంలో సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామసభ

ముంచంగిపుట్టు నీలగిరి వార్త ప్రతినిధి

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశం మేరకు లక్ష్మీపురం సచివాలయంలో సర్పంచ్ కొర్రా త్రినాధ్ అధ్యక్షతన ఆది కర్మ యోగి పీఎం జన్ మన్ యోజన గ్రామ సభ జరిగింది,ఈ సందర్భంగా కొర్రా.త్రినాధ్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశం ప్రకారం మన పంచాయతీ పరిధిలో లక్ష్మీపురం ఆది కర్మ యోగి గ్రామంగా,కర్లపోదోరు,అత్తికల్, అర్లాయిపుట్, సంగంవలస, బిర్రిగూడ,జబడ,కోడపుట్టు పీఎం జన్ మన్ యోజనగా 7 గ్రామాలు గుర్తించడం జరిగిందనీ ఇందులో మౌలిక సదుపాయాలు అయిన సిసి రోడ్డు,డ్రైనేజీ,మంచి నీరు, అంగన్వాడీ,కమ్యూనిటీ,స్కూల్ భవనాలు,వ్యక్తి గత మరుగుదొడ్లు వ్యక్తి గత వ్యవసాయ యంత్రాలు గుర్తించడం జరిగిందని ఇవి ప్రపోజల్ తయారు చేసి ప్రభుత్వం కేటాయించిన పోర్టల్లో అప్లోడ్ చేయడం జరుగుతుందనీ తెలిపారు, ప్రభుత్వం ద్వారా నిధులు మంజూరు అయితే గ్రామాలు అన్ని రకాలుగా అభివృధి చెందుతుందనీ అందుకు ప్రభుత్వం కూడా ఈ ప్రాధాన్యత గుర్తించి తోరగ నిధులు విడుదలకు కృషి చేయాలని విజ్ఞప్తి చేయడం జరుగుతుంది,సెక్రటరీ గలీత్ మాట్లాడుతూ గ్రామాలలో పారిశు ధ్యం మెరుగుపరిచి ఆరోగ్య వంతంగా ఉండడానికి సహకరించాలని కోరారు,అలాగే ఇల్లు పనులు బాధ్యతగా చెల్లించి పంచాయితీ అభివృధి సహకరించాలని విజ్ఞప్తి చేశారు,ఇందులో ఎంపీటీసీ వి.సాధురామ్,వార్డు సభ్యులు ఎస్.సోద,కె.గోపాల్,అనంతరం, త్రినాధ్, బలరాం, సుబ్బారావు,పిసా వి.నీలకంఠం, నాగరాజు, ఆనంద్, సుబ్బారావు, మలేష్, సచివాలయ సిబ్బంది సురేష్, భాను అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు



## వరంగల్ జిల్లా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల సన్నగా సమావేశం

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

మంగళవారం హంటర్ రోడ్ లోని సత్యం కన్వెన్షన్ నందు భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహ సమావేశ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర నాయకులు వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు. ఈ కార్యక్రమంలో ప్రదీప్ రావు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ అవలంబిస్తున్న సంక్షేమ పథకాలను బూత్ స్థాయిలో ఉన్నటువంటి నాయకులు అందరూ కలిసి పథకాలను ప్రజలకు అర్థమయ్యే విధంగా తెలియజేయాలి, భారతీయ జనతా పార్టీ గెలుపుకై అందరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షులు గంటా రవికుమార్, జిల్లా ఎన్నికల కన్వీనర్ మాజీ శాసనసభ్యులు ఆరూరి రమేష్, మాజీ పార్లమెంట్ సభ్యులు అజ్మీరా సీతారాం నాయక్, మాజీ శాసనసభ్యులు కొండేటి శ్రీధర్, డాక్టర్ టి రాజేశ్వరరావు, మాజీ జిల్లా అధ్యక్షులు ఎడ్ల అశోక్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వన్నాల వెంకటరమణ, కుసుమ సతీష్, రత్నం సతీష్ షా, గురుమూర్తి శివకుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, మల్లాడి తిరుపతిరెడ్డి, గోగుల రాణా ప్రతాప్ రెడ్డి, %ుూజూ% చైర్మన్ జక్కు రమేష్, వనం రెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ తాళ్లపల్లి కుమారస్వామి, మాజీ జెడ్పిటిసి సునీత స్థానిక సంస్థ ఎన్నికల మండల ప్రబారీలు, కన్వీనర్లు, మండల అధ్యక్షులు, జిల్లా మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## 29 వ స్మార్ట్ సిటీ బోర్డు సమావేశం

### దృశ్య మాధ్యమం ద్వారా సమావేశ నిర్వహణ

### బల్దియా ప్రధాన కార్యాలయం నుండి హాజరైన మేయర్ కమిషనర్

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

గ్రేటర్ వరంగల్ స్మార్ట్ సిటీ కార్పొరేషన్ లిమిటెడ్ (జీ డబ్ల్యు ఎస్ సి సి ఎల్)చైర్మన్ డా.టి.కే శ్రీదేవి అధ్యక్షతన 29 వ స్మార్ట్ సిటీ బోర్డు సమావేశం మంగళ వారం హైదరాబాద్ నుండి వర్చువల్ గా జరిగింది.

ఈ కార్యక్రమానికి నగర మేయర్ గుండు సుధారాణి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ లు ప్రధాన కార్యాలయం లోని మేయర్ కాన్ఫరెన్స్ హాల్ ల నుండి పాల్గొన్నారు. ఈ సందర్భం గా జీ డబ్ల్యు ఎస్ సి సి ఎల్ చైర్మన్ మాట్లాడుతూ స్మార్ట్ సిటీ నిధులకు సంబంధించి బోర్డులో అప్రూవల్ తీసుకున్న ఆన్ గోయింగ్ ప్రాజెక్టులకు అనుమతులు పొందడం జరిగిందని పూర్తి ఐన ప్రాజెక్ట్ లు బిల్లుల మంజూరు కోసం అక్టోబర్ వరకు గడువు పొడిగించడం జరిగిందని, కొనసాగుతున్న ప్రాజెక్ట్ పనులను డిసెంబర్ లోగా పూర్తి చేయాలని ఈ సందర్భం గా చైర్మెన్ సూచించారు. ఈ కార్యక్రమం లో వర్చువల్ గా స్మార్ట్ సిటీ బోర్డు సభ్యులు ఈ ఎన్ సి భాస్కర్ రెడ్డి ,టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ డైరెక్టర్ దేవేందర్ రెడ్డి , హనుమకొండ అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి సి డి ఎం. ఏ డైరెక్టర్ ఫణి కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## ఆరైస్ సిటీస్ ఫోరం- 2025 సదస్సుకు మేయర్

### న్యూ డిల్లీ లో రెండు రోజుల పాటు జరుగనున్న సదస్సు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**



ఆరైస్ సిటీస్ ఫోరం- 2025 సదస్సులో పాల్గొనడానికి నగర మేయర్ గుండు సుధారాణి మంగళవారం నగరం నుండి న్యూ ఢిల్లీకు బయలు దేరి వెళ్లారు. ఈనెల 8,9 తేదీల్లో కేంద్ర ప్రభుత్వం నిర్వహణ లో ఐసిఎల్ఈఐ సౌత్ ఆసియా, నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అర్బన్ ఎఫైర్స్ ఎన్ ఐ యు ఏ సంయుక్త ఆధ్వర్యం లో పర్యావరణ హితమే ప్రధాన ఎజెండా గా అంతర్జాతీయ స్థాయి లో రెండు రోజుల పాటు నిర్వహించే ఈ కార్యక్రమం న్యూ డిల్లీ లోని ది లలిత్ ప్రాంతంలో జరుగనుంది. ఇట్టి సదస్సుకు నగరం తరపున మేయర్ ప్రాతినిధ్యం వహించనున్నారు.

"భారత్ నుండి బెలెం వరకు ఆలోచనల అమలు" అనే శీర్షికతో నిర్వహించే ఈ సదస్సులో స్థానిక సంస్థ లలో పట్టణ ప్రాంతాల్లో పర్యావరణ పరిరక్షణ కోసం గ్లోబల్ సౌత్ నుండి పరిష్కారాలను కనుగొనడం సలహాలు స్వీకరించడమే ప్రధాన ఉద్దేశ్యం గా సమావేశం కొనసాగనుంది.

## వల్లాపురం వరి పొలాల్లో తెగుళ్లు రైతులకు శాస్త్రవేత్తల సూచనలు

**ముదిగొండ, అక్టోబర్ 7, నీలగిరి వార్త.**

ముదిగొండ మండలం వల్లాపురం గ్రామంలో రైతు తాటికొండ రమేష్ వరి పొలాలను కెవికె వైరా శాస్త్రవేత్తలు మంగళవారం పరిశీలించారు. పరిశీలనలో వరి పంటకు సుడిదోమ, బ్యాక్టీరియా తెగులు, ఎండు తెగులు, ఆకు ముడత వంటి వ్యాధులు సోకినట్టు గుర్తించారు. ఈ తెగుళ్ల వల్ల పంట దిగుబడి తగ్గే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు తెలిపారు. పంటను కాపాడుకోవడానికి సరైన మందులు సరైన సమయంలో వాడాలని, పొలాలను శుభ్రంగా ఉంచాలని, సమస్యలు కనిపించిన వెంటనే వ్యవసాయ అధికారులను సంప్రదించాలని రైతులకు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సరిత, శాస్త్రవేత్తలు డాక్టర్ సుచరిత దేవి, పావని, చైతన్య, పోనీ శ్రీతో పాటు స్థానిక రైతులు పాల్గొన్నారు. రైతుల సమస్యలను నేరుగా విని పరిష్కారాలు చెప్పినందుకు శాస్త్రవేత్తలకు రైతులు ధన్యవాదాలు తెలిపారు.



## మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలి

### - జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి అక్టోబర్ 7:**

మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని వారి ఆశయాల సాధన దిశగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ఆదికవి శ్రీ మహర్షి వాల్మీకి జయంతిని పురస్కరించుకొని మంగళవారం కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొని, మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులర్పించారు. సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మహాకవి వాల్మీకి ఆధ్యాత్మికవేత్తగా రామాయణ కావ్యం రచించి ఆదికవిగా వెలుగొందారని, రామాయణం ద్వారా అనేక విలువలను సమాజానికి అందించారని అన్నారు. రామాయణం ద్వారా ఆదర్శ మానవుడికి ఉండవలసిన లక్షణాలు, మానవ సంబంధాలు, విలువలను మహాకవి మనందరికీ బోధించారని అన్నారు. ఆదికవి శ్రీ మహర్షి వాల్మీకి జయంతిని జరుపు కోవడం సంతోషకరమని తెలిపారు. అనంతరం వక్తలు మహర్షి వాల్మీకి జీవిత విశేషాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు, కలెక్టరేట్ సిబ్బంది, బీసీ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.




## ఎన్నికల కౌంటింగ్ కేంద్ర ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

స్థానిక సంస్థల ఎన్నికల కౌంటింగ్ కేంద్ర ఏర్పాట్లను మంగళవారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి జిల్లా పరిషత్తు సీఈఓ రామిరెడ్డి లతో కలసి ఏనుమాములుగా మార్కెట్ యార్డులో వరంగల్ జిల్లాలోని 11 మండలాలకు సంబందించిన జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల కౌంటింగ్ కేంద్రాల ఏర్పాట్లను, క్షేత్రస్థాయిలో పరిశీలించి పటిష్టంగా నిర్వహించుటకు పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ లోని గోడౌన్ నెంబర్ 17ఏ, 17బి, 17సి, 17డి గదులను కలెక్టర్ పరిశీలించారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు ఏర్పాట్లకు గాను గదుల విస్తీర్ణాన్ని పరిశీలించారు. పోలింగ్ అనంతరం జిల్లాలోని 11 మండలాల బ్యాలెట్ బాక్స్ లను భద్రపర్చడానికి స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ హాళ్లు పక్కపక్కనే ఉండేలా చూడాలన్నారు. ప్రతి కౌంటింగ్ హాల్లో మండలానికి సుమారుగా 14 టేబుళ్లు చొప్పున 11 మండలాలకు కౌంటింగ్ టేబుళ్లను ఏర్పాటు చేయాలని, ఏ విధంగా అమరిస్తే సౌకర్యంగా ఉంటుందో పక్కా ప్రణాళిక చేయాలన్నారు. కౌంటింగ్ లలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ఏర్పాట్లను అధికారులు సమీక్షించుకోవాలని, కౌంటింగ్ కొరకు కౌంటింగ్ సిబ్బంది, ఎజెంట్స్, ప్రేవేశం, బయటకు వెళ్లేదారి వేర్వేరుగా బ్యారిగేట్లతో ఉండాలని, అదే విదంగా ఎన్నికల భద్రత, విద్యుత్, వి.ఐ.పి పార్కింగ్, పోలింగ్ ఏజెంట్లుకు కావాల్సిన నీటి, టాయిలెట్స్ సౌకర్యం, పార్కింగ్ లలో ఏటువంటి సమస్యలు తలెత్తకుండా ఏర్పాట్లను చేసుకోవాలని తెలిపారు. కౌంటింగ్ కేంద్రాల , ప్రాంతాలలో భద్రత అత్యంత కట్టుదిట్టంగా ఉండాలన్నారు. సీసీ కెమెరాలతో నిరంతర నిఘా ఉంచాలన్నారు. ఎన్నికల సామగ్రి గది, కమ్యూనికేషన్ గది, అబ్జార్వర్ల గది ఏర్పాటు చేసే ప్రాంతాలను పరిశీలించారు. అవసరమైన మరమ్మత్తులు, సరిపడా లైటింగ్, కావలసిన వసతులతో పటిష్టమైన ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో డిపిఓ కల్పన, జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ, హౌసింగ్ పిడి గణపతి,తహసీల్దార్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

మంగళవారం వెంకటేశ్వర గార్డెన్‌లో జరిగి కార్యక్రమానికి ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ హాజరై ప్రమాదాల నివారణకు ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలి ఏసీపీ మద్యం తాగి ఆటో నడపరాదు, సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదు: ట్రాఫిక్ ఏసీపీ సూచన. ఆటోకు తప్పనిసరిగా నెంబర్ ప్లేట్ ఉండాలిబీ ఫ్యాన్సీ నెంబర్ ప్లేట్లు వాడకూడదు. ఆటో డ్రైవింగ్ సమయంలో డ్రైవర్లు యూనిఫామ్ ధరించడం తప్పనిసరి. నిర్ణీత వేగంతో మాత్రమే ఆటో నడపాలి, రాంగ్ సైడ్ డ్రైవ్ చేయకూడదు. డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి, ఆటోలో ఎక్కువ మంది ప్రయాణికులను ఎక్కించుకోవద్దు.

ప్రయాణికులతో మర్యాదగా ప్రవర్తిస్తూ, సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలని ఆదేశం. అవగాహన కార్యక్రమంలో 300 మందికి పైగా ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని నిర్వహించిన వరంగల్ ట్రాఫిక్ పోలీసులు, కోడూరి సుజాత, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ట్రాఫిక్ పాల్గొన్నారు.



## ముదిగొండ తహసీల్దార్ కార్యాలయంలో వాల్మీకి జయంతి వేడుకలు

**ముదిగొండ,అక్టోబర్ 7, నీలగిరి వార్త.**

రామాయణ మహాకావ్యాన్ని ప్రపంచానికి అందించిన మహర్షి వాల్మీకి జయంతిని పురస్కరించుకుని ముదిగొండ తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తహసీల్దార్ సునీతా ఎల్జ్ బెత్ హాజరయ్యారు. కార్యాలయంలో ఏర్పాటు చేసిన వాల్మీకి మహర్షి చిత్రపటానికి ఆమె పూలమాల వేసి నివాళులు అర్పించారు. వాల్మీకి మహర్షి చూపిన ఆదర్శాలను అందరూ పాటించాలని, ఆయన రచించిన రామాయణం మానవ సంబంధాలకు, ధర్మానికి ఎంతో ప్రాధాన్యత ఇచ్చిందని ఆమె ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ లక్ష్మి, ఆర్ఐ (రెవెన్యూ ఇన్స్పెక్టర్) తో పాటు కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.



## ఎన్నికల నిర్వహణకు పక్కడ్బందీ ఏర్పాట్లు చేయాలి

### - జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు పక్కడ్బందీ ఏర్పాటు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. మంగళవారం వరంగల్ జిల్లాలోని వర్ధన్నపేట, రాయపర్తి మండల కేంద్రాల్లోని ఎంపీడీవో కార్యాలయాలను సందర్శించి స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ స్వీకరణకు చేస్తున్న ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి సమర్ధ నిర్వహణకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల సామాగ్రి, రిటర్నింగ్, సహాయ అధికారి స్వీకరణ గదులను, జనరల్ అబ్జార్వర్, వ్యయ పరిశీలకుల గదులు, ఎన్నికల సిబ్బంది, తదితర అంశాలను కలెక్టర్ పరిశీలించారు.

నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ పారదర్శకంగా సజావుగా జరగాలని, నామినేషన్ల స్వీకరణకు సంబంధించి తీసుకోవలసిన భద్రతా చర్యలు, పాటించాల్సిన విధానాలు, ప్రజలకు అందుబాటులో ఉండే సౌకర్యాలపై సమీక్షించారు. ఏలాంటి పొరపాట్లు, ఆలస్యం లేకుండా నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ జరగాలని, భద్రతాపరంగా పోలీస్ విభాగంతో సమన్వయం చేసుకోవాలన్నారు.

ఈ సందర్భంగా వర్ధన్నపేట మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో గల పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ సందర్శించి పోలింగ్ కేంద్రాల్లో ఉన్న మౌలిక సదుపాయాలు ర్యాంపులు, దివ్యాంగులు వృద్ధుల కోసం అవసరమైన సదుపాయాలు తదితర అంశాలను కలెక్టర్ పరిశీలించారు. ప్రతి ఓటర్ సురక్షిత వాతావరణం లో ఓటు హక్కు వినియోగించచుకొనేలా వాతావరణం కల్పించాలని అధికారులను కోరారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులతో కలెక్టర్ ముచ్చటించి విద్యార్థుల పఠన సామర్థ్యాన్ని పరిశీలించి, ఇష్టపడి చదివి భావి భారత పౌరులుగా కావాలని ఆకాంక్షించారు. మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం మిక్స్ వెజిటేబుల్ కర్రీ వడ్డించకపోవడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ తగు చర్యలు తీసుకోవాలని ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లును ఆదేశించారు. వర్ధన్నపేట ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో, అదేవిధంగా రాయపర్తి రైతు వేదిక ప్రక్కన నిర్మిస్తున్న మోడల్ ఇందిరమ్మ ఇండ్ల పురోగతిని కలెక్టర్ పరిశీలించి వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. వర్ధన్నపేట మండలంలోని వెంకట్రావుపల్లి గ్రామంలో ఇళ్ల లబ్ధిదారు నిర్మించిన ఇందిరమ్మ గృహాన్ని కలెక్టర్ పరిశీలించి షాబాషా దంపతులను అభినందించి త్వరగా గృహప్రవేశం చేయాలని కోరారు. అనంతరం రాయపర్తి మండలం వరంగల్ జిల్లా సరిహద్దులో ఏర్పాటుచేసిన చెక్ పోస్ట్ ను కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ వెంట జిల్లా పరిషత్ సీఈఓ రామిరెడ్డి, డిపిఓ కల్పన, హౌసింగ్ పీడీ గణపతి, డి బి సి డి వో పుష్పలత, నోడల్ అధికారులు, తాసిల్దారులు, ఎంపీడీవోలు, తదితరులు ఉన్నారు.




Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# కౌమార దశ నుండి HIV గురించి అవగాహన కలిగి ఉండాలి

**ఆరోగ్య సిబ్బంది ,స్వచ్ఛంద సంస్థలు ప్రజలలో హెచ్ఐవి కి సంబంధించిన అన్ని అంశాల గురించి అవగాహన కలిగించాలి.**

**డాక్టర్ టాంజిన్ డైకిడ్ ,డిప్యూటీ డైరెక్టర్ జనరల్ జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

మంగళవారం జాతీయ స్ట్రాటజిక్ ఇన్ఫర్మేషన్ కన్సల్టెంట్ రాజీవ్ తివారితో కలిసి హనుమకొండ ,వరంగల్ జిల్లాలో ఎయిడ్స్ నియంత్రణ కు సంబంధించిన కార్యక్రమాల అమలు తీరును వివిధ స్థాయిలలో పరిశీలించారు. హనుమకొండ డిఎంహెచ్వో డాక్టర్ ఏ అప్పయ్య అడిషనల్ డిఎంహెచ్ఓ డాక్టర్ టి మదన్ మోహన్ రావు ,వరంగల్ డిఎంహెచ్వో డాక్టర్ బి సాంబశివరావు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ చేపడుతున్నటువంటి వివిధ కార్యక్రమాలను ,తీసుకుంటున్న చర్యలను వివరించారు.

ముందుగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల కడిపికొండ లో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జిల్లాలో పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంల గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే విద్యార్థుల తో మాట్లాడి వారికి ఉన్న అవగాహనను పరిశీలించారు. ఇటీవల రీజినల్ స్థాయిలో జరిగిన క్విజ్ కాంపిటీషన్లో ప్రథమ బహుమతి పొందిన దీక్షను అభినందించారుకౌమార దశలోని విద్యార్థులందరికీ హెచ్ఐవి గురించి పూర్తి అవగాహన కలిగి ఉండాలని , హెచ్ఐవి గురించి మాట్లాడడానికి వెనకాడకూడదని,ఒక్కొక్క విద్యార్థి తనకు దగ్గరగా ఉన్న బంధువులు స్నేహితులు ఐదుగురికి అవగాహన కలిగించాలని ఆ ఐదుగురు ఒక్కొక్కరు మరో ఐదుగురికి అవగాహన కలిగించేలా చేయాలని , ఈ చైన్ ను కంటిన్యూ చేసినట్లయితే సమాజం లో ప్రతి ఒక్కరికి సమాచారం అందుతుందన్నారు.హెచ్ఐవి తో బాధపడుతున్న వారి పట్ల వివక్ష ఉండకూడదని తెలియజేయాలని డాక్టర్ టాంజిన్ డైకిడ్ పేర్కొన్నారు. ముఖ్యంగా నాలుగు విధాలుగా మాత్రమే 1.అపరిచితులతో సురక్షితం గాని లైంగిక సంపర్కం 2.హెచ్ఐవి తో కలుషితమైన సూదులు సిరంజీలు వాడడం ద్వారా3.హెచ్ఐవి తో కలుషితమైన రక్తాన్ని మరొకరికి ఎక్కించడం ద్వారా 4.హెచ్ఐవి సోకిన తల్లి నుండి పుట్టబోయే బిడ్డకు , సోకుతుందని కావున పై విషయాలపై తగిన జాగ్రత్తలు తీసుకునే విధంగా ప్రత్యేక అవగాహన కలిగించాలన్నారు.

అనంతరం కడిపికొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. పీ హెచ్ సి లో నిర్వహిస్తున్న హెచ్ఐవి, టెస్టులను ఎంతమందికి నిర్వహించారు,గర్భిణీ స్త్రీలకు టెస్టులు, కౌన్సిలింగ్ ఏ విధంగా నిర్వహిస్తున్నారు, రికార్డులు పరిశీలించి,టెస్టింగ్ కిట్లు అందుబాటులో ఉన్నయా పరిశీలించారు. లేబరేటరీని పరిశీలించారు. క్షేత్రస్థాయి సిబ్బంది అయిన ఏఎన్ఎంలు మరియు ఆశలు గర్భిణి స్త్రీలకు ఎప్పుడు పరీక్షలు చేస్తున్నారు, ఏ విధంగా కౌన్సిలింగ్ చేస్తున్నారు, ఒకవేళ గర్భిణీ స్త్రీ హెచ్ఐవి పాజిటివ్ గా ఉన్నట్లయితే తల్లి నుండి బిడ్డకు రాకుండా ఏ విధమైనటువంటి సేవలు అందుబాటులో ఉన్నాయి తదితర అంశాలను గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రామాలలో వివిధ సందర్భాల్లో నిర్వహిస్తున్న సమావేశాలలో హెచ్ఐవి సంక్రమించకుండా తీసుకోవలసినటువంటి చర్యల గురించి,




టెస్టింగ్ చికిత్స సౌకర్యాల గురించి తెలియజేయాలన్నారు.

అనంతరం హనుమకొండ టీబీ ఆసుపత్రిలో ఉన్నటువంటి సంపూర్ణ సురక్ష కేంద్రాన్ని సందర్శించి వారు క్షేత్రస్థాయిలో నిర్వహిస్తున్నటువంటి ఉచిత సమగ్ర ఆరోగ్య పరీక్షల శిబిరాల గురించి, వివిధ వ్యాధులపై అవగాహన కల్పించడంతోపాటు బీపీ ,షుగర్ ,టీబీ, హెపటైటిస్, సుఖ వ్యాధులు హెచ్ఐవి లాంటి జబ్బులకు సంబంధించిన వ్యాధి నిర్ధారణ పరీక్షల గురించి , టెస్టింగ్ ట్రీట్మెంట్ ఫాలో లకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించడం జరిగింది. డ్యూ లిస్టు ప్రకారం తగిన ఫాలోఅప్ సేవలు అందించాలన్నారు.ఎంజీఎం ఆసుపత్రిలోని ఏ ఆర్ టి సెంటర్ ను , ఐ సి టి సి ని , హెచ్ఐవి వైరల్ లోడ్ టెస్టింగ్ లాబరేటరీని, కౌన్సిలింగ్ కేంద్రాన్నిమైత్రి ట్రాన్స్ క్లినిక్ లను సందర్శించి అందులోని ప్రతి విభాగంలోని డాక్టర్లు, టెక్నీషియన్లు, కౌన్సిలర్లతో వారు చేస్తున్న టెస్టులు, చికిత్స, కౌన్సిలింగ్, ఫాలో అప్ సేవల విధానాన్ని క్షుణ్ణంగా అడిగి తెలుసుకుని సంబంధించిన రికార్డులను పరిశీలించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో హనుమకొండ డిఎంహెచ్ఓ డాక్టర్ అల్లెం అప్పయ్య వరంగల్ డిఎంహెచ్ఓ డాక్టర్ బి సాంబశివరావు, ఎంజీఎం సూపర్ ఇంటెండెంట్ డాక్టర్ కిషోర్ కుమార్, అడిషనల్ డీఎంహెచ్వో డాక్టర్ టి మదన్మోహన్రావు, రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ జాయింట్ డైరెక్టర్లు డాక్టర్ రవికుమార్, డాక్టర్ శిల్ప ,డాక్టర్ టి అనురాధ , శ్రీ కె ప్రసాద్ ఎం రమేష్, శ్రీ మధుసూదన్ డిడి ల్యాబ్ సర్వీసెస్ శ్రీమతి కే హరిత ఏడి ల్యాబ్ సర్వీసెస్,ఏఆర్టి సెంటర్ వైద్యులు డాక్టర్ సిహెచ్ సూర్య ప్రకాష్ ,డాక్టర్ రామ్ మనోహర్ రావు, ప్రోగ్రాం అధికారి డాక్టర్ మోహన్ సింగ్ ,జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ మేనేజర్ శ్రీమతి స్వప్న మాధురి జిల్లా మాస్ మీడియా అధికారి వి అశోక్ రెడ్డి, రామకృష్ణ, కమలాకర్, ట్రాన్స్జెండర్స్ రాష్ట్ర అధ్యక్షులు లైలా, ఇక్బాల్ పాషా ఐ సి టి సి కౌన్సిలర్లు ,స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ ను కలిసిన నాకో బృందం జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ టాంజిన్ డైకిడ్ మరియు బృందం హనుమకొండ జిల్లా కలెక్టర్ శ్రీమతి స్నేహ శబరిష్ ని కలిసి ఈరోజు జిల్లాలో ఎయిడ్స్ నియంత్రణ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ,సంపూర్ణ సురక్ష కేంద్రం, మరియు ఎంజీఎం ఏఆర్టి సెంటర్ల సందర్శించిన వివరాలను ఇతర అంశాలను గురించి వివరించారు.

# ఘనంగా వాల్మీకి జయంతి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

మహనీయుల జీవిత చరిత్రలను తెలుసుకోవడం ద్వారా వారి మార్గంలో పయనించి అనుకున్న లక్ష్యాలను సునాయాసంగా సాధించవచ్చు అనడానికి వాల్మీకి మహర్షి జీవితం నిదర్శనమని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.

కలెక్టరేట్లో గురువారం బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వాల్మీకి జయంతి వేడుకలు నిర్వహించారు.వాల్మీకి చిత్రపటానికి కలెక్టర్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, బీసీ సంక్షేమ శాఖ అధికారి పుష్పలత, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# పార్లమెంట్ నియోజకవర్గ పరిధి ఆలయాల అభివృద్ధిపై పురావస్తు శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన - వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పర్యాటక రంగ అభివృద్ధికి అధికారులు సమన్వయంతో కృషి చేయాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. మంగళవారం హనుమకొండలోని కనకదుర్గ కాలనీలోని తన కార్యాలయంలో పురావస్తు శాఖ అధికారులతో పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య సమీక్షసమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ, ఉమ్మడి వరంగల్ జిల్లాలోని చారిత్రక ఆలయాలు, కాకతీయ వారసత్వ సంపదను పునరుద్ధరించాలంటూ పురావస్తు శాఖ అధికారులకు ఎంపీ సూచించారు. తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, ఆధ్యాత్మిక వారసత్వాన్ని భవిష్యత్ తరాలకు అందించాలంటే ఆలయాల పునరుద్ధరణ పనులు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. వరంగల్ వేయి స్తంభాల ఆలయంలోని కల్యాణ మండపం మరమ్మతులు, విగ్రహ ప్రతిష్టాపన, శ్రీ భద్రకాళి ఆలయం, చిల్పూర్ లోని శ్రీ బుగులు వెంకటేశ్వరస్వామి ఆలయాల అభివృద్ధి తో పాటు, భూపాలపల్లి జిల్లాలోని నపాక ఆలయం, కోటగుళ్లు, రెడ్డి గుడి ప్రత్యేక శిలలపై నిర్మితమైన ఆలయాల పునరుద్ధరణకు పైలెట్ ప్రాజెక్టు కింద పనులు వేగవంతం చేయాలని సూచించారు. అలాగే వరంగల్ కోటలో ఉన్న 14 ఆలయాలకు పునరుద్ధరణ పనులను పూర్తి చేయాలన్నారు.వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గంలోని శంబునిగుడి, గణపేశ్వర స్వామి దేవాలయం కోటగుల్లు, ఏకవీర/ఎల్లమ్మ ఆలయం, రెడ్డి గుడి దేవాలయం, త్రికూట దేవాలయాలు, కోటబురుజులు ద్వారాలు, సర్వయ్ పాపారాయుడు కోట, పాండవులు గుట్ట, సర్వతోభద్ర టెంపుల్,వేణుగోపాల స్వామి దేవాలయం,పద్మాక్షి ఆలయం, పంచకూటాలయాలను ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియాకు కేటాయిస్తే ఆలయాల అభివృద్ధి మరింత జరుగుతుందని వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్తానని ఎంపీ తెలిపారు. అనంతరం పురవస్తు శాఖ అధికారులు, స్థానిక శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి గారితో కలిసి వేయి స్తంభాల ఆలయాన్ని ఎంపీ డా. కడియం కావ్య స్వయంగా పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో ఆర్కియాలజిస్ట్ సూపరింటెండింగ్ నిహిల్ దాస్, అసిస్టెంట్ సూపరింటెండింగ్ ఆర్కియాలజిస్ట్ రోహిణి పాండే, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# నిషేధిత మావోయిస్టు పార్టీ డివిజన్ కమిటీ కార్యదర్శి మంద రూబెన్ వరంగల్ సీపీ ఎదుట లొంగుబాటు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

నిషేదిత సి.పి.ఐ మావోయిస్టు పార్టీ డివిజన్ కమిటీ కార్యదర్శి,సౌత్ బస్తర్,డివిజనల్ కమిటీ సభ్యుడు, దండాకారుణ్య స్పెషల్ జోనల్ కమిటీ కి చెందిన మంద రూబెన్,ఏకన్నన్నఏమంగన్నఏసురేష్(67) వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఎదుట మంగళవారం లొంగిపోయాడు.ఈ లొంగుబాటుకు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ వివరాలు వెల్లడిస్తూ హన్మకొండ జిల్లా,హసన్ పర్తి మండలం,వంగపాడు గ్రామానికి చెందిన మంద రూబెన్,ఏకన్నన్నఏమంగన్నఏసురేష్ 1979 సంవత్సరంలో కాజీపేటలోని ఆర్. ఈ.సిలో హాస్టల్ మెస్ విభాగంలో పనిచేస్తున్న సమయంలో రాడికల్స్ యూనియన్స్ నిర్వహించే సంస్కృతిక కార్యక్రమాలకు ఆకర్షితుడై మావోయిస్టు పార్టీమాజీ ప్రధాన కార్యదర్శి,ఒక్కప్పటి ఆర్. ఈ.సి పూర్వ విద్యార్థి నంబాల కేశవరావు పిలుపు నందుకొని మావోయిస్టు పార్టీ లో చేరి అజ్ఞతంలోని వెళ్ళిపోయాడు. 1981సంవత్సరం నుండి 1986 వరకు నేషనల్ పార్క్ దళ కమాండర్ లంక పాపిరెడ్డి నాయకత్వం దళ సభ్యుడుగా కుంట, బస్టర్ ప్రాంతాల్లో పనిచేసాడు.1987లో మావోయిస్టు పార్టీ నాయకత్వం రూబెన్ ను ఏరియా కమిటీ సభ్యుడిగా అప్పగించడం జరిగింది 1991లో అనారోగ్యం కారణంగా చికిత్స కోసం కొత్తగుడెం కు వెళుతున్న సమయంలో చత్తీస్గఢ్ పోలీసులు అరెస్ట్ చేసి జగదల్పూర్ జైలు తరలించగా,ఒక సంవత్సరం అనంతరం రూబెన్ మరో ముగ్గురు ఖైదీలతో కలసి జైలు నుండి తప్పించుకున్నాడు. 1992 లో జైలు తప్పించుకున్న రూబెన్ తిరిగి మావోయిస్టు పార్టీ లో కలిసి ఏరియా కమిటీ సభ్యుడిగా కుంట, అబుజ్ మడ్ ప్రాంతాల్లో 1999 వరకు పనిచేసాడు. ఇదే సంవత్సరంలో సెంట్రల్ కమిటీ సభ్యుడు రావుల శ్రీనివాస్ ఏరామన్న గోపన్న నేతృత్వంలో బీజాపూర్ జిల్లా, గుండ్రాయి గ్రామానికి చెందిన పొడియం భీమే తో రూబెన్ కు వివాహం జరిపించారు. 2005 సంవత్సరం డివిజన్ కమిటీ సభ్యుడి పనిచేస్తున్న సమయంలో అనారోగ్యం కారణంగా పార్టీ ఆదేశాలతో రూబెన్ గుండ్రాయి గ్రామంలోనే భార్య, పిల్లలతో నివాసం వుంటూ, కోళ్లు, గొర్రెలు ఫారాలు నిర్వహిస్తూనే స్థానిక గ్రామ కమిటీలతో కలసి చురుకుగా పని చేసే వాడు. ఇదే సమయంలో




మావోయిస్టు పార్టీ నాయకులతో పాటు దళ సభ్యులకు షెల్టర్, భోజన వసతులను కల్పిస్తూనే పోలీసుల కదలికలను గమనిస్తూ మావోయిస్టులకు సమాచారం అందిస్తూ మావోయిస్టు పని చ చేసేవాడు. అనారోగ్యం బాధపడుతున్న రూబెన్, ఉద్యమంలో పాల్గోడంలో శరీరం సహకరించకపోవడం ముఖ్యంగా మావోయిస్టు సిద్దాంతాలకు కాలం చెల్లిపోవడం, ప్రజలకు మావోయిస్టులపై వ్యతిరేకత రావడంతో పాటు తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న పురావాస పథకాల ద్వారా ప్రశాంతవంతమైన వాతావరణంలో తన కుటుంబ సభ్యులతో జీవించాలని, నిర్ణయించుకొని పోలీసుల ఎదుట రూబెన్ లొంగిపోవడం జరిగిందని సీపీ తెలియజేశారు.రూబెన్ పాల్పడిన నేరాల వివరాలు కుంట దళ సభ్యుడిగా పనిచేసే సమయంలో పెద్ద కెడువాల్,పండోడు,పిడిమాల్,బండారిపాడు గ్రామాలకు చెందిన గ్రామస్తులను దళ సభ్యులతో కలసి హత్యలు చేయడంతో పాటు,ఎలమకొండా గ్రామ సర్పంచ్ ను హత్య చేసిన సంఘటనల్లో నిందితుడు.

1988లో గొల్లపల్లి-మారాయి గూడ మార్గం లో పోలీసుల కాన్వాయి పై మావోయిస్టుల కలసి 20 మంది సి. ఆర్. పై. ఎఫ్ పోలీసులను దారుణంగా హత్య చేసి వారి ఆయుధాలను పట్టుకొని పోయిన సంఘటనలో నిందితుడు.1990లో సెంట్రల్ కమిటీ సభ్యుడు గోపన్నతో కలసి తుర్లపాడు పోలీస్ స్టేషన్ పై దాడి చేసిన ఘటన లో రూబెన్ నిందితుడు.

రూబెన్ పై 8లక్షల రూపాయల రివార్డ్ వుందని పోలీస్ కమిషనర్ వెల్లడించారు.

# చారిత్రాత్మక శ్రీ గోవిందరాజల స్వామి గుట్టపై సామూహిక విష్ణు సహస్రనామ పారాయణం

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.




చరిత్రకు నిలియమైన మన వరంగల్ నగర నడి మధ్యన గోవిందాద్రి కొండపై స్వయంభుగా వెలసిన శ్రీదేవి భూదేవి నీలాదేవి సతీసమేతుండైన శ్రీ గోవిందరాజ స్వామి గుట్టపైన మంగళవారం ఉదయం 10 గంటలకు గోవిందాద్రి గోశాల విష్ణు సహ స్రనామ పారాయణ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ గర్నెపల్లి మాధవి సుధాకర్ ఆధ్వర్యంలో వారి సహచర భక్త బృందం చే గోవిందాద్రి గుట్టపైన సామూహిక విష్ణు సహస్రనామ పారాయణం నిర్వహించబడినది శ్రీ గోవిందరాజ స్వామి దేవాలయ ప్రధాన అర్చకులు వరయోగు ల శ్రీనివాస స్వామి పర్యవేక్షణలో వందలాదిగా భక్తులు విచ్చేసి గోవిందరాజస్వామి దివ్య సన్నిధానం సామూహిక విష్ణు సహస్రనామ పారాయణాన్ని పఠించడం జరిగినది

పై కార్యక్రమంలో ఆలయ అర్చకులు గోవిందాద్రి గోశాల వ్యవస్థాపకులు వరయోగుల లక్ష్మణ స్వామి వరయోగుల ప్రసాద్ స్వామి మరియు వారియోగుల మురళీకృష్ణ స్వామి లతోపాటు విష్ణు సహస్రనామ భక్తబృందం గర్నెపెల్లి సుధాకర్. మాధవి. లక్ష్మి. లావణ్య. దీపిక. రాజేశ్వరి. శోభ లతోపాటు భక్తులు రవీందర్. బుచ్చన్న. రామేశ్వరరావు. వెంకటేశ్వర్లు. మల్లికార్జున్ లతోపాటు వందలాదిగా భక్తులు విచ్చేసి ఆ గోవిందరాజ స్వామి వారి సన్నిధానంలో సామూహిక విష్ణు సహస్రనామ పారాయణ అని ఎంతో వైభవోభితంగా నిర్వహించబడినది పై కార్యక్రమంలో పాల్గొన్న భక్తులందరికీ శ్రీ గోవిందరాజ స్వామి దేవాలయ ప్రధాన అర్చకులు శ్రీ వరయోగుల శ్రీనివాస స్వామి మంగళ శాసనం చేసి తీర్థ శతగోప ప్రసాదములను అందించడం జరిగినది.



# స్మృతి వనం గ్రీన్ల్యాండ్ ప్రాజెక్ట్ పోస్టర్ను ఆవిష్కరించిన అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



హన్మకొండ జిల్లా అదనపు కలెక్టర్ శ్రీ వెంకట్ రెడ్డి ఈ రోజు స్మృతి వనం %-% గ్రీన్ల్యాండ్ ప్రాజెక్ట్ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ పోస్టర్ను కేర్ అండ్ క్యూర్ సంస్థ ఆధ్వర్యంలో, ఆ సంస్థ వ్యవస్థాపకుడు మరియు గ్రీన్ల్యాండ్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ డా. ఆచార్య రవి కుమార్ వెలుదండి రూపొందించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, గ్రీన్ల్యాండ్ ప్రాజెక్ట్ యొక్క ప్రధాన లక్ష్యం గ్రేటర్ వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్ జి డబ్ల్యుఎంసి పరిధిలో విస్తృతంగా పచ్చదనాన్ని పెంపొందించడం మరియు పర్యావరణ సమతుల్యతను స్థాపించడం అని తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ శాఖలతో పాటు ప్రజల సహకారం కూడా అత్యవసరమని ఆయన అన్నారు.మీ మొక్కతో వరంగల్ భవిష్యత్తు” అనే నినాదంతో ప్రారంభమైన ఈ ప్రాజెక్ట్ ద్వారా పౌరుల్లో పర్యావరణ అవగాహనను పెంపొందించి, భవిష్యత్తు తరాల కోసం హరిత భవిష్యత్తు నిర్మించడమే లక్ష్యమని తెలిపారు.ఈ సందర్భంగా డా. ఆచార్య రవి కుమార్ వెలుదండి మాట్లాడుతూ, “ఒక మొక్కను నాటడం అంటే ఒక ప్రాణాన్ని సృష్టించడం. ప్రతి పౌరుడు హరిత వరంగల్ నిర్మాణంలో భాగస్వామి కావాలి,” అని పిలుపునిచ్చారు.ప్రాజెక్ట్లో భాగంగా ఎంపిక చేసిన ప్రాంతాల్లో 'స్మృతి వనాలు' ఏర్పాటు చేయబడతాయి. వీటిలో ప్రజలు తమ కీర్తిశేషుల జ్ఞాపకార్థం మొక్కలు నాటే అవకాశం కల్పించబడుతుంది.ప్రాజెక్ట్ నిర్వాహకులు ప్రజలందరినీ తమ వంతు పాత్రగా ప్రతి ఇంటి వద్ద కనీసం ఐదు మొక్కలు నాటాలని, ఈ తరం మరియు రానున్న తరాలకు పచ్చదన వారసత్వాన్ని అందించాలని కోరుకున్నారు.

# శ్రీ గోవిందరాజుల స్వామి దేవాలయ ప్రాంగణంలో దామోదర దీపోత్సవం

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

మంగళవారం గోవిందరాజస్వామి దేవాలయ ప్రాంగణంలో దామోదర దీపోత్సవము మరియు స్వామివారి గిరి ప్రదక్షణ అంగరంగ వైభవంగా కార్యనిర్వాహణాధికారి మరియు పాలకమండలి చైర్మన్ మరిపల్లి సంజీవరావు గారు, అనువంశిల అర్చకుల ఆధ్వర్యంలో శ్రీ గోవిందా శ్రీ సేవాదళ్ గిరిప్రదక్షిణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమములో స్థానిక కార్పొరేటర్ చింతాకుల అనిల్ గారు, సేవాదళ్ గౌరవ సలహాదారులు జాతి రమేష్ , చింతాకుల సునీల్ , భారతి శ్రీనివాస్ , కొమ్ము రాజకుమార్ , తోట పూర్ణచందర్ రాష్ట్రీయ హిందూ పరిషత్ అధ్యక్షులు మండల భూపాల్ , అనువంశిక అర్చకులు, సేవాదళ్ ప్రతినిధులు పాల్గొని గిరి ప్రాంతంలో ఆధ్యాత్మిక వైభవంతో స్వామివారి రథోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో సేవా ప్రతినిధులు హరే రామ హరే కృష్ణ సంకీర్తనలతో సేవికాదళ్ మహిళామణుల కోలాట సంకీర్తన నడుమ అంగరంగ వైభవంగా జరిగినది.



# కులగణన సర్వేలో బీసీ జనాభా 56.33శాతం తేలినందున 42శాతం రిజర్వేషన్లు సమంజం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

పొలాస నరేందర్ జిల్లా అధ్యక్షులు బీసీ సాధికారిత సంఘం ఉమ్మడి కరీంనగర్ ఉత్తర తెలంగాణ స్వాతంత్ర్యం సిద్ధించి సుమారు 78 సం గడుస్తున్నప్పటికి బీసీలకు ఆర్థికంగా సామాజికంగా విద్యాపరంగా ఉపాధి ఉద్యోగ పరంగా సమ న్యాయం జరగడంలేదని కొన్ని ఏండ్ల పోరాట ఫలితంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం చేపట్టిన ఇంటింటా కులగణన సర్వేలో బీసీ జనాభా 56.33 శాతం తెలగా స్థానిక ఎన్నికల్లో,విద్య, ఉద్యోగాల్లో కేవలం 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ ,ప్రభుత్వం జీవో 9 ద్వార ఎన్నికలకు షెడ్యూల్ విడుదల చేస్తే,బీసీ వ్యతిరేకులు జీవో 9 ద్వార ఎన్నికలు జరపడం చట్ట విరుద్ధమని,బీసీల నోటికాడి బుక్కను ఎత్తగొట్టడానికి హైకోర్టును, సుప్రీం కోర్టును ఆశ్రయించడం ఎంతవరకు సమంజసమని, ఈ రోజు ఉదయం బీసీ సాధికారిత సంఘం కార్యాలయంలో జరిగిన బీసీ ముఖ్య నేతల సమావేశంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ మాట్లాడుతూ అన్నారు.

బిపి మండల్ కమీషన్(బిందేశ్వరీ ప్రసాద్ మండల్)కమీషన్ 1979 లో ఓబీసీలను గుర్తించి,దేశంలో 52 శాతం బీసులుగా గుర్తించడం జరిగిందని,నాటి మండల కమీషన్ సిఫార్సు పై కేంద్ర ప్రభుత్వ సంస్థల్లో విద్య,ఉద్యోగాల్లో27 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ,నాటి ప్రధాని విపి.సింగ్ ఆగష్టు 13,1990న ప్రకటిస్తే,రిజర్వేషన్ వ్యతిరేకులు కోర్టుల ద్వార అడ్డుకోగా,చివరకు 1992లో రిజర్వేషన్లు అమలయ్యేనని అదేవిధంగా 2018లో కెసిఆర్ ప్రభుత్వం బీసీలకు స్థానిక ఎన్నికల్లో 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ,జీవో 396 ను జారీ చేస్తే,బీసీ వ్యతిరేకులు సుప్రీం కోర్టు 2011లో 50 శాతం సీలింగ్ విధించిందని, కోర్టుకు వెళ్లి అడ్డుకున్నారనీ మళ్ళీ ఇప్పుడు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జారీ చేసిన 9 జీవోను హైకోర్టు సుప్రీం కోర్టుల ద్వార అడ్డుకుంటున్నారని నరేందర్ మండి పడ్డారు అఖిలపక్షంతో ప్రభుత్వం పకడ్బందీగా ముందుకెళ్ళి రిజర్వేషన్లు సాధించాలని విజ్ఞప్తి చేశారు సమావేశంలో బీసీ సాధికారిత సంఘం పట్టణ ప్రధాన కార్యదర్శి ఇల్లందుల వెంకటేష్,జిల్లా బీసీ నేతలు ఉయ్యాల భూమయ్య గౌడ్, సిహెచ్ రామస్వామి గౌడ్ మల్లారం దేవయ్య,కుంభం రవీందర్ ఎట్టెం సాయికృష్ణ మారం రాములు పి.శ్రీనివాస్





గోలు పర్శరాములు ఎద్దండి రమేష్ కె.శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ సదస్సుకు రాజన్న సిరిసిల్ల న్యాయవాదులు ఎంపిక

### ఢిల్లీ వేదికగా జరిగే ప్రతిష్ఠాత్మక కార్యక్రమంలో జిల్లా ప్రతినిధులు..

### జిల్లా న్యాయవాదులకు అరుదైన గౌరవం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

జాతీయ స్థాయిలో జరిగే ప్రతిష్ఠాత్మక న్యాయ విజ్ఞాన సదస్సులో పాల్గొనేందుకు రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన ఇద్దరు న్యాయవాదులు ఎంపికయ్యారు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి రాధిక జైస్వాల్ ఈ విషయాన్ని వెల్లడించారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ (నల్సా) ఆధ్వర్యంలో నవంబర్ 8 మరియు 9 తేదీలలో న్యూ ఢిల్లీలో "న్యాయ సహాయ డెలివరీ మెకానిజాన్ని బలోపేతం చేయడం" అనే కీలక అంశంపై జాతీయ సదస్సు నిర్వహించబడుతోంది. ?ఈ సదస్సులో పాల్గొనేందుకు తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టం ప్యానల్ అడ్వకేట్స్ మరియు పారాలీగల్ వాలంటీర్ల నుంచి ఇద్దరు చొప్పున ప్రతినిధుల పేర్లను కోరారు ?జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.నీరజ సూచనలతో జిల్లా నుంచి ప్రతిభ కనబరిచిన వారి పేర్లను పంపగా వారిలో ఇ.జ్యోతి (అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్) మరియు ఆర్. అరుణ (ప్యానెల్ అడ్వకేట్) జాతీయ సదస్సుకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఎంపికైన న్యాయవాదులు జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.నీరజను మర్యాద పూర్వకంగా కలిశారు. జాతీయ వేదికపై జిల్లాకు ప్రాతినిధ్యం వహించనున్న న్యాయవాదులను జిల్లా న్యాయవ్యవస్థ బార్ అసోసియేషన్ సభ్యులు అభినందించారు.



# ప్రణాళిక ప్రకారం రాజన్న ఆలయ విస్తరణ పనులు పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్ ఎం. హరిత

### వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ అభివృద్ధిపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష

### భీమేశ్వర ఆలయంలో అభివృద్ధి పనుల పరిశీలన

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం విస్తరణ, అభివృద్ధి పనులు ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం. హరిత ఆదేశించారు.ముందుగా శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని కలెక్టర్ మంగళవారం దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. దర్శనం అనంతరం కళ్యాణ మండపంలో వేద పండితులు, ఆలయ అర్చకులు కలెక్టర్ కు ఆశీర్వచనం చేశారు. వారికి ఆలయ ఈఓ రమాదేవి ప్రసాదం అందజేశారు. ఆలయ ప్రాంగణంలో చేపడుతున్న కట్టడాల కూల్చివేత పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం విస్తరణ, అభివృద్ధిపై ఆలయ అతిథి గృహంలో వీటీఏడీఏ, ఆలయ అధికారులు, అర్చకులు, ఆర్ అండ్ బీ, రెవెన్యూ, మున్సిపల్ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఆలయ విస్తరణ, అభివృద్ధిపై రూపొందించిన నమూనాను కలెక్టర్ కు క్షేత్ర ఆర్కిటెక్ట్ సూర్య నారాయణ మూర్తి విపులంగా వివరించారు. ప్రస్తుతం ఉన్న భవనాల కూల్చివేత పనులు, ప్రణాళిక ప్రకారం చేపడుతున్న చర్యలపై ఆరా తీశారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం. హరిత మాట్లాడారు. దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి వచ్చే భక్తులకు మెరుగైన సదుపాయాలు, మౌలిక వసతులు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులకు వీటీఏడీఏ ఆద్వర్యంలో శ్రీకారం చుట్టిందని తెలిపారు. ఆలయ విస్తరణకు పెండింగ్ లో ఉన్న పనులు పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. రోజూ వారీగా చేపట్టే పనుల వివరాలు ఇవ్వాలని సూచించారు. నిర్మాణ పనులు నాణ్యతతో చేపట్టాలని కాంట్రాక్టర్ కు ఆదేశించారు. అభివృద్ధి పనుల్లో భాగంగా ప్రతి రోజూ ముఖ్యమేనని, ఒక్కరోజు కూడా వృథా చేయకుండా పనులు కొనసాగించాలని తెలిపారు.

వచ్చే మేడారం సమ్మక్క – సారలమ్మ జాతరకు ముందు వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఇబ్బందులు కలగకుండా పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ నెలలో శృంగేరి పీఠాధిపతులు రానున్న సందర్భంగా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. సాధ్యాసాధ్యాలను పరిశీలించి పనులు ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని, క్షేత్ర స్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఉంటే వెంటనే యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ ఆదేశించారు.

### భీమేశ్వర ఆలయంలో క్షేత్ర స్థాయిలో పరిశీలన

భీమేశ్వర ఆలయంలో భక్తుల సౌకర్యార్థం అభిషేకం, అన్న పూజ, కోడె క్యూలైన్లో, కౌంటర్స్, ప్రసాదం తయారీ విభాగం ,నిత్య కళ్యాణము, సత్యనారాయణ వ్రతం మండపంతో పాటు పలు ప్రదేశాలను ఆలయ అధికారులు,





ఇంజనీరింగ్ విభాగాల అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో కలెక్టర్ పరిశీలించారు సమావేశంలో ఆర్అండ్ బీ సీఈ రాజేశ్వర్ రెడ్డి ఆలయ ఈఓ ఎల్.రమాదేవి, క్షేత్ర ఆర్కిటెక్ట్ సూర్య నారాయణ మూర్తి, ఆర్అండ్ బీ ఈఈ నరసింహ చారి, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, తహసీల్దార్ విజయ ప్రకాష్ రావు, వీటీఏడీఏ సెక్రటరీ అన్సార్, ఆలయ ఇన్చార్జి స్థానాచారి నమిలికొండ ఉమేష్, ప్రధాన అర్చకులు ఈశ్వర గారి సురేష్, ఉప ప్రధాన అర్చకులు చంద్రగిరి శరత్, ఆలయ ఈ ఈ రాజేష్ మరియు ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా మోటారు వాహనముల ఆధ్వర్యంలో ప్రత్యేక తనిఖీలు

### రాజన్న సిరిసిల్ల జిల్లా మోటారు వాహనముల తనిఖీ అధికారి వంశీధర్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా రవాణా శాఖ అధికారి ఆదేశానుసారం చందుర్తి రుద్రంగి వేములవాడ మండలాల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించి నాలుగు వాహనములను సీజ్ చేసిన రవాణా శాఖ మోటారు వాహన తనిఖీ అధికారి మరియు సహాయక మోటారు వాహముల తనిఖీ అధికారులు.ఇట్టి వాహన తనిఖీలో భాగంగా సరియగు వాహనముల పత్రాలు లేని నాలుగు వాహనంలోనూ సీజ్చేసినట్టు తెలిపారు. జిల్లాలో టాక్స్ కట్టకుండా ఫిట్నెస్ లేకుండా మరియు బీమా పత్రాలు పొల్యూషన్ సర్టిఫికెట్ లను వాహనమునకు సంబంధించి అన్ని పత్రాలను వాహనంల వెంట పెట్టుకోవాలని తెలిపిన అధికారులు అలాగే ఎవరైతే థాంక్స్ కట్టకుండా రోడ్డుపై వాహనములను తిప్పిన వారి వాహనములకు 200% అధిక పన్నుతో టాక్స్ కట్టవలసి ఉంటుందని తెలిపారు. అదేవిధంగా వ్యక్తిగతంగా వాడే ద్విచక్ర వాహనములు మరియు కార్లు వాటి కాల పరిమితి మొదట తీసుకున్న సంవత్సరం నుండి 15 సంవత్సరముల వరకు ఉంటుందని తెలిపారు. ఇలా 15 సంవత్సరములు దాటిన సొంత వాహనములు గ్రీన్ టాక్స్ చెల్లించి మరియొక 5 సంవత్సరాలు వారి వాహనలను పునరుద్ధరించు కోవాల్సిందిగా తెలిపారు. లేనియెడల మీ సొంతానికి వాడుకొనే ద్విచక్ర మరియు కార్లు సీజ్ చేస్తామని తెలిపారు. ఈ తనిఖీలు నిరంతరం ఉంటాయాని తెలిపారు.ఇట్టి తనిఖీల్లో రాజన్న సిరిసిల్ల జిల్లా మోటారు వాహనముల తనిఖీ అధికారి వంశీధర్ మరియు సహాయక మోటారు వాహనముల అధికారి పృథ్వీరాజ్ వర్మ సిబ్బంది కానిస్టేబుల్ ప్రశాంత్ పాల్గొన్నారు.



# పదవులు వచ్చిన రాకున్నా పార్టీ కోసం నిలబడండి

### నాగిరెడ్డిపేట్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి (నాగిరెడ్డిపేట్ గ్రామం)**



ఎల్లారెడ్డి నియోజకవర్గం నాగిరెడ్డిపేట్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్ మాట్లాడుతూ ఎనిమిదో తారీకు హైకోర్టు తీర్పు నేపథ్యంలో పదవులు వచ్చిన రాకున్నా పార్టీ కోసం పనిచేయాలని అది నేనైనా ఆచరిస్తానని. మనకు నిబద్ధత కలిగిన శాసనసభ్యులు మదన్మోహన్ అండగా ఉంటారని ఒక్క రూపాయి కూడా జీతం తీసుకోకుండా పనిచేస్తున్న గొప్ప నాయకుడు ఎమ్మెల్యే మదన్మోహన్ అని తెలియజేశారు. అంతేకాకుండా దేశ విదేశాల్లో పేరు ప్రతిష్టలు వ్యాపారాలు ఉన్న అన్ని వదులుకొని ఎల్లారెడ్డి నియోజకవర్గం అభివృద్ధి కొరకు వచ్చాడని ఆ నాయకునీ నాయకత్వంలో ముందుకు సాగాలని శ్రీధర్ కూడా తెలియజేశాడు..

# ఏసీబీ వలలో చిక్కిన కరీంనగర్ డ్రగ్స్ కంట్రోల్ అధికారులు

### - 20వేల రూ. లంచం తీసుకుంటున్న సమయంలో పట్టుకున్న ఏసీబీ అధికారులు - ఇద్దరు అధికారులు ఒక ప్రైవేటు వ్యక్తి

**కరీంనగర్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 7 నీలగిరి వార్త:**

కరీంనగర్ పట్టణంలో డ్రగ్స్ కంట్రోల్ అధికారులు ఇద్దరు లంచం తీసుకుంటున్న సమయంలో ఏసీబీ అధికారులు దాడి.. రెడ్ అండ్ గా పట్టుకున్న అధికారులు అసిస్టెంట్ డైరెక్టర్ మర్యాలశ్రీనివాస్ ఏ( 01 )డ్రగ్ ఇన్స్పెక్టర్ కార్తీక్ భరద్వాజ్ ఏ (02) ప్రైవేట్ వ్యక్తి ఏ (03) గా కేస్ నమోదు చేయడం జరిగింది. బినామీ వ్యక్తి పేరు రాము అతను ప్రతి చోట్ల వసూలు చేస్తున్నారని అదేవిధంగా డాక్టర్ స్ట్రీట్ లో ఒక మెడికల్ షాప్ రెన్యువల్ కోసం 20000 రూపాయలు లంచం తీసుకోంగా రెడ్ అండ్ గా పట్టుకున్న ఏసీబీ అధికారులు ప్రైవేట్ వ్యక్తిని విచారించగా అతను ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ , కార్తీక్ భరద్వాజ్ పంపించినారు అని చెప్పడం జరిగింది .వెంటనే ఏసీబీ అధికారులు డ్రగ్స్ కంట్రోల్ కార్యాలయంలో దాడి చేసి రెడ్ అండ్ గా పట్టుకోవడం జరిగింది రేపు కోర్టులో హాజరు పరుస్తున్నారు



Press Note No. 176 Dated: 07.10.2025

ASSISTANT DIRECTOR (AO-1), DRUG INSPECTOR (AO-2), O/o DRUGS CONTROL ADMINISTRATION, KARIMNAGAR DISTRICT & ONE PRIVATE PERSON (A-3) ARE IN ACB NET

On 07.10.2025, the (AO-1) Sri Maryala Srinivasulu, Assistant Director, and (AO-2) Sri Karthik Bharadwaj, Drug Inspector, both from the O/o Drugs Control Administration, Karimnagar District, were caught red-handed by the ACB, Karimnagar Unit, at Vijetha Hospital, Karimnagar when they demanded and accepted the bribe amount of Rs. 20,000/- from the complainant through A-3 Sri Pulluri Ramu, Private Person for doing official favour, i.e., for having conducted the annual inspection of pharmacy of the complainant.

The tainted bribe amount of Rs. 20,000/- was recovered from the possession of the A-3 at his instance. Thus, the AO-1 & AO-2 performed thier duties improperly and dishonestly to obtain undue advantage.

Therefore, the AO-1, AO-2 & A-3 are being arrested and produced before the Hon'ble Special Judge for SPE & ACB cases, Karimnagar. The case is under investigation. The details of complainant are withheld for security reasons.

CELL PHONE NUMBER -1064 (TOLL FREE NUMBER):
In case of demand of bribe by any Public Servant, the public are requested to contact Toll Free Number of ACB i.e., 1064 for taking action as per Law. ACB Telangana can also be contacted through social media platforms whatsapp (9440446106), facebook (Telangana ACB), X/formerly twitter (@Telangana ACB). The name and details of the victim/complainant will be kept secret.

P.R.O.
Anti-Corruption Bureau,
TG., Hyderabad.



# చీఫ్ జస్టిస్ పై దాడి రాజ్యాంగం పై దాడి దాడికి యత్నించిన న్యాయవాదిపై జీవితకాల నిషేధం విధించాలి

### బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

సుప్రీంకోర్టులో కేసు విచారణ సమయంలో చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయ్ పై సోమవారం ఓ లాయర్ దయాస్ వద్దకు వెళ్లి షూ తీసి ఆయనపై విసిరేందుకు ప్రయత్నించడం రాజ్యాంగంపై దాడి అని వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం అన్నారు మంగళవారం దాడికి ప్రయత్నించడాన్ని నిరసిస్తూ కోర్టు ప్రధాన ద్వారం ముందు న్యాయవాదులతో నిరసన తెలిపి కోర్టు విధులను బహిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజే పై దాడికి యత్నించిన లాయర్ పై జీవితకాల నిషేధం విధించాలని భారత రాజ్యాంగ రక్షకుడైన చీఫ్ జస్టిస్ పై దాడిపట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం నిర్దాక్షిణ్యంగా వ్యవహరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కట్కం జనార్దన్, క్రీడల కార్యదర్శి మనోహర్,నాగుల సత్యనారాయణ విద్యాసాగర్ రావు దేవేందర్, రాజు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ వెంకటేశ్వర స్వామివారి రథోత్సవంలో పాల్గొన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

### మాజీ మంత్రి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్యే కేటిఆర్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



రాజన్న సిరిసిల్ల పట్టణంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా శ్రీ వెంకటేశ్వర స్వామివారి రథోత్సవంలో పాల్గొన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఇక్కడ బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య జిందం చక్రపాణి ప్రజాప్రతినిధులు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం

## బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు తాటికొండ విక్రమ్ గౌడ్

**కరీంనగర్ ప్రతినిది**
**. అక్టోబర్ 7 నీలగిరి వార్త**

బీసీ సంక్షేమ అనుబంధ సంఘ ఆధ్వర్యంలో కోర్టు చౌరస్తా లో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు తాటికుండ విక్రమ్ గౌడ్, బీసీ సంక్షేమ అనుబంధ సంఘ నాయకులు పూలమాలవేసి వినతి పత్రం సమర్పించినారు. అనంతరం విక్రం గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీసీలమంతా గత 22 నెలలుగా పోరాటం చేసి సాధించుకున్న 42 శాతం రిజర్వేషన్ల చట్టాన్ని గవర్నర్ ఆమోదించాలని , ఈ రిజర్వేషన్లను అడ్డుకుంటే రాష్ట్రంలో అగ్గి రాజేస్తం అని 42% రిజర్వేషన్లు బీసీలకు ఎవరికి ఇచ్చే బిక్ష కాదు అని విక్రమ్ గౌడ్ హెచ్చరించారు. రెడ్డి సంఘం నేతలు అడుగడుగునా అడ్డుకుంటున్న విషయం మీకు తెలియనిది కాదు, ఇలాంటి సమయంలో బీసీలను 42 శాతం రిజర్వేషన్ లు రక్షించుకోవడానికి క్షేత్రస్థాయిలో ప్రజా ఉద్యమానికి పూనుకోవాల్సిన అవసరం ఏర్పడింది, రెడ్డి సంఘం వేసిన రిజర్వేషన్ల వ్యతిరేక పిటిషన్ ఈనెల 8వ తేదీన రాష్ట్ర హైకోర్టులో విచారణకు రానున్నది కావున ఈ అన్ని విషయాలను పరిగణలోకి తీసుకొని బీసీ జాతిని అవమానిస్తూ, మనకు రావాల్సిన రాజ్యాంగబద్ధమైన వాటను అడ్డుకుంటున్న రిజర్వేషన్ వ్యతిరేకులకు బుద్ధి చెప్పడానికి ఈరోజున (7 తేదీన) మన జిల్లా, నియోజకవర్గ, మండల కేంద్రాలలో మన మహనీయులైన మహాత్మ జ్యోతిబాపూలే, బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాల వద్ద శాంతియుతంగా ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలనిబీసీ ఉద్యమ నేత బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శీనన్న పిలుపును ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు ఎన్నం ప్రకాష్, బీసీ సంక్షేమ



సంఘం జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్ , వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు , జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ , విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నారోజు రాకేష్ చారి , యువజన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు సంజీవ్ , రాష్ట్ర కార్యదర్శి కోడూరి పరశురామ్ గౌడ్ , రాష్ట్ర సహాయ కార్యదర్శి రంగు సంపత్ గౌడ్, రాష్ట్ర ప్రచారకర్త జి ఎస్ ఆనంద్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు మాచర్ల అంజయ్య గౌడ్ , పార్లమెంట్ కన్వీనర్ కాయతోజి బ్రహ్మచారి , గంగిపల్లి అరుణ , దేవరకొండ సంతోషిని , బోయిని ప్రశాంత్ , బియ్యం తిరుపతి బీసీ సంక్షేమ అనుబంధ సంఘ నాయకులు పాల్గొన్నారు..

# ఆదర్శప్రాయుడు వాల్మీకి మహర్షి

## - బి.వెంకన్న..

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి**

పరిస్థితుల ప్రభావం కారణంగా కిరాతకుడిగా వ్యవహరించినా గొప్ప తపస్సుతో మహనీయుడుగా నిలిచి ప్రపంచానికి జ్ఞాన జ్యోతిని చూపించిన కారుణ్యమూర్తి వాల్మీకి అని సృష్టి ఉన్నంత వరకు వాల్మీకి మహర్షి జీవితం స్ఫూర్తిని ఇస్తూనే ఉంటుందని సింగరేణి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూవ్ మెంట్ బి.వెంకన్న పేర్కొన్నారు. హైదరాబాద్ సింగరేణి భవన్ కేంద్రంగా మంగళవారం ఉదయం వాల్మీకి మహర్షి జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బి. వెంకన్న మాట్లాడుతు ఒక బోయవాడుగా అటవీ ప్రాంతంలో నివసిస్తూ ఆ తర్వాత రచయితగా, మహర్షిగా పరిణామం చెంది రామాయణ కావ్యాన్ని లోకానికి అందించిన మహా కవి వాల్మీకి మహర్షి లోకానికి ఆదర్శప్రాయం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ కోఆర్డినేషన్ మరియు మార్కెటింగ్ తాడబోయిన శ్రీనివాస్ సహా వివిధ విభాగాల అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.



# కలెక్టరేట్లో ఘనంగా మహాకవి వాల్మీకి జయంతి వేడుకలు

## - బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త**

మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహాకవి వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ విక్టర్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, "మహర్షి వాల్మీకి ఆదికవి, ఆయన రచించిన రామాయణం నిత్యనూతన గ్రంథం. ఆయన చూపిన సత్యం, ధర్మం, న్యాయం మార్గం ప్రతి మనిషి జీవనానికి మార్గదర్శకం" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ, ట్రైని డిప్యూటీ కలెక్టర్ రవితేజ, కలెక్టరేట్ ఏవో, డిఎస్సీడీవో వెంకటేష్, డిఎం డబ్ల్యు సతీష్ యాదవ్, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జయరాజ్ , సహాయ బీసీ అభివృద్ధి అధికారి చక్రధర్ , నరేష్ , అశ్వాక్, జీవన్, శాంతయ్య, స్వామి, తిరుమల తదితరులు పాల్గొన్నారు.



# జస్టిస్ బీఆర్ గవాయ్‌పై దాడినితీవ్రంగా ఖండిస్తున్నాం

## - నల్లాల శ్రీనివాస్ బి ఎస్ పి జిల్లా అధ్యక్షులు

**కరీంనగర్ ప్రతినిధి అక్టోబర్ 7 నీలగిరి వార్త**

దేశ న్యాయ వ్యవస్థలో అత్యున్నత స్థానంలో ఉన్న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయిపై సనాతన ధర్మం ముసుగులో జరిగిన మనువాద దాడిని బహుజన్ సమాజ్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది.దాడి దేశ న్యాయ వ్యవస్థ చరిత్రలో ఒక చీకటి రోజు.భారత రాజ్యాంగం, న్యాయ వ్యవస్థ స్వతంత్రత,లౌకిక ప్రజాస్వామ్యంపై జరిగిన దాడిగానే అన్నారు . దేశంలో దళితులకు అత్యున్నత పదవులు దక్కుతున్నప్పటికీ,ఆధిపత్య కులాల నుండి అవమానాలు మాత్రం తప్పడం లేదు.దీనికి ప్రత్యక్ష సాక్ష్యమే జస్టిస్ బి.ఆర్.గవాయిపై జరిగిన దాడి.దేశంలో గొప్ప స్థానంలో ఉన్న వ్యక్తికి ఇంత అవమానం జరిగింది అంటే సామాన్యుల పరిస్థితి ఏరకంగా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు.ఈ దేశంలో వేల ఏళ్లుగా అవమానాలకు గురవుతున్న జాతులకు ఆత్మగౌరవం దక్కాలంటే రాజ్యాధికారం దక్కాలి.రాజ్యాధికారం దక్కనంతకాలం మన జాతులకు అవమానాలు, అణిచివేతలు, దాడులు తప్పవు.ఈ దేశంలో రిజర్వేషన్ల ద్వారా ఎస్సీ,ఎస్టీ, బీసీ,మైనారిటీ వర్గాలకు చెందిన వ్యక్తులు ఎంతటి ఉన్నత స్థాయి పదవులు అనుభవించిన సరే,వాళ్ళకు ఆత్మగౌరవం,రక్షణ రెండూ ఉండవు.ఇంతకాలం అవమానాలు, అణిచివేతలకు గురైన వర్గాల ప్రజలే ఇప్పుడు దేశాన్ని పాలించాల్సిన అవసరం ఉంది. అప్పుడు మాత్రమే మన జాతులకు సామాజిక న్యాయం, ఆత్మగౌరవం దక్కుతుంది. డా.బి.ఆర్ అంబేద్కర్ కలలు కన్న రాజ్యాధికార సాధన కోసం మాన్యవర్ కాన్షీరామ్ బీఎస్పీని స్థాపించారు, ఉత్తర్ ప్రదేశ్ లో దళితులకు రాజ్యాధికారం దక్కేలా కృషి చేశారు. బెహన్ కుమారి మాయావతి ఈ లక్ష్యాన్ని




సాధించేందుకు మనువాదులతో అహర్నిశలు పోరాటం చేస్తున్నారు. జస్టిస్ బి.ఆర్.గవాయికి బీఎస్పీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుంది.ఎస్సీ,ఎస్టీ,బీసీ కుల సంఘాల నాయకులు జస్టిస్ బి.ఆర్ గావాయి పై జరిగిన దాడిని గమనించాలి. సనాతన ధర్మం ముసుగులోజరుగుతున్న ఇటువంటి అమానవీయ దాడులను తీవ్రంగా ఖండించాలి. రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలి అని అన్నారు మీడియాజిల్లాఇంచార్జ్ అక్కిబాలకిషన్, జిల్లాకోశాధికారి ఉల్లెందుల మహేష్, మానకొండూర్ అసెంబ్లీ అధ్యక్షులు కుమ్మరి సంపత్, చొప్పదండిఅసెంబ్లీ ఉపాధ్యక్షులు బండరకంటి సామెల్,మ్యాక సాయి,తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎంలను భద్రపరిచిన గదుల వద్ద రక్షణ చర్యలను పరిశీలించిన కలెక్టర్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త**

మంగళవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ జిల్లా కేంద్రంలో గల ఎలక్షన్ గోడౌన్ జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ విక్టర్ తో కలిసి సందర్శించి ఈవీఎంలను భద్రపరిచిన గదుల వద్ద రక్షణ చర్యలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సాధారణ తనిఖీల్లో భాగంగా ఇవిఎం గోడౌన్ సందర్శించి రక్షణ చర్యలను పరిశీలించడం జరిగిందని అన్నారు. అదేవిధంగా ఇవేం గోడౌన్లో సిసి కెమెరాలు 24 గంటలు పని చేసేలా చూడాలని, ఇసిఐ మార్గదర్శకాలు ప్రకారం నిరంతరం బందోబస్తు నిర్వహించాలని పోలీస్ సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి తాసిల్దార్ జనార్ధన్, ఎలక్షన్ డిటి తదితరులు పాల్గొన్నారు.



# సంతాప సభలో పాల్గొన్న ఎల్లారెడ్డి శాసనసభ్యులు

## - మదన్ మోహన్.

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి**

నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాతృమూర్తి ఇటీవల పరమపదించిన సందర్భంలో, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ మరియు జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావు భూపతి రెడ్డి ని వారి నివాసంలో పరామర్శించి సంతాపం తెలిపారు.



# మహనీయుడు వాల్మీకి

## - జిఎం ఎన్. రాధాకృష్ణ..

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి**

జ్ఞానం సముపార్జనకు పరిమితి లేదని నిరూపించిన మహనీయుడి వాల్మీకి మహర్షి అని మందమర్రి జనరల్ మేనేజర్ ఎన్. రాధాక్రిష్ణ అన్నారు. సింగరేణి ఏరియా కార్యాలయంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎన్.రాధాకృష్ణ మాట్లాడుతు సంస్కృతంలో ఆదికవి, పవిత్ర రామాయణ ఇతిహాస రచయిత, మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. జ్ఞానం సముపార్జనకు పరిమితి లేదని నిరూపించిన మహనీయుడు ఆదికవి వాల్మీకి మహర్షి అని అన్నారు. పరిస్థితుల ప్రభావం కారణంగా దొంగగా వ్యవహరించినా అనంతరం తపస్సుతో మహనీయుడుగా మారి ప్రపంచానికే జ్ఞాన జ్యోతిని చూపించిన కరుణామయుడు అని అన్నారు. మహర్షి వాల్మీకి జీవితం ఈ సృష్టి ఉన్నంత కాలం స్ఫూర్తినిస్తూనే ఉంటుందని అన్నారు. రామాయణం అనే మహాకావ్యాన్ని రచించిన ఋషిని గౌరవించటానికి ప్రతి సంవత్సరం దీనిని జరుపుకుంటారు అని అన్నారు. ఈ రోజు మహర్షి వాల్మీకిని సంస్కృత సాహిత్యంలో ఆదికవి, రామాయణ రచయితగా గౌరవిస్తూ ఆయనను స్మరించుకుంటుందని అన్నారు. వాల్మీకి చూపిన సన్మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జి.ఎం విజయ ప్రసాద్, ఏ.ఐ.టి.యు.సి నాయకులు సలేంద్ర సత్యనారాయణ, సీ.ఎం.ఓ.ఏ.ఐ అధ్యక్షులు రమేష్, ఇన్చార్జి పర్సనల్ మేనేజర్ ఎం.డి ఆసిఫ్, సీనియర్ పి.ఓ సత్యనారాయణ, సివి రమణ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు నిర్వహణ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త**

కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు జిల్లా అదనపు ఎస్పీ కె. నరసింహ రెడ్డి వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.జిల్లా అదనపు ఎస్పీ మాట్లాడుతూ ,మహర్షి వాల్మీకి గారు మన దేశానికి ఆదర్శప్రాయమైన మహానుభావుడు, కవిశ్రేష్ఠుడు మరియు ఆధ్యాత్మిక ప్రబోధకుడు. ఆయన సత్యం, ధర్మం, న్యాయం, కర్తవ్యనిష్ఠ వంటి విలువలను రామాయణంలో రచించి సమాజానికి అందించారు.వాల్మీకి బోధనలు మనకు నీతి, సమానత్వం, సత్యనిష్ఠ జీవనానికి మార్గదర్శకాలు. ఆయన చూపిన ఆచరణాత్మక మార్గంలో నడవడం, ఆయన ఆశయాలను కొనసాగించడం ద్వారానే మహర్షి వాల్మీకి గారికి మనం నిజమైన గౌరవం నివాళి అర్పించినట్లవుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఓ ఏవో కె. లింగ నాయక్, రిజర్వు ఇన్స్పెక్టర్లు సంతోష్ కుమార్, నవీన్, కృష్ణ, డిపిఓ సిబ్బంది మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికల దృశ్య సమావేశమైన బిజెపి నాయకులు

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి**

భారతీయ జనతా పార్టీ ఎల్లారెడ్డి మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా సమావేశం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల ఎన్నికలలో జడ్పిటిసి ఎంపీటీసీ సర్పంచ్ అభ్యర్థుల ఆశావాహుల కార్యకర్తల సమావేశానికి బీజేవైఎం జిల్లా అధ్యక్షులు నంది వేణు గారు విచ్చేసి ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి క్లుప్తంగా అభ్యర్థులకు తెలుపడం జరిగింది అలాగే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ కచ్చితంగా ఎల్లారెడ్డి జెడ్పిటిసి ఎంపీపీ ఎంపీపీ పీఠం కైవసం చేసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేయడం జరిగింది . ప్రతి ఎంపీటీసీ పరిధిలో బిజెపి పార్టీ తరపున అభ్యర్థులు బరిలో ఉంటారని కూడా తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బత్తిని దేవేందర్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మర్రి బాలకిషన్ ఎల్లారెడ్డి మండల అధ్యక్షులు శ్రీ పెద్దెల్ల నరసింహులు జిల్లా కార్యవర్గ సభ్యులు పోతుగంటి సాయిలు పట్టణ అధ్యక్షులు రాజేష్ మండల ప్రధాన కార్యదర్శి జక్కుల అశోక్ పంతులు మహేందర్ కుచల కంటి శంకర్ కార్యదర్శి సాయిలు ఉపాధ్యక్షులు బద్దుల రాములు సాయి రెడ్డి మాజీ ప్రధాన కార్యదర్శి పికే నరేష్ సీనియర్ నాయకులు ఎస్ ఎన్ రెడ్డి కాశీనాథ్ పండరి లక్ష్మారెడ్డి రాజు నరసింహారెడ్డి బీజేవైఎం గణేష్ బీజేపీ కార్యకర్తలు తదిరులు పాల్గొన్నారు.



# రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఘనంగా శ్రీ వెంకటేశ్వర స్వామి రథోత్సవం

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని జిల్లా కేంద్రంలో శరత్ పౌర్ణమి సందర్భంగా కలియుగ వైకుంఠ దేవుడు ఆయన శ్రీనివాసుని రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది ఇట్టి రథోత్సవాన్ని చూడటానికి లక్షలాది భక్తులు పురవీధుల్లో వేచి చూశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వేములవాడ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సిరిసిల్ల జిల్లా ప్రముఖ న్యాయవాది శ్రీ చెక్కిళ్ల మహేష్ గౌడ్ మరియు పట్టణ పుర ప్రముఖులు ఇట్టి కార్యక్రమానికి హాజరయ్యారు. పురవీధుల గుండా రథోత్సవం జరుగుతున్నప్పుడు భక్తుల నోట గోవింద నామస్మరణులతో సిరిసిల్ల పురవీధులు మారుమోగాయి.



# పిఏసిఎస్ ఆధ్వర్యంలో కళాజాత

**ముంచంగిపుట్టు నీలగిరి వార్త ప్రతినిధి**

ది జిల్లా కేంద్ర సహకార బ్యాంకు లిమిటెడ్ అల్లూరి సీతారామరాజు జిల్లా జిల్లా చైర్మన్ తాత బాబు ఆదేశాల మేరకు కళా జాతర ముంచంగిపుట్ మండలం బంగారమెట్ట, కిలగాడ పంచాయతీలలోనిర్వహించారు. ది జిల్లా సహకార బ్యాంక్ లిమిటెడ్ వ్యవసాయ పంట రుణాలు,గోల్డ్, గృహ నిర్మాణలోన్స్ ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమ యోజన, ప్రధానమంత్రి సురక్షిత భీమ యోజన అటల్ పెన్షన్ బీమా యోజన అనే అంశాలపై కళా జాతర కార్యక్రమం కిలగడ పంచాయతీ, బంగారమెట్ట పంచాయతీలలో ఈ కార్యక్రమంలో ముంచంగిపుట్టు పిఏసిఎస్ చైర్మన్ సామల బాబూజీరావు, డైరెక్టర్లు బోగాదైత్ బలరాం, రొబ్బ గణపతి, పాడేరు(పి ఎస్ సి ఎస్) ఫీల్డ్ మేనేజర్ సురేష్ కుమార్ , మండల ఉపాధ్యక్షులు పాంగి కామేశ్వర రావు ఉప కార్యదర్శి బొగదైత్ రామారావు సెక్రెటరీ ప్రసాదరావు ,కిలాగడ లక్కె కేశ్వరావు, బంగారుమెట్ట పంచాయతీ (ఎంపీటీసీ) సిహెచ్ కొండమ్మ వార్డు మెంబర్ కే సుబ్బలమ్మ సిహెచ్ జగన్నాధం కి గణేష్ మాజీ వైస్ ప్రెసిడెంట్ వి రామన్న పాల్గొన్నారు.



# కొవ్వూరు బస్ డిపో కి స్వచ్ఛంద అవార్డ్

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు స్వర్ణాంధ్ర స్వచ్ఛంద్ర కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన స్వచ్ఛభారత్ అవార్డ్స్ 20 25 లో కొవ్వూరు ఆర్టీసీ డిపోకు ద్వితీయ బహుమతి రావడం ఎంతో సంతోషాన్ని కలిగించిందని, గత ఆర్టీసీ డిఎం వై వి వి ఎన్ కుమార్ అన్నారు. సోమవారం విజయవాడ నగరంలో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, పురపాలక శాఖ మంత్రి నారాయణ చేతుల మీదుగా వైవివిఎన్ కుమార్ అవార్డును అందుకొని మంగళవారం కొవ్వూరు ఆర్టీసీ డిపోకు వచ్చిన ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా స్వచ్ఛభారత్ అవార్డ్స్ 20 25 లో రెండవ బహుమతికి ఎంపిక కావడంలో కొవ్వూరు ఆర్టీసీ డిపో కార్మికుల సమిష్టి కృషి అని అన్నారు. కొవ్వూరు ఆర్టీసీ డిపో నందు పనిచేసిన మూడు సంవత్సరాలు కాలంలో డిపోలోని అన్ని శాఖలను విడతలవారీగా పురోగతికి తీసుకురావడం జరిగిందన్నారు . డిపోలోని అన్ని శాఖల అధికారులను సమన్వయపరిచి డిపో అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయడం జరిగిందన్నారు. అవార్డు అందుకోవడంలో ఆర్టీసీ కొవ్వూరు డిపో ఉద్యోగులందరూ కారణమని అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు



# నిరుపేదల పాలిట వరం సీఎం సహాయనిధి

## - ఎమ్మెల్యే ముప్పిడి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు పేద మధ్యతరగతి బడుగు బలహీన వర్గాల ప్రజల కు మేలు చేయడమే లక్ష్యంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పని చేస్తుందని కొవ్వూరు శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం కొవ్వూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు కొవ్వూరు మండలం కాపవరం, ఐ. పంగిడి, వాడపల్లి, వేములూరు, ధర్మవరం, ఆరికిరేవుల, తోగుమ్మి, సీతంపేట గ్రామాలకు చెందిన 12 మందికి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన రూ. 5,70,693 /- ల విలువగల చెక్కులను ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఎన్టీఆర్ వైద్య సేవల ద్వారా అమలు కానీ వివిధ రకాల వ్యాధులకు వైద్యం చేయించుకున్న పేద మధ్యతరగతి ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సూరపనేని చిన్ని, ఎంపీ పీ కాకర్ల నారాయణ, క్లస్టర్ ఇంచార్జ్ పెనుమాక జయరాజు, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ వేమగిరి వెంకట్రావు, అర్జిల్లె రామకృష్ణ జనసేన కొవ్వూరు మండల అధ్యక్షులు సుంకర సత్తిబాబు, పోలిశెట్టి శివ వరిగేటి కాంతా రాజు, కొక్కిరపాటి వెంకటేష్, తదితర ఎన్డీఏ కూటమి నాయకులు లబ్ధిదారులు పాల్గొన్నారు



# గౌరీ పార్వతులకు పౌర్ణమి పూజలు

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

స్వయంభు దేవాలయాలన్నింటిలో అతి ప్రాచీనమైన, పురాణ చరిత్ర కలిగిన చోడవరం శ్రీ గంగా సమేత గౌరీశ్వర స్వామి స్వయంభూ దేవాలయాల్లో ఉపాలయంగా కొలువదీరిన గౌరీ పార్వతులకు మంగళవారం భక్తిశ్రద్ధలతో పౌర్ణమి పూజలు నిర్వహించారు వేకువజాము నుండి అమ్మవారికి శ్రీ సూక్త పూర్వకంగా పంచామృత అభిషేకములు, సామూహికంగా హరిద్ర, కుంకుమ అభిషేకములు, నూతన వస్త్ర అలంకరణ నానావిధ రత్న ఆభరణాల సమర్పించారు. మహిళలచే సామూహికంగా లలితా సహస్రనామ పారాయణం జరిపించినట్లు ఆలయ ప్రధానార్చకులు కొడమంచిలి చలపతిరావు తెలియజేశారు. అనంతరం 12 గంటల నుండి స్వయంభు గౌరీశ్వర స్వామి సన్నిధిలో దాతలు సహాయ సహకారాలతో భక్తులకు అన్న ప్రసాద వితరణ నిర్వహించారు.



# జీఎస్టీ సంస్కరణలతో పేదలకు ఊరట

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు జిఎస్టీ 2.O ద్వారా ప్రతి కుటుంబానికి నెలకు రూ. 15,000 ఆదా అవుతుందని కొవ్వూరు శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా కొవ్వూరు టౌన్ లోని 13 వ వార్డు దగ్గువారి రామాలయం వద్ద ఇంటింటికి వెళ్లి జీఎస్టీ తగ్గింపుతో ప్రజలకు జరిగే లబ్ధి పట్ల ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మధ్యతరగతి ప్రజల జీవితాలను మార్చటమే లక్ష్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జీఎస్టీ సంస్కరణలు తీసుకురావడం జరిగిందన్నారు. నిత్యవసర సరుకులు ధరలతో పాటు, వ్యవసాయ పరికరాలు, విద్యుత్ పరికరాలపై గతంలో ఉన్న శ్లాబ్‌ను తగ్గించడం జరిగిందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సూరపనేని చిన్ని తెలుగుదేశం సీనియర్ నాయకులు సూర్యదేవర రంజిత్ కుమార్, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ వేమగిరి వెంకట్రావు, క్లస్టర్ ఇంచార్జ్ పెనుమాక జయరాజు, బీసీ నాయకులు బర్ల శ్రీనివాస్, బొబ్బిలి పేర్రాజు, అర్జీలు రామకృష్ణ, తవ్వా హరిబాబు, పి నాగబాబు, నాగళ్ళ వినయ్ కుమార్, కోళ్ల రాజు, నాగళ్ళ విజయలక్ష్మీ, భోజంకి ప్రశాంత్, కూటమి నాయకులు పాల్గొన్నారు



# ఆశ కార్యకర్తల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

## - బకాయి వేతనాలు చెల్లించాలి.

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

గ్రామీణ ప్రాంతాల్లో సుమారు 20 ఏళ్లకు పైగా ప్రజా వైద్య ఆరోగ్య సేవలు అందిస్తున్న ఆశా కార్యకర్తల అపరిష్కృత సమస్యలు తక్షణమే పరిష్కరించాల్సిందిగా కోరుతూ మండలంలోని గవరవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద మంగళవారం ఆశ కార్యకర్తలు ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా ఆశా యూనియన్ జిల్లా కార్యదర్శి కురచా వరలక్ష్మి మాట్లాడుతూ ఆశ వర్కర్లకు కనీస వేతనాలు చెల్లించాలని, ఏ.ఎన్.ఎం., జి.ఎన్.ఎమ్. శిక్షణ పొందిన ఆశా కార్యకర్తలకు పర్మనెంట్ పోస్టులు భర్తీలో ప్రాధాన్యత ఇవ్వాలని, పీ.హెచ్.సి., సి.హెచ్.సి.ల కు వెళ్లేందుకు టి.ఎ, డి.ఏ చెల్లించాలని, యూనిఫామ్ ....ఉద్యోగ భద్రత, ప్రమాద బీమా కల్పించాలని తదితర అపరిష్కృత సమస్యలను తక్షణమే పరిష్కరించాల్సిందిగా డిమాండ్ చేశారు. ఆగస్టు, సెప్టెంబర్ బకాయి వేతనాలు చెల్లించాలని కోరారు అనంతరం వినతి పత్రాన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య ఉద్యోగులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్. సంతోష్ కుమారి, బి.లక్ష్మి, బి.వెంకటలక్ష్మి, సంధ్య, తార, కె.ధనలక్ష్మి పాల్గొన్నారు.



# రాష్ట్ర ధర్నాలో తూర్పుగోదావరి ఉపాధ్యాయులు

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

తాళ్లపూడి తూర్పుగోదావరి జిల్లా ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య ఫ్యాప్టో ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొని విజయవాడ ధర్నాలో కథం తొక్కారు. ధర్నాలో పాల్గొన్న ఉపాధ్యాయులనుద్దేశించి తూర్పుగోదావరి ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య డిప్యూటీ సెక్రటరీ జనరల్ , ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు దున్నా దుర్గారావు మాట్లాడుతూ యాప్ ల భారం తొలగించి పిల్లలకు పాఠాలు బోధించే సమయం ఇవ్వాలని డిమాండ్ చేశారు. 12వ పి ఆర్ సి నియమించి 30 శాతం మధ్యంతర భృతి కల్పించాలన్నారు. సి పి ఎస్ రద్దు చేయాలన్నారు. ఇప్పటికే 4 డి ఏలు బకాయి ఉందని వాటిని చెల్లించాలన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి 15నెలలు కావస్తున్నా ఉపాధ్యాయుల సమస్యలపై దృష్టి పెట్టకపోవడం బాధాకరమన్నారు. సమస్యల సాధనకు ఈరోజు మంగళవారం ధర్నాలో పాల్గొన్నట్లు చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు. తూర్పుగోదావరి జిల్లా నుండి దుర్గారావుతో పాటు ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సువర్ణరాజు, వెంకట్రావు, అనిత జ్యోతి, థామస్, దానరాజు, జి వి కె రాజు, లక్ష్మీపతి, శంకర్ , రవి, విజయబాబు, మనోజ్, పాల్గొన్నారు.




# కోనాం జలాసాయ నీటి విడుదల

**చీడికాడనీలగిరి వార్త ప్రతినిధి**

అనకాపల్లి జిల్లా చీడికాడ మండలంలోని కోనాం జలాశయం నీటిమట్టం పూర్తి స్థాయి నీటి మట్టం 101.25 గాను ప్రస్తుతం 99.90 మీటర్లకు చేరింది. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు 600 క్యూసుక్కుల వర్ధనీరు జలసానికి వచ్చి చేరుతుండడంతో నీటిమట్టం ప్రమాద స్థాయికి చేరింది. దీంతో అధికారులు అప్రమత్తమై ఒక గేటు ద్వారా 400 కుసుక్యులు నీరు నదిలోనికి విడిచిపెడుతున్నారు. నీటిమట్టం పెరుగుతున్న కొలది మిగిలిన గేట్లు ద్వారా దిగువనకు మరింత నీరు విడిచిపెట్టడం జరుగుతుందని నది పరివాహక ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలనీ ఇన్చార్జి ఏఈ నారాయణరావు దొర తెలిపారు.



# ఉపాధి కూలీలకు ముఖ ఆధారిత హాజరుకు ఈ.కె.వై.సీ తప్పనిసరి

## - పి.డి. ఆర్.పూర్ణిమా దేవి

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**



మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఉపాధి కూలీలకు ముఖ ఆధారిత హాజరు నిమిత్తం ఎన్.ఎం.ఎం.ఎస్. యాప్ ద్వారా నమోదుకు ఈ.కె.వై.సీ తప్పనిసరి అని జిల్లా నీటి యాజమాన్య సంస్థ పి.డి ఆర్.పూర్ణిమ దేవి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ.కె.వై.సీ లో భాగంగా ఉపాధి వేతన దారుని ముఖమును ఆధార్ కార్డుతో పోల్చి నమోదు చేయడం జరుగుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహిస్తున్న ఉపాధి పనుల్లో ఒకరికి బదులు మరొకరు పనికి రాకుండా నియంత్రించేందుకు ముఖ ఆధారిత హాజరను ప్రభుత్వం ప్రవేశపెట్టినట్లు తెలియజేశారు. ఈనెల 4 నుండి ఎన్.ఎం.ఎం.ఎస్., ఈ.కె.వై.సీ ప్రారంభమైందని, ప్రతి ఉపాధి పనిదారులు తమ క్షేత్ర సహాయకుడు (ఫీల్డ్ అసిస్టెంట్) వద్ద ఈ.కె.వై.సీ తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని తెలిపారు. ఈ.కె.వై.సీ లేనివారికి ఉపాధి పనులు, వేతన చెల్లింపులు నిలిపివేయబడతాయని తెలియజేశారు.

# సచివాలయ కార్యదర్శులను నూతన కార్యవర్గం

**ముచ్చంగిపుట్టు నీలగిరి వార్త ప్రతినిధి**

మండలంలో గ్రామ సచివాల సిబ్బంది అధ్యక్ష కార్యదర్శుల నూతన కార్యవర్గ ఎన్నికను మంగళవారం స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కళ్యాణ మండపం వద్ద ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ సచివాలయ సిబ్బంది అధ్యక్షుడిగా నాయుడు పద్మారావు (బూసిపుట్టు గ్రామ సచివాలయం వీఆర్వో) కార్యదర్శి చెండా గంగాధర్ జోలాపుట్టు ఇంజనీరింగ్ అసిస్టెంట్ గా నియమితులయ్యారు . ఉపాధ్యక్షులు ఎస్ కృష్ణారావు, ఎస్ లావణ్యలు ఎన్నిక కాగా కో కన్వీనర్లుగా ఎల్ మనోహర్ ఏ స్వామి నాయుడు ఏ ఈశ్వరమ్మ లను ఎన్నుకున్నారు. గ్రామ సచివాలయ సిబ్బంది మహిళా అధ్యక్షురాలుగా జి జోష్ణ ఆర్గనైజింగ్ సెక్రటరీగా కే భార్గవి శైలజ వి మన్మోహన్ కే సుజాత లు నియామతులు కాగా కోశాధికారిగా ఎం రవి రాజ్ ను నియమించుకున్నారు. డిప్యూటీ కార్యదర్శి లతోపాటు క్రమశిక్షణ కార్యదర్శిలుగా కే జోష్ణరాణి ఏ ఆర్ విజయ్ కె బాబి కిరణ్ ఇల్లు ఏకగ్రీవంగా నియమితులయ్యారు. సంక్షేమ కార్య దర్శిలుగా జి శాంత కుమారి ఎం సత్య రావు జె సిద్దేశ్వర రావు నాగేంద్రబాబు లను నియమించుకున్నారు. ఎన్నిక అనంతరం గ్రామ సచివాలయ సిబ్బంది మండల అధ్యక్షుడు ఎన్ పద్మారావు కార్యదర్శి సిహెచ్ గంగాధర్ లు మాట్లాడుతూ తోటి ఉద్యోగుల సమస్యలు సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. సచివాలయ సంక్షేమ సంఘం బలోపేతానికి కట్టుబడిగా ఉంటామని ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి విధిగా ఉంటామన్నారు . అయ్యర్ పిఆర్సి మంజూరు కొరకు, ప్రమోషన్ ఛానల్ వెంటనే కల్పించేందుకు, నాలుగు డిఏలు తక్షణమే విడుదల చేసేందుకు కృషి చేస్తామని, 9 నెలల ఏరియర్స్ వెంటనే విడుదల అయ్యేలాగా ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకు వెళ్లి సమస్యలు పరిష్కారమే దిశగా పనిచేస్తామని తెలిపారు. ఈ ఎన్నికల్లో అన్ని సచివాలయ సిబ్బంది అన్ని శాఖల వారు హాజరయ్యారు.



# రెండవ రోజు శిక్షణ కార్యక్రమం

**ముంచంగిపుట్టు నీలగిరి వార్త ప్రతినిధి**

టరల్ రెండవ రోజు శిక్షణా కార్యక్రమంలో భాగంగా ముంచంగి పుట్టు బాయ్స్ వన్ అండ్ టు స్కూల్ లలో నిర్వహించే శిక్షణా తరగతులలో భాగంగా విద్యార్థులకు కృత్యాధార బోధన ఆటపాటల ద్వారా బోధన చేయడం ద్వారా విద్యార్థులలో అభ్యసన సామర్థ్యాలు మెరుగుపరచడంతో పాటు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యను అభ్యసించడం మరియు మూర్త భావనను పరిచయం చేస్తూ అమూర్త భావనల వరకు తీసుకువెళ్లడం ద్వారా విద్యార్థులలో నేర్చుకున్న భావనలు చిరకాలం ఉంటాయని ఎస్ఆర్పి ఉప్పే మహాలక్ష్మయ్య డి తులసి లక్ష్మి తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఈఓ కృష్ణమూర్తి ఎంఈఓ త్రినాథ్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా శ్రీ వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

**మార్కాపురం అక్టోబరు 7, నీలగిరివార్త: ప్రతినిధి**





మార్కాపురం పట్టణంలోని కోర్టు సెంటరులో మంగళవారం పూల సుబ్బయ్య భవనంలో శ్రీ వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం ప్రారంభంలో వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు మండ్ల రామాంజనేయులు మాట్లాడుతూ ఆదికవి వాల్మీకి మహర్షి ఒక సాధారణ వ్యక్తిగా జీవితం ప్రారంభించి, రామాయణాన్ని రచించిన గొప్ప సాహిత్య కర్తగా, యువతకు ఆదర్శంగా నిలిచారు. ఆయన మన వాల్మీకి కులంలో పుట్టడం ఎంతో గౌరవకరమైన విషయం. ఇది ఎన్నో జన్మల పుణ్యఫలం," అని తెలిపారు. అలాగే రాష్ట్రంలో వాల్మీకి బోయలు అభివృద్ధి చెందకపోవడం బాధాకరమని, విద్య, వైద్యం, రాజకీయ పరిజ్ఞానం ద్వారా అన్ని రంగాల్లో వాల్మీకి సంతతికి ప్రాతినిధ్యం పెంచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ దేశంలో వృత్తిలేని ఏకైక కులం వాల్మీకులే. అందుకే మనం అన్ని రంగాల్లో ముందుకు సాగాలి," అని అన్నారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు బూపని కాశయ్య (అడ్వకేట్), కోశాధికారి నల్లబోతుల మల్లికార్జున, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల కొండయ్య, రిటైర్డ్ ఎస్‌బీఐ మేనేజర్ నల్లబోతుల అచ్చయ్య, మండ్ల శివప్రసాద్ (మార్కాపురం పట్టణ బీజేపీ ఉపాధ్యక్షుడు), భోగం కాటంరాజు (పట్టణ ప్రధాన కార్యదర్శి), డి గురుబ్రహ్మం (సర్పంచ్), ప్రకాశం జిల్లా జనరల్ సెక్రటరీ మండ్ల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.